JEE MAIN - 2023
ఆలిండియా టాప్ ర్యాంకులతో జెఈఈ చరిత్రను తిరగరాసిన నారాయణ
ఓపెన్ కేటగిరీలో టాప్ 10 లోపు 3 ర్యాంకులు నారాయణవే
2 5 6
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

JEE MAIN - 2023
వివిధ కేటగిరీలలో 5 ఫస్ట్ ర్యాంకులు నారాయణవే
1 1 1 1 1
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

నిజామాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 95 పేజీలు : 10+4 వెల : 6.50

44 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

# నారాయణ
విద్యాసంస్థలు - ఇండియా

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో

## ఆలిండియా టాప్ 10లో 3 ర్యాంకులతో, ఆలిండియా టాప్ 100లోపు 25 ర్యాంకులతో
## ప్రత్యర్థుల రికార్డులను బ్రేక్ చేసిన నారాయణ

1st Rank — P LOHIT ADHITYA SAI, HT No. 230310112476
1st Rank — SAI DURGA REDDYNANDIPATI, HT No. 230310273976
1st Rank — DHEERAVATH THANUJ, HT No. 230310378987
1st Rank — DESHANK PRATAP SINGH, HT No. 230310167803
1st Rank — MD SAHIL AKHTAR, HT No. 230310765433



| Rank | Name | HT No. |
|---|---|---|
| 2 | LOHIT ADITYA SAIP | 230310112476 |
| 2 | BAGADI SHASHANK | 230310333539 |
| 3 | SUJAY A | 230310210373 |
| 3 | BAGADI SHASHANK | 230310333539 |
| 5 | N.K.VISHWAAJITH | 230310366546 |
| 5 | KAUSHAL VIJAYVERGIYA | 230310233253 |
| 6 | SAI DURGA REDDY N | 230310273976 |
| 6 | MANYAK SONI | 230310210909 |
| 7 | RAJAT DAS | 230310126416 |
| 7 | SURAJ GURUNATH K | 230310296132 |
| 8 | S VENKATA ADITYA | 230310655506 |
| 9 | BAVURUPUDI RITWIK | 230310276153 |

## JEEలో నారాయణే అసలైన లీడర్ అనటానికి కొన్ని కారణాలు

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో
తెలుగు రాష్ట్రాల్లో
టాప్ 6 ర్యాంకుల్లో 3 ర్యాంకులు వస్తే
2 నారాయణవే
66% నారాయణ ర్యాంకులే
ప్రత్యర్థులెవ్వరికీ ఇది లేదు

Narayana School Student
1st Mark
ALL INDIA 1ST MARK FROM TELUGU STATES
300/300 Marks
P LOHIT ADHITYA SAI

JEE-MAIN 2023 లో
అన్ని కేటగిరీలలో
5 ఆలిండియా 1st ర్యాంకులు
నారాయణకు మాత్రమే స్వంతం
ఏ ఇతర విద్యాసంస్థ తెలుగు రాష్ట్రాల్లో ఇన్ని 1st ర్యాంకులు సాధించలేదు.
ప్రతి కేటగిరి విద్యార్థి మీద నారాయణ విద్యాసంస్థలు చూపించే వ్యక్తిగత శ్రద్ధకి ఇదే నిదర్శనం.

All India Open Category

3 Top Ranks in Below 10

25 Top Ranks in Below 100

## ALL INDIA OPEN CATEGORY RANKS IN JEE-MAIN 2023

2nd Rank — P LOHIT ADHITYA SAI, HT No. 230310112476
5rd Rank — KAUSHAL VIJAYVERGIYA, HT No. 230310233253 (N-PREP)
6rd Rank — N SAI DURGA REDDY, HT No. 230310273976

| Rank | Name | APPL NO |
|---|---|---|
| 12 | DESHANK PRATAP SINGH | 230310167803 |
| 14 | SUJAY A | 230310210373 |
| 25 | M.L.N.MADHAV BHARDWAJ | 230310256940 |
| 26 | SOHAM DAS | 230310332864 |
| 30 | N.K.VISHWAAJITH | 230310366546 |
| 34 | MANYAK SONI | 230310210909 |
| 38 | ASTEEK NARAYAN | 230310176703 |
| 40 | C MIKHIL | 230310088534 |
| 45 | RIDAM JAIN | 230310159797 |
| 55 | S VENKATA ADITYA | 230310655506 |
| 57 | KUKKALA AASHRITHA REDDY | 230310281018 |
| 65 | BALAAJI REDDY NAGIREDDY | 230310107985 |
| 66 | BAVURUPUDI RITWIK | 230310276153 |
| 67 | V HEMANTH REDDY | 230310125263 |
| 69 | SWAYAM SARTHAK | 230310173186 |
| 71 | M VENKATA PRANAY | 230310180903 |
| 72 | V VENKATA SAI SURYA PRAKASH | 230310280808 |
| 73 | DOMA GOWTHAM REDDY | 230310088658 |
| 80 | B.SOMANATH VASANTH | 230310278801 |
| 82 | KARTIK GOYAL | 230310053030 |
| 85 | ACHINTYA MATHUR | 230310138499 |
| 100 | SUMEDHSS | 230310488287 |

అన్ని కేటగిరీలలో
ఆలిండియా టాప్ 10 లో 17 ర్యాంకులు
నారాయణకు మాత్రమే స్వంతం
ఏ ఇతర విద్యాసంస్థకి ఇన్ని ర్యాంకులు లేవు

Below 100
All Category Ranks
112

Below 1000
Open Category Ranks
158

Below 1000
All Category Ranks
675

మొత్తం దేశంలో
300/300 మార్కులు
సాధించిన 4 గురు విద్యార్థుల్లో
1 విద్యార్థి నారాయణ తెలుగు రాష్ట్రాల విద్యార్థే
25% ఫలితాలు నారాయణవే

drusya

Disclaimer. Any inadvertent error published in this advertisement could be brought to our notice

# NARAYANA BELOW 100 ALL CATEGORY RANKS

| Rank | Name | Appl No |
|---|---|---|
| 11 | V V S S PRAKASH | 230310280808 |
| 11 | V.HEMANTH KUMAR | 230310310804 |
| 12 | DESHANK PRATAP SINGH | 230310167803 |
| 12 | NARAYANA RIKHITH | 230310120392 |
| 13 | B.SOMANATH VASANTH | 230310278801 |
| 14 | SUJAY A | 230310210373 |
| 14 | ABDUR REHMAN MD | 230310517018 |
| 14 | BHARATHYANADI Y | 230310156387 |
| 15 | DHEERAJ NAIK N | 230310230541 |
| 16 | EBRAHIM | 230310410470 |
| 18 | DHEERAJ KUMAR M | 230310241601 |
| 18 | V PREM SANTHOSH | 230310311191 |
| 19 | VENNELA YASASVI NAIDU | 230310115380 |
| 19 | PRANAV MAREPALLI | 230310267766 |
| 19 | BANOTH THARUN TEJ | 230310216243 |
| 20 | B. VAISHNAVI | 230310331282 |
| 21 | AJAY KUMAR PUDI | 230310253414 |
| 23 | SRIRAM MANI TEJ | 230310395230 |
| 24 | HITEESH KUMAR K | 230310750576 |
| 25 | M.L.N.MADHAV BHARDWAJ | 230310256940 |
| 26 | SOHAM DAS | 230310332864 |
| 27 | RAKESH DIVVELA | 230310075687 |
| 27 | KASTURI UMESH | 230310477280 |
| 28 | M NAIDU SUVVADA | 230310160738 |
| 29 | JOEL TENNY S | 230310413898 |
| 30 | L SAI HARSH | 230310233438 |
| 30 | PAARDHEEV KUMAR VOGGU | 230310437446 |
| 30 | N.K.VISHWAAJITH | 230310366546 |
| 32 | MODEM MANOJ VARMA | 230310300379 |
| 34 | MANYAK SONI | 230310210909 |
| 36 | JASWIN REDDY M | 230310080043 |
| 36 | CV KARTHIK SAI | 230310153810 |
| 36 | SURESH GUGULOTH | 230310439597 |
| 37 | K PUSHPA KUMAR REDDY | 230310417393 |
| 38 | ASTEEK NARAYAN | 230310176703 |
| 38 | SHASANK REDDY PINNU | 230310074035 |
| 39 | HARSHA VARDHANM V V | 230310117014 |
| 40 | C MIKHIL | 230310088534 |
| 41 | TEJA SRI PEELA | 230310130947 |
| 43 | VARUNSIVA SAI M T | 230310436436 |
| 44 | RISHI PALLEPOGU | 230310438557 |
| 45 | RIDAM JAIN | 230310159797 |
| 46 | OM CHAUDHARI | 230310621917 |
| 49 | A KAMESHWARA RAO | 230310435335 |
| 49 | JARUPULA ROOPESH | 230310147554 |
| 49 | GUJJULLA NARESH | 230310417572 |
| 50 | HOMA PRAMODH VARRI | 230310176381 |
| 52 | MADHAV POTHINA | 230310178684 |
| 52 | P.B. AKIL TEJA | 230310418687 |
| 55 | S VENKATA ADITYA | 230310655506 |
| 55 | ANANYA LATCHUPATULA | 230310134049 |
| 57 | K AASHRITHA REDDY | 230310281018 |
| 58 | SANCHANA AJAY KUMAR | 230310216081 |
| 58 | GANGADHARA RAO MEDA | 230310422501 |
| 60 | KRISH TUNDWAL | 230310135190 |
| 62 | GONE NISHANTH | 230310133017 |
| 62 | ANKUSH CHOUDARY | 230310051752 |
| 63 | MANOHAR KUMBHA | 230310487154 |
| 63 | K REDDY SAMIREDDY | 230310405497 |
| 65 | BALAAJI REDDY N | 230310107985 |
| 65 | SRUJAN RAJ REDDY CH | 230310099568 |
| 66 | BAVURUPUDI RITWIK | 230310276153 |
| 66 | B SAI AAKARSHA NAIK | 230310184350 |
| 67 | V HEMANTH REDDY | 230310125263 |
| 67 | J ADARSH | 230310132390 |
| 67 | M SAINATH | 230310469546 |
| 69 | SWAYAM SARTHAK | 230310173186 |
| 70 | ANU SRI M | 230310136207 |
| 71 | M VENKATA PRANAY | 230310180903 |
| 72 | VVS SURYA PRAKASH | 230310280808 |
| 73 | DOMA GOWTHAM REDDY | 230310088658 |
| 73 | K RAHUL KUMAR REDDY | 230310206938 |
| 74 | K RAGHAVENDRA REDDY | 230310469960 |
| 76 | CHAGANTI VAMSHI | 230310260455 |
| 79 | AMARA GAYATRIMANAM | 230310373507 |
| 80 | B.SOMANATH VASANTH | 230310278801 |
| 81 | SAI DEEPIKA LAVOORI | 230310280444 |
| 82 | KARTIK GOYAL | 230310053030 |
| 82 | L. NIKHIL | 230310290744 |
| 84 | I. SATHWIK GOUD | 230310429901 |
| 84 | V SRINIVAS KRISHNA K | 230310665030 |
| 85 | ACHINTYA MATHUR | 230310138499 |
| 85 | P. SRUJAN SHYAM | 230310468392 |
| 87 | E. ABHILASH | 230310302605 |
| 90 | YASH KRISHNANI | 230310669290 |
| 92 | VIGNAN SRIKESHBATHINI | 230310189777 |
| 92 | Y. RAGHAVI | 230310242015 |
| 94 | NAGA MANI LAKSHMI S | 230310382833 |
| 95 | THAMMANENI DHEERAJ | 230310420938 |
| 98 | B. PRASANTH | 230310404128 |
| 99 | NAGA SAI MANDA | 230310658207 |
| 100 | SUMEDHSS | 230310488285 |
| 100 | VENKATA PAVAN KUMAR T | 230310179376 |

## ప్రత్యర్థులెవ్వరు సాధించలేని నారాయణ ఫలితాల వృద్ధిశాతం

### 10 BELOW ALL CAT.
2022: 10 → 2023: 17
70% Growth

### 100 BELOW OPEN CAT.
2022: 16 → 2023: 25
56% Growth

### 100 BELOW ALL CAT.
2022: 93 → 2023: 112
20% Growth

### 1000 BELOW OPEN CAT.
2022: 113 → 2023: 158
40% Growth

### 1000 BELOW ALL CAT.
2022: 579 → 2023: 675
17% Growth

### TOTAL QUALIFIED NARAYANA STUDENTS FOR JEE ADV. 2023
**19129**

SRAMAYEVA JAYATHE

# నారాయణ విద్యాసంస్థలు - ఇండియా

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 95 పేజీలు : 10+4 వెల : 6.50

## రెజ్లర్ల డిమాండ్ల పరిష్కారానికి హామీ

5లో

## గర్భస్థ శిశువుకు మెదడులో అరుదైన శస్త్ర చికిత్స



## వివేకా హత్యకేసు

# సిబిఐ కోర్టులో లొంగిపోయిన గంగిరెడ్డి

### చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడుగా వున్న ఎర్ర గంగిరెడ్డి శుక్రవారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టులో లొంగిపోయాడు. దీనిపై విచారించిన సిబిఐ కోర్టు గంగిరెడ్డికి జూన్ రెండవ తేదీ వరకు రిమాం డు విధించగా అనంతరం అతన్ని భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు.

వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడుగా వున్న కడపకు చెందిన ఎర్ర గంగిరెడ్డి సిబిఐ కోర్టు ఆదేశాల మేరకు లొంగిపోయాడు. గంగిరెడ్డి బెయిలును రద్దు చేయాలని, అతన్ని వెంటనే జైలుకు తరలించాలని సిబిఐ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. వివేకా హత్య కేసులో గంగిరెడ్డి సాక్షులను ప్రభావితం చేస్తున్నాడని, విచారణకు సహకరించడం లేదని సిబిఐ అధికారులు కోర్టుకు వివరించడం విదితమే. వివేకా హత్య కేసును ఎపి సిబిఐ విచారిస్తున్న సమయంలోనే గంగిరెడ్డి బెయిలు పొందగా అప్పటి నుంచి బెయిలు పైనే వున్నాడు. ≫7

## రైతు నెత్తిన

# విత్తన దరువు

### అటు ధరలు పెంచిన కేంద్రం

### ఇటు సబ్సిడీలు ఎత్తివేసిన రాష్ట్రం

### అన్నదాతకు భారంగా వానాకాలం సాగు



**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే నెలనుండి ప్రారంభమయ్యే వానాకాలం సాగు అన్నదాతలకు భారంగా పరిణమించనుంది. అసలే ప్రతికూల వాతావరణ పరిస్థితులతో కునారిల్లుతున్న రైతాంగానికి విత్తన ధరల ప్రభావం తీవ్రంగా చూపనుంది. వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1.50 కోట్ల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ భావిస్తోంది. ఇందులో ఒక్క పత్తినే సుమారు 60 లక్షల ఎకరాల్లో వేయనున్నారు. అయితే విత్తనాలకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వకపోగా, కేంద్రం వాటి ధరలను పెంచేయడంతో రైతుల నెత్తిన తలకుమించిన భారం కానుంది. ఇప్పటికే రాష్ట్ర సర్కార్ విత్తన రాయితీలను ఎత్తేయగా, తాజాగా కేంద్ర ప్రభుత్వం పత్తి విత్తన ప్యాకెట్ ధరను కూడా పెంచేసింది. దీంతో తెలంగాణలో ప్రధాన వాణిజ్య పంట పత్తి సాగుకు విత్తన ధరలు శరాఘాతం కానున్నాయి. విత్తన ధరలకు సంబంధించి భారీగా పెంచుతూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. పత్తి విత్తనాల ప్యాకెట్ ధర 853 రూపాయలుగా నిర్ణయించింది. గత ఏడాదితో పోలిస్తే ప్యాకెట్‌కు 43 రూపాయల చొప్పున పెరిగింది. అయితే మార్కెట్‌లో విత్తనాలకు ఉన్న డిమాండ్‌ను బట్టి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అదనంగా 300 నుండి 500 రూపాయల వరకూ ప్యాకెట్‌ను అమ్మడం ఏటా సర్వసాధారణమైంది. రాష్ట్రంలో పత్తి పండించే రైతులు విత్తనాలను ప్రైవేటుగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పలు కంపెనీలు వివిధ రకాల విత్తనాలను మార్కెట్‌లో ప్రవేశపెట్టడంతో వాటి ధరలపై కేంద్ర ప్రభుత్వం నియంత్రణ విధించింది.

ఏటా విత్తన తయారీ తదితర ఖర్చులను లెక్కించి అందుకు అనుగుణంగా కేంద్రం విత్తన ధరలను నిర్ణయిస్తుంది. అలా ప్రకటించిన ధరలకే కంపెనీలు విత్తనాలను విక్రయించాల్సి ఉంటుంది. మార్కెట్‌లో రకరకాల విత్తనాలు ఉన్నా బీటీ-1, బీటీ-2 రకాలు అందుబాటులోఉన్నా ప్రతీఏటా ఎక్కువ మొత్తంలో బీటీ-2 విత్తనాన్నే రైతులు సాగు చేస్తున్నారు. తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వానాకాలం సీజనులో దాదాపు 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయనున్నారు. ఇందుకు గాను ఎకరానికి రెండు నుండి మూడు ప్యాకెట్ల విత్తనాలు వినియోగిస్తారు. ఈ లెక్కన సుమారు 1.50 కోట్ల ప్యాకెట్ల విత్తనాలు అవసరం ఉంటుంది. విత్తనాల ≫7

## అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణ

# దేశానికి దిక్సూచి



హనుమకొండలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

### సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం నం.1

### హనుమకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి కెటిఆర్

### హైదరాబాద్ తర్వాత ఓరుగల్లులోనే అభివృద్ధి అధికం : మంత్రి

**హన్మకొండ, మే 5, ప్రభాతవార్తప్రతినిధి:** పేద, బడుగు, బలహీణ వర్గాల ప్రజల అభివృద్ధి అనేక సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే ఆదర్శంగా నిలి చిందని ఐటి పురపాలక మంత్రి కె తారకరామారావు అన్నారు. శుక్రవారం హన్మకొండ పశ్చిమ నియోజక వర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన కెటిఆర్ సుమారు 180 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలుచేశారు. అనంతరం హన్మకొండ నగరంలోని సెయింట్ గాబ్రియేల్ పాఠశాల ఆవరణంలో జరిగిన భారీ బహిరంగ సభకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కెటిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా నేడు భారత దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలిచిందని కేటిఆర్ అన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలైన బిజెపి కాంగ్రెస్, మతతత్వ ≫7



## భారీగా తగ్గిన మద్యం ధరలు

### రూ. 1000 కోట్ల ఆదాయానికి కోత

అన్నిరకాల బ్రాండ్ల ధరలనూ తగ్గించిన సర్కార్ 9లో

## బీహార్ ప్రభుత్వానికి రూ. 4వేల కోట్ల జరిమానా

9లో

వ్యర్థాల నిర్వహణలో విఫలమైనందుకు ఎన్‌జిటి ఆగ్రహం

# 8న రానున్న ప్రియాంక

### సరూర్‌నగర్‌లో యువ సంఘర్షణ సభకు భారీగా ఏర్పాట్లు

### కర్ణాటకలో బిజెపిని గెలిపించేందుకు సిఎం కెసిఆర్ డ్రామాలు: రేవంత్



**హైదరాబాద్ మే 5 ప్రభాతవార్త:** బిజెపిని కర్ణాటకలో గెలిపించేందుకు సిఎం కెసిఆర్ ఆడుతున్న డ్రామాలు ఇవి అంటూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. నిజంగా బిజెపిని ఓడించాలని కెసిఆర్ అనుకుంటే కర్ణాటకలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి బిజెపిని ఓడించాలని ప్రకటించాలన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 8వ తేదిన సరూర్‌నగర్‌లో యువ సంఘర్షణ సభ ఉంటుందని, ఈసభకు ప్రియాంకగాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ప్రియాంక గాంధీ పాల్గొనే ఈ సభలో యూత్ డిక్లరేషన్ ప్రకటించ నున్నారన్నారు. వరంగల్‌లో రైతు సంఘర్షణ సభలో రైతు డిక్లరేషన్ రాహుల్‌గాంధీ ప్రకటించారన్నారు. యూత్ డిక్లరేషన్‌ను ప్రియాంక గాంధీ ప్రకటిస్తారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. కానీ అది అమలు కావడం లేదన్నారు. తెలంగాణలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రభుత్వం ఆర్భాటపు ప్రకటనలు చేసిందన్నారు. చివరకు టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నా పత్రాలను సంతలో సరుకులుగా మార్చేశారన్నారు. వందల కోట్లకు లక్షల మంది నిరుద్యోగుల జీవితాలను తాకట్టుపెట్టారని అన్నారు.

రాష్ట్రంలో ఏర్పడిన తరువాత తెలంగాణలో రెండు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కెసిఆర్ పాలనలో రైతులు, నిరుద్యోగులకు ఒరిగేది ఏమీలేదన్నారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి పార్టీ విస్తరణకు కెసిఆర్ ప్రయత్నిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ మోడల్‌కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.

ఐటి ఉద్యోగం వదిలేసి శరద్ మద్కర్ అనే వ్యక్తి బిఆర్ఎస్‌లో చేరినట్లు ప్రచారం చేస్తున్నారని, అయితే ఏప్రిల్ 10వ తేదిన బిఆర్ఎస్‌లో చేరిన అతనికి మే 2న సిఎం ప్రైవేటు సెక్రటరీగా నియమించారని, దీనికి సంబందించిన జిఓను రహస్యంగా ఉంచారన్నారు. సొంత రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ చేయని కెసిఆర్ పక్క రాష్ట్రంలో వాళ్లను తెచ్చి పెట్టుకుంటు న్నారు. పరాయి రాష్ట్రంలో పరపతి పెంచుకునేందుకు కిరాయి మనుషులను తెచ్చి పెట్టుకుంటున్నారన్నారు. ఎవరి సొమ్మని యేడాదికి 18 లక్షలు అతనికి జీతం ఇస్తు ≫7



## పవార్ రాజీనామా

# ఉపసంహారణ

**ముంబయి, మే 5:** ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్ తన రాజీనామాను వెనక్కి తీసుకున్నారు. అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆ పార్టీలో జరిగిన అనూహ్య పరిణామాలతో ఆయన తన నిర్ణయాన్ని మార్చుకుంటు న్నట్లు స్వయంగా వెల్లడించారు. కార్యకర్తల ప్రేమ, అభిమానం, నమ్మకం తనను కదలించాయని పవార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారిఅభీష్టం మేరకే రాజీ ≫7

# మంటల్లో మణిపూర్

### తీవ్రరూపం దాల్చిన హింస

### బిజెపి ఎమ్మెల్యేపై మూకదాడి

### పలు ప్రాంతాల్లో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు



పలుప్రాంతాల్లో హింసాకాండ దృశ్యం

**ఇంఫాల్, మే 5:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. మాజీమంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఉంగ్జాగిన్‌వాల్టేపై ఆ రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. దాడిలో తీవ్రంగా గాయపడిన వాల్టేను ఇంఫాల్‌లోని రీజినల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్)లో చేర్పించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గురువారం సచివాల యానికి వెళ్లి ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌తో మాట్లాడి ఇంటికి తిరిగి వెళ్తుండగా ఆయనపై ఓమూక దాడికి పాల్పడింది. దాడిలో ఆయన డ్రైవర్ కూడా గాయపడ్డారు. ఆయన వ్యక్తిగత కార్యదర్శి దాడి నుంచి తప్పించుకున్నారు. బిజెపి గత ప్రభుత్వంలో వాల్టే గిరిజన వ్యవహారాలశాఖ మంత్రిగా పని చేశారు. వాల్టే గిరిజన కుకీ తెగకు ≫7



వార్త

సాధారణమైన జీవనం, ఉన్నతమైన భావాలు కల మనిషి ధన్యుడు.

-వర్డ్స్ వర్త్

# ‘ధరణి’ ఇక్కట్లు ఇకనైనా తొలగేనా?


భూ హక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూ యజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్త రెవెన్యూచట్టం ఇన్నాళ్లయినా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది భూ యజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో, ఎవరు పరిష్కరిస్తారో తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. తాజాగా ఈ విషయంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కూడా ధరణిపోర్టల్‌తో మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయని వ్యాఖ్యానించింది. న్యాయస్థానానికి వచ్చిన పిటిషన్ల ఆధారంగా పరిశీలిస్తే ముఖ్యంగా ఇరవై సమస్యలకుపైగా ఉన్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. వీటికి సంబంధించి జిల్లాకలెక్టర్ల ద్వారా మండలి రెవెన్యూ అధికారుల నుంచి అభిప్రాయాలు తీసుకొని చట్టప్రకారం నాలుగువారాల్లో సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిసిఎల్‌ఏను ఆదేశించారు.ధరణి సమస్యలు పరిష్కారం కొరకు విసిగివేసారిన కొందరు భూ యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. ధరణి సమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై పిటిషన్లను విచారించిన న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. కనీసం ఇప్పుడైనా పాలకులు శ్రద్ధతీసుకొని ఈ సమస్యలు పరిష్కారం వైపు అడుగులు వేస్తారని ఆశించవచ్చు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకత్వంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ఈ ధరణిపోర్టల్ సమస్యలవలయంగా మారింది. ఈ విషయాలు గతంలోనే ప్రభుత్వ దృష్టికి వస్తే ఉన్నతాధికారులతో సమీక్షించి క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేశారు. మెదక్‌జిల్లాలో ఒక గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై దరఖాస్తులు తీసుకున్నారు. ఆ చిన్న గ్రామం నుంచి దాదాపు రెండు వందలకుపైగా దరఖాస్తులురాగా పరిశీలించి పరిష్కారం చేస్తామని ఆనాడు హామీ ఇచ్చారు. కానీ వాటిలో కొన్ని ఇప్పటికీ పరిష్కారం కాలేదు. సంస్కరణలు, చట్టాలు ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనంచేసి ఆచరణసాధ్యం అవుతుందా?అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి సాంకేతిక నైపుణ్యం ఉందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా? అయితే ఎవరు పరిష్కరించాలి. తదితర కోణాల్లో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఈ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గత పాలకులు ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయస్థానంలో కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం రికార్డుపరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు రైతులు నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరిగిసమయాన్ని వృధా చేసుకోవడమేకాదు ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో జరిగిన పొరపాట్లకు ఇప్పటికీ కొందరు రైతులు ప్రభుత్వం నుంచి పొందాల్సిన రైతుబంధులాంటి పథకాలు పొందలేకపోతున్నారు. వాస్తవంగా భూముల విషయంలో నిజాంకాలం నుండి పటిష్టమైన చట్టం లేదనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల రికార్డుల నిర్వహణ కోసం భూమి హక్కుల చట్టం,1346ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358 ఫస్లీ పేరుతో మరో చట్టాన్ని తెచ్చారు.ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమిహక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేసింది.ఇన్నిచేసినా కచ్చితమైన రికార్డులు తయారు చేయలేకపోయారని చెప్పొచ్చు. శాసనసభలో కూడా ఈ విషయం ఎన్నోసార్లు చర్చకు వచ్చింది. భూముల విషయంలో రాజుల మధ్య కొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆతర్వాత భూ కమాందుల మధ్య చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనం కూడా ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటనేది నిర్వివాదం.రాజకీయాల అవసరాల కోసం పేదల జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్న విమర్శలు ఏనాటినుంచో వినిపిస్తున్నాయి.అధికారంలో పార్టీలు మారినప్పుడు వారి ఆలోచనాధోరణి మారినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూ పోతూనేఉన్నారు.ఏదిఏమైనా ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిపోర్టల్ చట్టం ఉపయోగకరంగా కన్పిస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు.దీన్ని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు ఉపయోగించుకొని పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు. న్యాయస్థానం జోక్యం చేసుకున్న ఈతరుణంలో పాలకులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెప్పించుకొని సమస్యలకు పరిష్కారం చూపగలిగితే ధరణిపోర్టల్ చట్టానికి అర్థంపర్థం ఉంటుంది.

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.



స్వామి వివేకానంద

పువ్వును గాని, సీతాకోక చిలుకను గాని రూపాన్ని బట్టి నిర్ణయించు గాని, మనిషి విషయంలో మాత్రం అలా చేయకు.



రవీంద్రనాథ్ ఠాగూర్

# మేనిఫెస్టోలతో ప్రజాస్వామ్యం అపహాస్యం!

ఎన్నికల మేనిఫెస్టోల్లో ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటు చట్టాల్లో కానీ లేకపోవడం వల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. ఫలితంగా ఇష్టానుసారంగా మేనిఫెస్టోల్లో హామీల వర్షం కురిపిస్తున్నారు. అందుకే ఎన్నికల విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తన మేనిఫెస్టోల ద్వారా ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతుంది. అందుకే రాజకీయపార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణసాధ్యంకాని హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడమో, లేక మాటమార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ఎంతవరకు సమంజసమో పెద్దలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలనైనా భరించి ఆచరించాలి. అంతేకానీ ముందూ వెనుక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, లేక ఆవేశంతోనో ప్రకటించడం, ఆ తర్వాత మాటమార్చడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిదికాదు. కీలకపదవుల్లో ఉన్న నేతలు అన్ని కోణాల్లో ఆలోచించి పెదవి విప్పాలి. వచ్చిన వాడు సాక్షాత్తు శ్రీమహావిష్ణువని తనను అంతం చేయడానికే వచ్చాడని కులగురువు శుక్రాచార్యులు ఎన్ని విధాలుగా చెప్పినా మాటతప్పనని ప్రాణత్యాగానికి ఆనాడు బలిచక్రవర్తి సిద్ధపడ్డాడు. ఇలా పురాణ ఇతిహాసాల్లో ఎందరో మహానుభావులు ఇచ్చిన మాట కోసం సకలకష్టాలు అనుభవించి చివరకు ప్రాణాలు త్యాగం చేయడానికి కూడా వెనుకాడలేదు. మారిన కాలమాన పరిస్థితుల్లో అలా ఉంటారని, ఉండాలని అనుకోవడం అత్యాశేకాదు అవివేకం అవుతుందేమో. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యంపాలవుతుందో అర్థం అవుతుంది. ప్రస్తుతం పొరుగునున్న కర్ణాటక అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో ఓట్లకోసం, సీట్ల కోసం అధికార కోసం, పదవుల కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపదమొక్కులు చూస్తుంటే విస్మయం కలిగిస్తుంది. ఈపార్టీ, ఆపార్టీ అనికాదు. చాలా మందినేతలు చేస్తున్న విన్యాసాలు, వ్యవహరిస్తున్న తీరుకు ప్రజాస్వామ్యవాదులే విస్తుపోతున్నారు.నిత్యం ప్రజలను ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించడం లేదు. అందుకోసం వారు చేయని విన్యాసాలు లేవని చెప్పొచ్చు. గతంలో ప్రచారం చేసిన నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము చేసిన కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమం, సేవలు,అలాగే భవిష్యత్తులో చేసే కార్యక్రమాలు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారి వేషభాషల్లోనూ, వ్యవహారశైలిలోనూ ఎంతో హుందాతనం ఉండేది. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి మొదలుపెడితే శాసనసభ అయినా, పార్లమెంటు అయినా అదే తంతు జరుగుతున్నది. కొందరు బాజాభజంత్రీలతో ఊరేగింపుగా వెళుతున్నారు. మధ్యమధ్యలో ఆగి మంగళహారతులు అందుకుంటున్నారు. చిరుహోటళ్లకు వెళ్లి తామే తినుబండారాలు తయారు చేస్తున్నారు. ఇంకొందరు చీపురు పట్టుకొని ఊడుస్తున్నారు, ఇలాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలు దిగి ప్రచారానికి ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించాలనే ఆలోచనతో, ఆశతో ఈ కళలన్నీ ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక అభ్యర్థి ఒక అడుగు ముందుకు వేసి ఓటర్లను ఆకర్షించేందుకు రష్యా అమ్మాయిలతో డ్యాన్సు ప్రదర్శనలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ఏకంగా ఎన్నికల అధికారులకు దరఖాస్తు చేసుకొన్నారు.అంతేకాదు మద్యం ఉచితంగా పంపిణీ చేసేందుకు అనుమతించాలని కూడా ఆ దరఖాస్తులో విన్నవించాడు. ఇదంతా ఒక ఎత్తైతే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక ప్రహసనంగా మారుతున్నాయి. పోటీలు పడి వరాలజల్లులు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవి కాదు,అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోల్లో పొందుపరుస్తున్నారు. జాతీయ పార్టీల నేతలమని చెప్పుకునే పెద్దలు కూడా ఆయా ప్రాంతాల వారిని ఆకట్టుకునేందుకు మేనిఫెస్టోలను కూడా విడదీసి ప్రకటిస్తున్నారు.ఉచితాలకు తాము వ్యతిరేకమని చెప్పుకొనే పార్టీల నేతలు కూడా ఈ పోటీని తట్టుకొని తమ అభ్యర్థులను విజయ పథంవైపు నడిపేందుకు అదేబాటపడుతున్నారు. పోని గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలు ఏమేరకు పట్టించుకున్నారో, వాటిలో ఎంతోమేరకు అమలయ్యాయి? అమలు కాకపోతే ఎందుకు చేయలేకపోయారు? తదితర ప్రశ్నలకు జవాబుదొరకదు. ప్రస్తుతం కర్ణాటక అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో చిన్నాచితక పార్టీల సంగతి అలావుంచితే ప్రధాన పార్టీలు చేస్తున్న వాగ్దానాలు విస్మయం కలిగిస్తున్నాయి. బిజెపి ఎన్నికల ప్రచారం, వ్యూహం అటు ప్రధానమంత్రితోసహా కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు నిర్విరామంగా పర్యటిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నుండి ఢిల్లీలోని కాంగ్రెస్ దిగ్గజాలతోపాటు వివిధ రాష్ట్రాల్లో

## ఒక్క మాట

ని కాంగ్రెసు పార్టీనేతలు కాలికిబలపం కట్టుకొని ఊరూరా తిరుగుతున్నారని చెప్పొచ్చు.ఈ ఆరాటపోరాటంలో ఏమి హామీలిస్తున్నారో, అవి ఎంతవరకు అమలు చేయగలుగుతారో ఆలోచించడం లేదు.అసలు మేనిఫెస్టోల తయారీకే పెద్దఎత్తున కసరత్తు చేశారు. సమగ్ర కర్ణాటకకు భాజాపా భరోసాఅనే నినాదంతోఅన్నం,అక్షరం, అభయం, అభివృద్ధి, ఆరోగ్యం, ఆదాయం వంటి కార్యక్రమాలను బిజెపి ఎన్నికల ప్రణాళికలో చేర్చింది. బెంగళూరు,కేంద్ర కర్ణాటక, కరావళి, ఇత్తూర్, కళ్యాణ్ కర్ణాటకతోపాటు పాత మైసూర్‌లలో ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించారు. మూడు పండుగలకు మూడు ఉచిత సిలిండర్లు, అటల్ ఆహార్ కేంద్రాలు, రోజూ అరలీటరు పాలను అందిస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. ఇక కాంగ్రెస్ ఐదు గ్యారంటీపథకాలతో పేదలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. ‘కాంగ్రెస్ వస్తుంది ప్రగతిని తెస్తుంది’ అనే నినాదంతో రూపొందించిన ప్రణాళికలో ప్రతినెలా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, నిరుద్యోగులకు రూ.4500ఇచ్చే యువనిధి, ప్రతినెలా పదికిలోల ఉచిత బియ్యం అందించే అన్నభాగ్య, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఇక జనతామిత్ర, పంచరత్నయోజన, జనతాజలధారీ వంటి కార్యక్రమాలతో జెడిఎస్ ప్రణాళికను రూ పొందించింది. ఇలా బిజెపియే కాదు ప్రధాన పార్టీలు ఓటర్లలో ఎన్నోఆశలు కల్పిస్తున్నాయి. విజయమే లక్ష్యంగా ఏ హామీ ఇవ్వడానికి అయినా వెనుకాడడం లేదు. ముందూవెనుక ఆలోచించకుండా వాగ్దానాలు చేయడం గతంలో కూడాఉండేది.గతంలో ఒకసారి ఒక నాయకుడు ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నవాగుపై వంతెనను నిర్మించాలనే గ్రామస్తుల కోరికను వెంటనే అంగీకరించారట. యేడాదిలోపలే వాగుపైవంతెననిర్మాణం చేయిస్తానని ప్రకటిస్తూ మాటనిలబెట్టుకోకపోతే ఆ గ్రామానికే రానని సభాముఖంగా ప్రకటించారు. మరుసటిరోజు అదే ప్రాంతంలో మరొక గ్రామానికివెళ్లి వారు అడగకుండానే మీకూ వంతెన కట్టిస్తానని సభాముఖంగా ప్రకటించారు.ఆయన హామీలు విన్న ఆ గ్రామస్తులు విస్తుపోయారు.మా గ్రామానికి ఏవైపుకూడా వాగులేనే లేదు,మాకు వంతెనలు ఎందుకు? ఎక్కడ కడతారని ప్రశ్నించారు. అయినా ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వాగులేకపోతే ఏమిటి వాగును తెప్పించి మరీ దానిపై వంతెనను నిర్మిస్తామని వెల్లడించారు.ఇప్పటికీ అలాంటి నేతలు ఉన్నారని చెప్పొచ్చు. ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభం కాకపోయినా ఎన్నికలకు ఎన్నికలకు పెరిగిపోతున్నది. ప్రజలు కూడా అలవాటుపడిపోయారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలన్నింటిని ఐదేళ్లల్లో పూర్తి చేయాలంటే ఎంతవ్యయం అవుతుందో ఆర్థిక నిపుణుల అంచనాకే అందడంలేదు. ఆ డబ్బు ఎలాసేకరిస్తారు?ఎలా ఖర్చు చేస్తారు?పర్యవేక్షణకు అవసరమైనసిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి వెళ్లడంలేదు. వాగ్దానాల సంగతి అలావుంచితే కనీసం పార్టీలు అధికారికంగా ప్రకటిస్తున్న మేనిఫెస్టోల్లోని అంశాలకు చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఈ మేనిఫెస్టోలకు జవాబుదారీతనం లేకపోవడం వల్లనే రాజకీయ నేతలు ఇష్టానుసారంగా వాగ్దానాలు,మేనిఫెస్టోలో అంశాలు పొందుపరుస్తున్నారు. ఈఅంశాలను చట్టపరిధిలోకి తీసుకురావాల్సిన అవసరంఉంది. ప్రస్తుతంఎలాంటి చట్టబద్ధత లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికను కచ్చితంగా నెరవేర్చేలా చూడాలని గతంలో దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. మేనిఫెస్టోల్లో ప్రకటించి ఆ మేరకు నెరవేర్చాలనే అంశం గురించి పట్టించుకోవాల్సిన అవసరం న్యాయస్థానాల పరిధిలో లేదని తేల్చిచెప్పింది. ఎన్నికల మేనిఫెస్టోల్లో ఇచ్చినహామీలు కచ్చితంగా నెరవేర్చాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటు చట్టాల్లోకానీ లేకపోవడం వల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. ఫలితంగా ఇష్టానుసారంగా మేనిఫెస్టోల్లో హామీల వర్షంకురిపిస్తున్నారు. అందుకే ఎన్నికల విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తన మేనిఫెస్టోల ద్వారా ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతుంది. అందుకే రాజకీయపార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణసాధ్యంకాని హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడమో, లేక మాటమార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ఎంతవరకు సమంజసమో పెద్దలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి. ●

# జంతువుల హక్కులను పరిరక్షించాలి

రామ కిష్టయ్య సంగనభట్ల

మానవులకు పెంపుడు జంతువులు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. కొద్దిపాటి ప్రేమాభిమానాలకు, సంరక్షణకే పెంపుడు జంతువులు ప్రేమను, విశ్వాసాన్నీ కలిగి ఉంటాయి. పెంచే వారినే సర్వస్వంగా భావిస్తాయి. అవి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగుచేస్తూ కుటుంబంలో సభ్యులుగా మారి చేదోడువాదోడుగా నిలుస్తున్నాయి. ఒకరకంగా వ్యాయామాన్ని, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తున్నాయి. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. జంతువుల పట్ల జాలి,పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. కుక్క, పిల్లి, చేపలు, పక్షులు ఏవైనా మనం పెంచే మూగజీవాలను ప్రేమగా చూసుకోవాలి. వాటికి అధికంగా స్వేచ్ఛ కల్పించాలి. విశాలమైన తిరుగాడే సౌకర్యాన్ని కలిగించాలి. పెంపకంలో జాగ్రత్తలు తీసుకుని, వాటిని సంతోషంగా ఉంచుతూ మచ్చిక చేసుకోవాలి. పెంపుడు జంతువుల నివాస, తిరుగాడే స్థలాలను, ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలి. వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జంతువులకు ముందు జాగ్రత్తగా టీకామందులు వేయించడం, నిర్లక్ష్యం వహించక, క్రమం తప్పకుండా వాటిని పశువైద్యుడి దగ్గరికి తీసుకెళ్లడం విధిగా చేయాలి. జంతువుల పట్ల ప్రేమ పరిమితులు దాటరాదు. కానీ వాటిని అంటిపెట్టుకుని ఉండడం మంచిది కాదు. కొన్ని చోట్ల పెంపుడు జంతువుల పట్ల ఎలా మసలుకోవాలనే అంశంపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే మాంసం కోసం, వినోదం కోసం కొందరు అనేక రకాలుగా జంతువులకు కష్టనష్టాలు కలిగిస్తున్నారు. తమ వృత్తులకు అవసరాలకు జంతువులను ఉపయోగించు



కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం, అలాగే కొన్నింటిని పోటీల్లో గెలుపు కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా కానీ, నిర్లక్ష్యంగా కానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబరు 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11(1) నుండి (ఓ) ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడం వంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిస్తారు. జంతురవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్లు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్లే వారికి రూ.100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షాస్మృతి సెక్షన్ 428, 429 కింద జంతువులను భయపెట్టడం, గాయపరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయకంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన పలు ప్రాయోజితాలైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, మానవీయ కోణంలో చూడడం, తగిన స్వేచ్ఛ కల్పించడం అందరి బాధ్యత. జంతువుల పట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియచేయడం అవసరం, అనివార్యం. ●

# ప్రజావాక్కు

## బ్రిజ్ భూషణ్ సింగ్‌పై చర్యలేవి?

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సింగ్‌పైచర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీలో అగ్రశ్రేణి క్రీడాకారులు నిరసన కొనసాగిస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మహిళాలోకం విస్తుపోతుంది. నిరసన దీక్షకు నాయకత్వం వహించిన స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ సంబంధిత అధికారులపై విరుచుకుపడింది.కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని వెనుక వేసుకొని రావడం తప్పు పట్టడం జరిగింది. మహిళాలోకం పిడికిలి బిగించి దేశమంతా ఉద్యమాలు చేపట్టక ముందే అతనిపై చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం. వేధింపులకు గురి చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదు. కమిటీ వేసి విచారించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మగువలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

## రయ్..రయ్..రాజకీయం

నిన్నమొన్నటి దాకా గతుకుల రోడ్డులో చెతక్ బండిపోయినట్టు సాగిన రాజకీయం ఇప్పుడు నేషనల్ హైవే మీద జెట్ స్పీడ్‌లో రయ్‌రయ్ మనిఊరుకుతోంది.రాజకీయ సమీకరణాలు బుల్లెట్ ట్రైన్ వేగంతో చాలాతొందరగా మారుతున్నాయి. ఇక తెలంగాణ అసెంబ్లీకి ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. దాంతో ప్రధాన రాజకీయ పార్టీల నేతలు జనంతో మమేకమయ్యే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు.ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని చూస్తున్నారు. ఈ క్రమంలోనే పావులు వేగంగా ఎవరికి వారు కదుపుతున్నారు. మొన్నటివరకు అధికార బిఆర్‌ఎస్‌పార్టీ, కేంద్ర అధికార పార్టీ బిజెపి మధ్యనే పొలిటికల్ ఫైట్ వెరీ టఫ్‌గా ఉంటుందనే చర్చ రాజకీయ వర్గాల్లో ఉండేది. కాగా ఇటీవల టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మధ్య మాటల యుద్ధం చూస్తే ఒకసారి రసవత్తరంగా రాజకీయ ముఖచిత్రం మారింది.

-అంబీర్ శ్రీకాంత్, హైదరాబాద్

## ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు,మెనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అధికారంలోకి వచ్చిన పార్టీలు ఖచ్చితంగా అమలుచేయాల్సిన అవసరం ఉంది. ఇచ్చిన హామీలను అధ్యయనం చేయాలి.ఇచ్చిన హామీలు నీటిమూటలు కాకుండా ఉండేలా చూడాలి. ప్రతిపక్షాలు బలంగా తయారవుతున్నాయి. ఈ తరుణంలో ఇచ్చిన హామీలు నెరవేర్చితే ప్రతిపక్షాలకు చెంపపెట్టు అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ప్రచారం కోసమే ఆదేశాలు

గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో పంటనష్టం తీవ్రంగా జరిగింది. ఈ సందర్భంగా నష్టం అంచనా లెక్కలను త్వరగా తయారు చేయమని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అయితే గత మార్చి మాసంలో కూడా అధికవర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ నష్టం అంచనాలే ఇంకా పూర్తికాలేదు. ఇచ్చే సాయం అరకొర. అందులో అంతులేని జాప్యం. ముఖ్యమంత్రి నిత్యం అన్నిఅధికార,అనధికార కార్యక్రమాలకుహాజరు కావడం చూస్తున్నాం. నష్టపోయిన రైతులను పరామర్శించకపోవడం వారికి రైతులపైఉన్న ప్రేమకు అద్దంపడుతున్నది.70శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడిన మన రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. పంటలు నష్టపోయిన రైతులు రుణాల ఊబిలో కూరుకుపోయి దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతాంగంపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి

ప్రజాస్వామ్యానికి గుండెకాయలాంటి రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, విధులు బాధ్యతలు సుమారు 75 సంవత్సరాల ముందే బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరచడం ఆయన ముందు చూపునకు నిదర్శనం. కానీ సామాన్య ప్రజలకు పౌర విధులు, బాధ్యతలపై అవగాహన తక్కువ. అందువల్ల విద్యార్థి దశలో ఇప్పటికే ఉన్న పాఠ్యపుస్తకాలతోపాటుగా వేరుగా తప్పనిసరి ఉత్తీర్ణత పొందేలా రాజ్యాంగం ప్రత్యేక పాఠ్యపుస్తకంగా సిలబస్‌లో పొందుపరచాలి. అంతేగాక స్వచ్ఛంద సంస్థలు, మీడియా, రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కలిగించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

## చైన్ స్నాచర్ల ఆగడాలు

రోజురోజుకి చైన్ స్నాచర్ల ఆగడాలు పెరిగిపోతున్నాయి. ఒక టూవీలర్, ఒక మనిషి సహాయం ఉంటే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.కొందరి మహిళల మేడలో గొలుసు లాగే సమయంలో మహిళలు కిందపడి గాయాలపాలవుతున్నారు. కొందరు టూ వీలర్ మీద వచ్చి అడ్రెస్ అడిగినట్టుగా నటించి గొలుసు లాక్కెళ్లిపోతున్నారు. వీరి దుశ్చర్యలు సమీపంలోని సిసికెమెరాల్లో రికార్డుఅవుతున్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు లేకపోవడం వల్ల పోలీసులు కూడా వీరిని పట్టుకోలేకపోతున్నారు. మహిళలు బయటకి వెళ్లేటప్పుడు నగలు ధరించకపోవడం మంచిది.

-ఎస్.కె. యాకూబ్ పాషా, ఖమ్మం

# ప్రపంచ ఆహార సంక్షోభాన్ని నియంత్రించేదెలా?

బొల్లిముంత సాంబశివరావు

ప్రపంచ దేశాల్లో సామ్రాజ్యవాదులు సృష్టించిన సరళీకరణ, ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వలన సంపద కేంద్రీకరణ పెరిగి ధనిక, పేద వ్యత్యాసాలు తీవ్రరూపం దాల్చింది. వెనుకబడిన దేశాల్లోని పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకోసం ఆహార పంటలను నియంత్రించడం వలన ఆహార ధాన్యాల కొరత ఏర్పడి, ప్రపంచ మార్కెట్‌లో వాటి ధరలు పెరగడం వలన పేదలు ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో ఆహారం కోసం ప్రజలు అత్యధికంగా ఉపయోగించేది బియ్యం. వ్యవసాయ కార్పొరేట్ల సంస్థలపరం కావటం వలన ఆహార ధాన్యం ఉత్పత్తులు తగ్గి బియ్యం కొరత ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్నది. ఈ సంవత్సరం బియ్యం కొరత తీవ్ర రూపం దాల్చనుందని అనేక సంస్థలు తెలుపుతున్నాయి. గడచిన 20 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం ప్రపంచ మార్కెట్లో బియ్యం తగ్గుదల ఏర్పడుతుందని ఫిచ్ సొల్యూషన్స్ సంస్థ పేర్కొంది. 2003-04 సంవత్సరంలో 18.6 మిలియన్ టన్నుల బియ్యం కొరత ఏర్పడగా 2022-23లో 8.6 మిలియన్ టన్నుల లోటు నమోదు కానున్నది. బియ్యం కొరత వలన డిమాండ్‌పెరిగి ధర ఆకాశాన్ని అంటుతుంది. ఫలితంగా ఆసియా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రకారం 2022 ఫిబ్రవరి నాటికి సంవత్సరానికి ఆహార పంటల ధరలు 20శాతం పెరిగాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికానున్నారు. ప్రపంచం మొత్తం మీద చూస్తే 90 శాతం బియ్యాన్ని ఈ ప్రాంత ప్రజలే వినియోగిస్తున్నారు. ప్రస్తుతం పదేళ్లలో ఎన్నడూలేని విధంగా బియ్యం ధరలు పెరిగాయని ఫిచ్ సొల్యూషన్‌కి చెందిన ఛార్లెస్ హార్ట్ అనే కమోడిటీ ఎక్స్‌పర్ట్ చెప్పారు. ఇవే ధరలు వచ్చే సంవత్సరం కూడా కొనసాగుతాయని ఈ సంస్థ రూపొందించిన కంట్రీ రిస్క్ అండ్ ఇండస్ట్రీ రీసెర్చ్ రిపోర్టు హెచ్చరిక చేసింది. చైనా, పాకిస్థాన్ వంటి వరి ధాన్యం పండించే దేశాల్లో కరవు, వాతావరణ ప్రతికూలత కారణంగా ధాన్యం ఉత్పత్తి పడిపోయింది. అమెరికా,యూరప్ ఉత్పత్తి కూడా తగ్గింది. ఉక్రెయిన్ యుద్ధం కూడా బియ్యంఉత్పత్తి తగ్గడానికి ఒక కారణం. చైనాతోపాటు ఫ్రాన్స్,జర్మనీ, రష్యాలో గత 20 ఏళ్లలో ఎప్పుడూ లేనంత కరవు ఏర్పడింది. ప్రపంచంలో బియ్యం ఎక్కువగా ఎగుమతి చేసే భారతదేశంలో వరిసాగు తగ్గుతూ వస్తున్నది. 2021లో 267.05 హెక్టార్లలో వరి సేద్యంకాగా, 2022లో



231.59 లక్షల హెక్టార్లలో మాత్రమే సేద్యం జరిగింది. 35.46 లక్షల హెక్టార్లు సాగు తగ్గుదలగా ఉంది.ప్రపంచంలో ఆకలికేకలపై ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆహార ప్రోగ్రామ్ 2022 నివేదిక విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 8.28 కోట్ల ప్రజలు ఆకలితో నిద్రపోతున్నారు. 45 దేశాల్లో 50 లక్షల మంది కరవుతో కొట్టుమిట్టాడుతున్నారు.ఆహార కొరత ఎదుర్కొంటున్న జనాభా గత మూడు సంవత్సరాలలో 34 కోట్ల 50 లక్షలకు చేరుకుంది. మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా దేశాల్లో ఆహార భద్రత తీవ్ర సమస్యగా మారింది.ప్రపంచవ్యాప్తంగా 2022 చివరి నాటికి మరిన్ని కరవులు సంభవిస్తాయని తెలిపింది. 2023లో ఆకలి కేకలు మరింత భయానకంగా ఉండవచ్చని ప్రపంచ ఫుడ్ ప్రోగ్రామ్ నివేదిక హెచ్చరిక చేసింది. భారతదేశంలో 40 లక్షల ఎకరాల సాగుభూమి ఉంది. దేశ ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాల ఉత్పత్తిని రైతులు పండిస్తున్నారు. గోదాముల్లో ఆహార ధాన్యాలకు కొదవలేదు. కరోనాకాలంలో గోదాముల్లోని బియ్యం కొంతమేర ఉపయోగపడ్డాయి. మోడీ ప్రభుత్వం ఆహార కొరతను పరిగణనలోకి తీసుకోకుండా వరి పంటను నియంత్రించి ఉత్పత్తులు ఆపాలని చూస్తున్నది. పాలకుల విధానాల ఫలితంగా దేశంలో ఆకలిచావులు పెరుగుతూనే ఉన్నాయి. యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ ఆహార ప్రోగ్రామ్ సంస్థ, ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా ప్రకటించిన నివేదికలో 2018-21 మధ్యకాలంలో భారత్‌లో 56 కోట్ల మంది తీవ్ర ఆకలి కొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సురక్షిత ఆహారంలేని వారిలో 37 శాతం భారత్‌లోనే ఉన్నారని ఆ నివేదిక పొందుపర్చింది. నేటికీ తిండి లేక ఎక్కడ బడితే అక్కడ అడుక్కుంటున్నారు. ప్రతిరోజూ 20 కోట్ల మంది ఆకలితో జీవిస్తున్నారని జాతీయ ఆరోగ్యసంస్థ నివేదిక పేర్కొంది. పోషకాహార లోపంతో ప్రతి సంవత్సరం మూడు లక్షల మంది బాలలు మరణిస్తున్నారు. మూడవ ప్రపంచ దేశాల పిల్లల ఎదుగుదల లోపంలో 20శాతంతో భారత్ ముందువరసలో ఉంది. 2025 కల్లా పౌష్టికాహార లోపాన్ని రూపుమాపాలని, 2030 నాటికల్లా జీరో అంగర్ ప్రపంచంగా ఉండాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయం ఊహాలోకంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పేదరికం పెరుగుతూ, కొద్దిమంది వ్యక్తులు బడా కుబేరులుగా ఉండి, వర్గ, వ్యత్యాసాలు తీవ్రమవుతున్నాయి. ఐక్యరాజ్యసమితి చెప్పింది జరగాలంటే ప్రపంచంలోని సంపదలు,సమాజపరం చేయడంతోపాటు కుబేరుల వద్దఉన్న ఆస్తులను, బడా భూస్వాములు, కార్పొరేట్ల వద్ద ఉన్న భూములను స్వాధీనం చేసుకుని గ్రామీణ, పట్టణ పేదలకు పంపిణీ చేయాలి. ఐక్యరాజ్య సమితి ఈపని చేయలేదు. చేయదు. దానికి ఆ శక్తి లేదు. అందువలన ఐక్యరాజ్యసమితి మాటలు నీటి మూటలుగానే ఉంటాయి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కొడుకు ప్రమాణ స్వీకారానికి మాజీ ప్రధాని డేట్ ఫిక్స్

**బెంగళూరు, మే 5:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధిస్తుందో చెప్పడం సాధ్యం కావడంలేదని కొందరు రాజకీయ నాయకులు అంటున్నారు. అయితే తన కుమారుడు హెచ్ డి. కుమారస్వామి కర్ణాటకకు మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, ఆయన ఏ రోజు సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు అనే డేట్ కూడా చెప్పిన మాజీ ప్రధాని హెచ్ డి. దేవేగౌడ అందరికి షాక్ ఇచ్చారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి మూడు రోజులు మాత్రమే సమయం ఉండడంతో జెడిఎస్ పార్టీ తరపున మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ మాజీ సిఎం కుమారస్వామి పలు నియోజక వర్గాల్లో ప్రచారం చేస్తున్నారు. జెడిఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని హాసన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ప్రధాని హెచ్ డి. దేవేగౌడ సంచలన వ్యాఖ్యలు చేశారు. మే 10వ తేదీన మన జెడిఎస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేస్తారని, 13వ తేదీ ఎన్నికల ఫలితాలు వస్తాయని, తర్వాత కర్ణాటకలో మన పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ప్రధాని దేవేగౌడ అన్నారు. మే 18వ తేదీన మీ కుమారన్న (హెచ్‌డి. కుమారస్వామి) కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ బాంబు పేల్చారు. మేము ఇప్పటికే బిజెపి హైకమాండ్‌తో అలాగే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌తో టచ్‌లో ఉన్నామని, త్వరలో కర్ణాటకలో అద్భుతం



జరగబోతున్నదని మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ అన్నారు. కర్ణాటకలో బిజెపి, కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజారిటీ రాదని పలు సర్వేలు చెప్పడంతో ఆ రాష్ట్రంలో మేమే కింగ్ మేకర్లు అని జెడిఎస్ పార్టీ నాయకులు అనుకుంటున్నారు. కర్ణాటకకు తానే ముఖ్యమంత్రి అవుతానని రెండు రోజుల క్రితం మాజీ సిఎం కుమారస్వామి బహిరంగ సభలో ధీమా వ్యక్తం చేశారు. ఇంతకుముందు కూడా ఇలాగే లక్కీఛాన్స్‌తో కుమారస్వామి సిఎం అయ్యారు. అయితే ఒక అడుగు ముందుకు వేసిన మాజీ ప్రధాని హెచ్‌డి. దేవేగౌడ ఆయన కుమారుడు హెచ్‌డి. కుమారస్వామి ఏ రోజు సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు అనిడేట్ కూడా ఫిక్స్ చేయడం ఇప్పుడు కర్ణాటకలో హాట్ టాపిక్ అయింది.



# బాసిల్లీ డే పెరేడ్‌కు విశిష్ట అతిథిగా ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 5:** ప్రధాని నరేంద్రమోడీ ఫ్రాన్స్‌లోజరిగే బాసిల్లీ డే పెరేడ్‌కు విశిష్ట అతిథిగా హాజరు కాబోతున్నారు. భారత్‌ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం 25వ వార్షికోత్సవం సందర్భంగా మోడీ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానానికి స్పందించారు. జులై14వ తేదీ ప్యారిస్‌లో జరిగే బ్యాసిల్లీ పేరేడ్‌కు విశిష్ట అతిథిగా రావాలని ఫ్రాన్స్ కోరింది. ఫ్రెంచ్ సాయుధ బలగాలతోపాటే భారత్ సాయుధ బలగాల కంటింజెంట్ కూడా ఈ ప్రదర్శనలో పాల్గొం టుంది. భారత్‌ఫ్రాన్స్‌ల మధ్య వ్యూహాత్మక, సాంస్కృతిక, శాస్త్రీయ విద్యాపరమైన ఆర్థిక పరస్పర సహకారం కోసం మరోసారి అగ్రనేత లభేటీ ఉంటుందని తెలుస్తోంది. ప్రధానిమోడీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్‌లు జీ7 సదస్సు సందర్భంగా హీరోషిమాలో సమావేశం కానున్నారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు మ్యాక్రాన్‌కూడా జీ20 నేతల సదస్సుకు హాజరయ్యేందుకు భారత్‌కు రానున్నారు. ఇండోపసిఫిక్‌ప్రాంతంలోను, యూరోప్ దేశాల్లో భారత్ ఫ్రాన్స్ రెండుదేశాలు సుస్థిర శాంతిభద్రతలకోసం సమిష్టికృషిచేస్తాయని ఈసందర్భంగా ఇరుదేశాలప్రతినిధులు వెల్లడించారు. వాతావరణ మార్పులు, బయోడైవర్సిటీ నష్టాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వంటి వాటిపై చర్చలుజరుగుతాయని చెప్పారు. ఫ్రాన్స్‌లో బాసిల్టీడే వేడుకలు అత్యంత ప్రధానమైనవి. అంతేకాకుండా ఫ్రెంచ్ జాతీయ దినోత్సవంగా భావిస్తారు. 1789 జులై 14వ తేదీ ఫ్రెంచ్ విప్లవంలో అత్యంత కీలకమైన రోజు కావడంతో 14వ తేదీని బాసిల్లిడేగా పరిగణిస్తారు. 1790లో ఫ్రెంచ్‌ప్రజల సమైక్యతకు గుర్తుగా బాసిల్లీ డేను పాటిస్తారు. యూరోప్‌లో అత్యంత పురాతనమైన మిలిటరీ పేరేడ్‌గా బాసిల్లీడేను భావిస్తారు.

# గర్భస్థ శిశువుకు మెదడులో అరుదైన శస్త్రచికిత్స

## బోస్టన్ వైద్యుల అరుదైన అద్భుత ఘనత

**న్యూయార్క్, మే 5:** వైద్యశాస్త్రంలో మరో అద్భుత ఘట్టం వెలుగులోకి వచ్చింది. గర్భస్థ శిశువుకి అమెరికా వైద్యులు బ్రెయిన్ సర్జరీ విజయవంతంగా పూర్తిచేసారు. తల్లి గర్భంలో ఉండగానే శిశువుకు బ్రెయిన్ సర్జరీ నిర్వహించడంప్రపంచంలో ఇదే తొలిసారి అని ప్రముఖ అంతర్జాతీయ పత్రిక వెల్లడించింది. గర్భస్థ శిశువులో మెదడులో రక్తనాళాల అసాధారణ స్థాయిలో ఉన్నట్లు గుర్తించిన వైద్యులు శస్త్రచికిత్సద్వారా సరిచేసారు. బోస్టన్‌లోని బ్రిగమ్ అండ్ ఉమెన్ ఆసుపత్రి బోస్టన్ చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌నిర్వహించారు. అరుదైన మెదడుపరిస్థితిని వీనస్ ఆఫ్ గాలెన్ డిజెబులిలీగా పరిగణిస్తున్నారు. మెదడునుంచి గుండెకు రక్తాన్ని సరఫరాచేసే రక్తనాళం సరిగా అభివృద్ధి చెందనపుడు ఈపరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా అధికమొత్తంలో సిరలు, గుండెపై రక్తం ఒత్తిడితెచ్చి



అనారోగ్యసమస్యలకు దారితీయవచ్చని నివేదించింది. ఈ సమస్య కారణంగా పుట్టిన తర్వాత శిశువు భయంకరమైన మెదడుగాయాలు గుండె వైఫల్యం వంటి రెండు పెద్ద సమస్యలు ఎదుర్కొంటారని, బోస్టన్ చిల్డ్రన్ ఆసుపత్రి రేడియాలజిస్ట్ డారెన్ ఓర్బాచ్ తెలిపారు. శిశువులు పటిట్టన తర్వాత రక్తనాళాల్లోప్రవాహాన్ని తగ్గించే చిన్న కాయిల్స్ చొప్పించడానికి కాథెటర్‌ను ఉపయోగిస్తారని ఇది చాలా ఎక్కువ సమయం తీసుకుంటుందని తెలిపారు. మొత్తంశిశువుల్లో 50 నుంచి 60శాతంమంది వెంటనే అనారోగ్యం పాలవుతారు. మరణాల రేటు కూడా సుమారు 40శాతానికిపైగా ఉంటుంది. బతికున్న శిశువుల్లో సగం మంది తీవ్రమైన నరాలు, మెదడు సంబంధిత సమస్యలు ఎదుర్కొంటారని వైద్యులు వెల్లడించారు. అల్ట్రాస్కానింగ్‌లోనే బిడ్డ మెదడులో అరుదైన రక్తనాళ అసాధారణత ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం శిశువు గుండె ఒత్తిడిని ఎదుర్కొని ప్రమాదకరంగా ఉందని, కాబట్టి గర్భం దాల్చిన 34 వారాల్లో శస్త్రచికిత్సనిర్వహించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. గర్భాశయంలో ఉన్నపుడే అల్ట్రాసౌండ్ గైడెన్స్, అమ్నియోసెంటిసిస్‌కోసం ఉపయోగించే సూది, చిన్న కాయిల్స్‌ని ఉపయోగించి రక్తనాళాల్లో అసాధారణ ప్రవాహాన్ని నిలువరించి వైకల్యం సరిదిద్దారు.

# జెలెన్‌స్కీని మట్టుబెట్టడమే ముందున్న లక్ష్యం!

## క్రెమ్లిన్ దాడి అనంతరం భద్రతామండలి డిప్యూటీ హెచ్చరిక

**మాస్కో, మే 5:** తమ దేశ అధ్యక్షభవని క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడిచేసి తమ అధినేత వ్లాదిమిర్‌పుతిన్‌ను హత్యచేయడానికి ఉక్రెయిన్ కుట్రలుచేసిందని ఆరోపిస్తున్న రష్యా ఇపుడు ఏకంగా తన ధృఢనిర్ణయాన్ని ప్రకటించింది. జెలెన్‌స్కీ, ఆదేశ సేనలను మట్టుబెట్టడమే తమ ప్రధాన లక్ష్యంగా రష్యా భద్రతా మండలి డిప్యూటి చీఫ్ మెద్వెదేవ్ ప్రకటించారు. ప్రస్తుతంభద్రతా కారణాల రీత్యా అధ్యక్షుడు పుతిన్‌ను బంకర్‌లోకి తరలించారు. రెండోరోజు కూడా పుతిన్ బంకర్‌నుంచే కార్యకలాపాలు సాగించారు. ఈ దాడితో తమకు ఉఎలాంటి సంబంధం లేదని ఉక్రెయిన్‌చెపుతున్నా రష్యా మాత్రం తీవ్రంగాపరిగణిస్తోంది. రష్యా అధ్యక్షభవనం క్రెమ్లిన్‌పై రెండు ఉక్రెయిన్‌డ్రోన్‌లు దాడికి దిగాయని, ఎలాంటినష్టం లేకుండా తమ సైన్యం ఈ రెండింటినీ కూల్చివేసిందని చెప్పారు. ఇది పుతిన్ హత్యకు జరిగిన ప్రయత్నంగా మాస్కో ఆరోపిస్తోంది. ఈక్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ, ఆతడి బలగాలను భౌతికంగా మట్టుబెట్టడం మినహా తమకు మరోదారిలేదని ఒకవేళ ఆయన లొంగిపోతానన్నా వదిలి పెట్టేదిలేదని దిమిత్రి మెద్వెదేవ్ పేర్కొన్నారు. దాడి లక్ష్యాలను అమెరికా ఎంపిక చేస్తుందని, వాటిని ఉక్రెయిన్ అమలు చేస్తోందని చెప్పారు. వీటిగురించి రష్యాకు



తెలుసునని వాషింగ్టన్ గ్రహించాలన్నారు. వీటి కి ప్రతీకారం తీర్చుకునే హక్కు మాకుందని, బేషరతుగా లొంగిపోయే పత్రంపై జెలెన్‌స్కీ సంతకంచేస్తానన్నా అంగీకరించేదిలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ స్పష్టంచేసారు. ఉక్రెయిన్‌ప్రభుత్వాన్ని ఉగ్రవాద ఇస్లామిక్‌రాజ్యంతో పోల్చారు. ఆదేశాన్ని నాశనంచేసే ఆయుధాలను ఉపయోగించాలని రష్యా దిగువసభ ఛైర్మన్ వ్యచెస్లావ్ వొలొదిన్ డిమాండ్‌చేసారు. కాగా ఏడాది దాటినప్పటికీ ఉక్రెయిన్‌పై యుద్ధం రూపు రేఖలు మారుతోంది. క్రిమియాలోని రష్యా ఆయిల్ గోదాములపై ఉక్రెయిన్ డ్రోన్లు దాడులుచేసాయి. డ్రోన్‌దాడి తర్వాత రష్యా మంత్రి మాట్లాడుతూ పుతిన్‌ను మట్టుబెట్టేందుకు ఉక్రెయిన్ చేసిన యత్నం అధ్యక్షుడిపై చేసిన హత్యాయత్నం అని రష్యా సమాజం పైనా తీవ్రమైన దాడి అని పేర్కొన్నారు. విద్యుత్‌సరఫరా నిలిపివేత, మౌలిక వనరుల విధ్వంసం, క్రెమ్లిన్‌పై దాడి, రాజకీయ నేతల హత్యయ్నాతలు, రైళ్లలో విధ్వంసక చర్యలు, క్రిమియా వంతెన, గ్యాస్ పైపులైన్ల పేలుళ్లు క్యీవ్‌పాలన ఉగ్రవాద కార్యకలాపాలకు రుజువులని దిగువ సభ పక్షనేత వ్లాదిమిర్ వాసిలీవ్ విమర్శలుచేసారు.

# మన్‌కీబాత్ వీక్షించలేదని విద్యార్థులకు రూ.100 జరిమానా

## డెహ్రాడూన్‌లోని పాఠశాల యాజమాన్యం నిర్వాకం

**డెహ్రాడూన్, మే 5:** ప్రధాని నిర్వహించిన మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌ను చూడలేదని రాష్ట్రరాజధాని నగరంలోని ఒక పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి వంద రూపాయలు చొప్పున జరిమానా వసూలుచేసింది. ఇందుకు సంబంధించి మేనేజ్‌మెంట్ స్కూలు వాట్సాప్‌గ్రూప్‌లో ఆదేశాలు జారీచేసి విద్యార్థుల నుంచి వందరూపాయలుచొప్పున జరిమానా వసూలుచేయాలని ఆదేశించింది. జాతీయ తల్లితండ్రులు,విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్‌ఖాన్ ఇందుకు సంబంధించి డెహ్రాడూన్ ప్రధాన విద్యాశాఖాధికారికి లేఖరాసి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. వెనువెంటనే విద్యాశాఖ స్కూలు యాజమాన్యానికి నోటీసులు జారీచేసి మూడురోజుల్లో జవాబివ్వాలని ఆదేశించింది. డెహ్రాడూన్‌లోని జీఆర్‌డి నిరంజన్‌పూర్ అకడామీ సంస్థలు తమ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మన్‌కీబాత్ చూడనందుకు గాను వందరూపాయలు చొప్పున జరిమానా చెల్లించాలని లేదా ఆరోజు పాఠశాలకు రాలేని విద్యార్థులు మెడికల్ సర్టిఫికేట్ అయినా అందచేయాలని ఆదేశాలు జారీచేసింది. వీటిపై విద్యార్థుల తల్లితండ్రులు సీరియస్ అయ్యారు. ఈ ఉత్తర్వుల స్క్రీన్‌షాట్లను కూడా సర్క్యులేట్‌చేసారు. విద్యాశాఖ స్పందిస్తూ మూడు రోజుల్లోపు స్పందించనిపక్షంలో ఈ వసూలుచేసిన సొమ్ముస్కూలుకోసమేనని భావిస్తామని, తర్వాత శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రధాని ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమం 100 ఎపిసోడ్‌లు పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. వీటిపై కేంద్రం, రాష్ట్రాలుకూడా అనేక కార్యక్రమాలు నిర్వహించాయి.

# టిల్లు హత్యజరుగుతుంటే చోద్యం చూసిన పోలీసులు

## జైలు సిసిటివి ఫుటేజిల్లో కనిపించిన దృశ్యాలు

**న్యూఢిల్లీ,మే 5:** ఢిల్లీలోని తీహార్‌జైలులో అత్యంత భద్రతకలిగిన సెల్‌లోనే గ్యాంగ్‌స్టర్ టిల్లు తేజ్‌పురియాను హతమార్చినతీరు చూస్తే ఒళ్లు గగుర్పొడిచేదిగా ఉంది. మృతుడి శరీరంపై వందకుపైగా కత్తిగాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఈ సంఘటన జరుగుతున్నంతసేపూ జైలు పోలీసులు అక్కడే ఉండి చోద్యం చూసినట్లు సిసిటివి ఫుటేజిలో స్పష్టం అయింది. ఇపుడు వైరల్ అవుతున్న సిసిటివి ఫుటేజిని చూస్తే జైలు అధికారులు, సిబ్బంది ప్రోత్సాహంతోనే టిల్లు హత్యజరిగిందన్న అనుమానాలు వెల్లువెత్తాయి. అయితే గ్యాంగ్‌స్టర్‌పైనా హత్యకేసులుండటంతో వైరివర్గాలపోరులోనే హతమయ్యాడని బావించేవిధంగా పోలీసులు వ్యూహం పన్ని హతమార్చినట్లు టిల్లు గ్యాంగ్ వర్గీయులు, కుటుంబీకులు పేర్కొంటున్నారు. పై అంతస్తులోని సెల్‌నుంచి కిందికి దిగేందుకు గోగిగ్యాంగ్ సభ్యులు దుప్పట్లను తాడుగాచేసుకుని కిందికివచ్చి టిల్లు ఉంటున్న సెల్‌లోనికి ప్రవేశించి ఆతడిపై దాడికి దిగారు. ముందు ఇద్దరువెళ్లి ఆతడిని పదేపదే కొట్టుకుంటూ మారణాయుధాలతో దాడులుచేస్తూ బయటికి ఈడ్చుకుని వచ్చినట్లు సమాచారం. నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాలతో ఉన్న టిల్లును బయటికి ఈడ్చుకుంటూ వచ్చారు. అక్కడ పడేసి ఆతడిపై సుమారు 90కిపైగా కత్తిపోట్లు పొడిచారని పోలీసులు గుర్తించారు. తలపైనా, వెనుకభాగం, భుజాలు, మెడప్రాంతాల్లోనే ఈ కత్తిపోట్లు ఉన్నాయి. హత్యసమయంలో టిల్లు తన ముఖాన్ని కప్పుకునేందుకు ప్రయత్నిస్తే హంతకులు ఆతనిపై లంఘించి సెల్‌నుంచి బయటికి ఈడ్చుకువచ్చి మరీ చంపారని తెలుస్తోంది. ఏదో అడ్డుకున్నామన్న చందంగాపోలీసులు వ్యవహరించి ఆపై గ్యాంగ్‌స్టర్లు పైకి లంఘించడంతో వెనక్కి తగ్గారు. తీహార్‌జైలులో ఉదయం 6.15 గంటలకు ఈ హత్యజరిగింది. హత్యలో మొత్తం ఆరుగురు పాల్గొన్నట్లు జైలు అధికారులు వెల్లడించారు. 2021లో రోహిణి కోర్టులోనే ఒక కేసు విచారణకు హాజరయిన జితేందర్‌గోగిని న్యాయవాదుల యూనిఫాంలో వచ్చి కాల్పులు జరిపి




హతమార్చారు. అందులో తాజ్‌పూరియా ప్రధాన నిందితుడుగా ఉన్నాడు. అయితే ఈ హత్యజరిగిన సమయంలో అక్కడ నియమితులయిన సిబ్బంది తమిళనాడు స్పెషల్ పోలీస్‌ఫోర్స్‌కు చెందినవారని అధికారులు తెలిపారు. తీహార్‌జైలులో నెలరోజుల్లోనే మరో గ్యాంగ్‌స్టర్ హత్య జరిగింది. అంతకుముందు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడు ప్రిన్స్ తెవాటియాను ప్రత్యర్థి గ్యాంగ్ జైలులోనే మట్టుబెట్టింది. బిష్ణోయి సిద్ధూమూసేవాలాను హత్యచేసిన కేసులో నిందితుడుగా ఉన్నాడు.

# రాహుల్‌కు శిక్ష విధించిన జడ్జి సహా 68మంది పదోన్నతిపై సుప్రీంకోర్టులో సవాల్..

**న్యూఢిల్లీ, మే 5:** పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని ఇటీవల సూరత్ కోర్టు దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి హరీశ్ హస్‌ముఖ్ బాయివర్మ..రాహుల్‌కు రెండేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఇటీవల హెచ్‌హెచ్ వర్మసహా మొత్తం 68మంది న్యాయమూర్తులకు జిల్లా జడ్జి హోదా కల్పించారు. వీరి పదోన్నతిని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సీనియర్ జడ్జి కేడర్‌కు చెందిన ఇద్దరు అధికారులు ఈ పదోన్నతులను సవాల్ చేశారు. మెరిట్ కమ్ సీనియారిటీ ఆధారంగా కాకుండా.. సీనియారిటీ కమ్ మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే గుజరాత్ హైకోర్టు జారీ చేసిన సెలెక్షన్ జాబితాను, వారిని నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌నూ రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. జ్యుడిషియల్ అధికారుల నియామకానికి సంబంధించి మెరిట్ కమ్ సీనియారిటీ ఆధారంగా కొత్త జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై మే 8న విచారణ చేపట్టనున్నది.



# ఒక్కరోజులో కరోనా కేసులు 3602, మృతులు 27

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,64,289

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3602 కేసులు నమోదయ్యాయి. మృతి 27 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,64,289కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,99,415మంది కోలుకోగా 33,232 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 642చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,66,867కి చేరగా, 80, 15,860మంది వరకు కోలుకున్నారు. 1,48,532మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,98,928కి చేరింది. అందులో 68,18,928 మంది కోలుకున్నారు. 71,861 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,958కి చేరింది. అందులో 40,45,771మంది కోలు కున్నారు. 40,351 మంది మరణించారు.

# సెర్బియాలో మరోసారి కాల్పుల కలకలం - 8 మంది మృతి

**బెల్‌గ్రేడ్, మే 5:** సెర్బియా రాజధాని బెల్‌గ్రేడ్‌లో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. మ్లాడెనొవాక్ సమీపంలో గురువారం ఓ దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. దేశ రాజధానిలో కాల్పులు జరగడం వారంలో ఇది రెండోసారి. రెండు రోజుల క్రితం ఓ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కాల్పులు మరువక ముందు ఈ ఘటన చోటు చేసుకోవడంతో బెల్‌గ్రాడ్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మ్లాడెనొవాక్‌సమీనంలో ఓ యువకుడు (21) కదులుతున్న కారులోంచి తుపాకీతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. దీంతో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# రష్యా ప్రతినిధితో ఉక్రెయిన్ ఎంపి గొడవ

**అంకారా, మే 5:** తమ స్థాయి, స్థానం మరిచి రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధులు అంతర్జాతీయ వేదికపై గొడవకు దిగారు. రష్యా ప్రతినిధి కవ్వింపు చర్యలతో ఆగ్రహానికి గురైన ఉక్రెయిన్ ఎంపీ ఆయనపై దాడికి దిగారు. ఈ ఘర్షణ టర్కీ రాజధానిలో చోటు చేసుకుంది. ప్రస్తుతం ఈ ఘటన దృశ్యాలు వైరల్‌గా మారాయి. గత 14 నెలలుగా ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో మొదటిసారి అంకారాలో 'బ్లాక్ సీ ఎకనామిక్ కమ్యూనిటీ' 61వ సమావేశం జరుగుతోంది. ఈ వేదికగా ఉక్రెయిన్ ఎంపీ ఒకరు తన దేశ జెండాను ప్రదర్శిస్తూ ఉన్నారు. అదే సమయంలో రష్యా ప్రతినిధి ఒకరు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఆ జెండాలను లాక్కొని దూరంగా వెళ్లబోయారు దీంతో ఆగ్రహానికి గురైన ఎంపీ, ఆ రష్యా వ్యక్తిపై వేగంగా దూసుకెళ్లి, దాడి చేశారు. ఆ తర్వాత తన జెండాలను వెనక్కి తీసుకున్నారు. ఈ ఆకస్మిక చర్యతో అక్కడున్నవారు ఒక్క క్షణం అవాక్కయ్యారు. ఆ తర్వాత ఇద్దరిని



విడదీశారు. ఉక్రెయిన్‌కు చెందిన ఓ మీడియా సంస్థ ఈ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగింపు ఛాయలు కనిపించకపోగా, రోజురోజుకూ ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. రష్యా అధ్యక్ష కార్యాలయమైన క్రెమ్లిన్‌పై రెండు డ్రోన్లు దాడికి యత్నించిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం విదితమే. ఈ ఘటన నేపథ్యంలో ఉక్రెయిన్‌పై రష్యా తీవ్రంగా మండిపడుతోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని చంపడం మినహా మరో మార్గంలేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఉక్రెయిన్ ఈ దాడికి తాము కారణం కాదని వెల్లడించింది.

# రెజ్లర్ల డిమాండ్లన్నింటినీ పరిష్కరిస్తాం

## ముందు ఢిల్లీ పోలీస్ దర్యాప్తు పూర్తి కానీయండి

## దీక్షలు విరమించాలని కోరిన కేంద్ర క్రీడల మంత్రి

**న్యూఢిల్లీ, మే 5:** దేశరాజధానిలోని జంతర్‌మంతర్‌వద్ద నిరసన దీక్షలునిర్వహిస్తున్న రెజ్లర్ల డిమాండ్లన్నింటినీ పరిశీలించామని, వాటన్నింటిని కూడా పరిష్కరిస్తామని కేంద్ర క్రీడాసమాచారశాఖల మంత్రి అనురాగ్‌ఠాకూర్ తెలిపారు. ఢిల్లీపోలీసులు నిష్పాక్షిక దర్యాప్తుచేసిన తర్వాత వాటన్నింటినీ పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఇప్పటికైనా క్రీడాకారులు అందరూ కూడా దీక్షలు విరమించి ఆటపై దృష్టిపెట్టాలని ఆయన కోరారు. కోర్టుసైతం ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు జారీచేసిందని, నిష్పాక్షిక దర్యాప్తును పూర్తిచేసేందుకు అవకాశం ఇవ్వాలని మంత్రి సూచించారు. ఢిల్లీపోలీసులు దర్యాప్తుపరంగా పాలనుంచి పాలు, నీళ్లనుంచి నీళ్లు తీయగలరని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేసారు. గతనెల 23వ తేదీనుంచి క్రీడాకారులు రెజ్ల ర్లు జంతర్ మంతర్‌వద్ద నిర సన దీక్షలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్



మహిళా అథ్లెట్లపట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని వీరు ఆరోప ణలుచేసారు. ఒకదశలో సుప్రీం కోర్టునుసైతం ఆశ్రయించారు. కోర్టుసైతం నిష్పాక్షిక దర్యాప్తుచేసి చర్యలు తీసుకోవాలని సూచించింది.

ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ ఎంపి అయిన బ్రిజ్‌భూషణ్‌శరణ్ రెజ్లింగ్ సమాఖ్యకు అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. కనీసం ఏడుగురు మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభియోగాలను ఆయన ఎదుర్కొంటున్నారు.

# ప్రపంచదేశాల్లో 68.76 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు

## 68.69 లక్షలకు చేరుకున్న మహమ్మారి మృతులు

**జెనీవా, మే 5:** ప్రపంచదేశాల్లోకరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో వెల్లువెత్తుతున్నవైరస్‌కేసులతోప్రజలు మరింత భయాందోళనలకు లోనవుతున్నారు. శుక్రవారం నాటికిప్రపంచదేశాల్లో మొత్తం 68.76 కోట్లమందికి కరోనా బాధితులుపెరిగారు. వారిలో 68.69 లక్షలమందిచనిపోయారు. మరో 39,225 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.03కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.89 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.53 లక్షలమందిచనిపోయారు. మరో 6359 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.47 కోట్లమందివరకూ నమోదుకాగా మరో 21.19 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లమందికిపైగ ఆబాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 12.21 కోట్లకుపైగా ఉంటే మరో 25.89 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో 21.67 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,682 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమంది వైరస్‌బారినపడి 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,134 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా ఉంటే మరో 7,96,509 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,7831 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,856 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,278 మందిచనిపోయారు. రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,640 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెల్లడించాయి.

# జెట్ ఎయిర్‌వేస్ సిఇఒ ఇంటిపై సిబిఐ దాడులు

**న్యూఢిల్లీ మే 5:** జెట్ ఎయిర్‌వేస్ కార్యాలయాలు, సంస్థ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ నివాసంతోపాటు పలుచోట్ల కేంద్రదర్యాప్తుసంస్థ సిబిఐ దాడులునిర్వహించింది. 538 కోట్లరూపాయలమేరకు బ్యాంకులను మోసంచేసారన్న అభియోగాలపై నరేష్‌గోయల్, జెట్ ఎయిర్‌వేస్ ఇపుడు సిబిఐ దర్యాప్తును ఎదుర్కొంటున్నది. గోయల్‌తోపాటు ఆయన భార్య అనిత, మాజీ డైరెక్టర్ గౌరంగ్ ఆనందశెట్టి, మరికొందరు బ్యాంకు అధికారులపై కేసునమోదుచేసింది. కెనరాబ్యాంకు ఉన్నతస్థాయి మేనేజ్‌మెంట్ తము మంజూరుచేసిన రుణమొత్తాలను ఇతర అవసరాలకు బదలాయించి, చెల్లింపులు చేయకుండా బ్యాంకు నష్టాలకు కారణమయ్యారని సిబిఐకి ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించారు. ఏడు ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. జెట్ ఎయిర్‌వేస్ కొత్త యజమానులు జలాన్ కార్లోక్ కన్సార్టియంపైనా, గుర్‌గాంవ్‌లోని ప్రధాన కార్యాలయాలవద్దకూడా దాడులుజరిగాయి.

ఆర్థిక సమస్యలతోనే 2019 ఏప్రిల్‌నుంచే జెట్‌ఎయిర్‌వేస్ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేసింది. ఒకప్పుడు దేశంలోనే అతిపెద్ద ఎయిర్‌లైన్‌గా నిలిచిన జెట్ ఎయిర్‌వేస్ 2019నుంచి తన కార్యకలాపాలనునిలిపివేసింది. పెరిగిపోయిన రుణభారానికి తోడు ఆర్థిక సమస్యలు కూడా సంస్థను వెంటాడాయి. ఎయిర్‌లైన్‌ను యుఎఇ కేంద్రంగాఉన్న వ్యాపార వేత్త మురారిలాల్‌జలాన్, లండన్ కేంద్రంగ ఆఉన్న కాల్‌రోక్ క్యాపిటల్‌సంస్థలు 2021జూన్‌లో సొంతంచేసుకున్నాయి. అప్పటివరకూ కూడా జెట్ ఎయిర్‌వేస్ సుదీర్ఘకాలం దివాలాప్రక్రియలోనే నడించింది.

తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
షార్ట్ టెండరు నోటీసు నెం. EE/WS/Circle-I/GWMC/CTN/03/e-procurement/2023-24, తేది: 04.05.2023 పనుల సారాంశం : (నీటి సరఫరా పనులు 2నం॥) : రూ.43.00 లక్షలు. ఆన్‌లైన్ బిడ్స్ దాఖలుకు చివరి తేదీ/సమయం: 09.05.2023 సా.4.00గం. వరకు. బిడ్స్ తెరచుట: 09.05.2023 సా.4.30గం. వద్ద. సంప్రదించవలసిన వివరాలు : E.E., సర్కిల్-I, GWMC. పిన్-506002. తదుపరి వివరాలు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. పనుల డౌన్‌లోడింగ్ 06.05.2023 ఉ.10.30గం. ఆపైన ప్రారంభించబడును.
సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్.
DIPR.No.1235-PP/CL/Advt/1/2023-24 తేది: 05.05.2023

# పాతబస్తీలో కొత్త పోలీస్‌స్టేషన్లను పరిశీలించిన కొత్వాల్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో కొత్తగా ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్లు, ఎసిపి డివిజన్లను కొత్వాల్ ఆనంద్ శుక్రవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దక్షిణ, తూర్పు మండలాల నుంచి కొన్ని పోలీసు స్టేషన్లను వేరుచేసి కొత్తగా దక్షిణ, తూర్పు మండలాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ మండంలో కొత్తగా బండ్లగూడ పోలీసు స్టేషన్, చాంద్రాయణగుట్ట ఎసిపి డివిజన్, ట్రాఫిక్ విభాగానికి సంబంధించి దక్షిణ, తూర్పు మండల డివిజన్‌ను ఏర్పాటు చేశారు. వీటి పను లు వేగంగా జరుగుతున్నాయి.
ప్రస్తుతానికి ఇవి తాత్కాలిక భవనాలలో పనిచేస్తుండగా వీటి పనితీరును కమిషనర్ ఆనంద్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దక్షిణ మండలంతో పాటు దక్షిణ, తూర్పు మండల పరిధిలోని పలు పోలీసు స్టేషన్లు, ఎసిపి కార్యాలయాలను ఆయన సందర్శించారు. నూతనంగా ఏర్పాటు చేసిన దక్షి ణ, తూర్పు మండల డిసిపి కార్యాలయంలో ఆనంద్ కొద్దిసేపు కూర్చుని అక్కడి అధికారులతో మాట్లాడారు.
ఈ సందర్భంగా అధికారులకు కమిషనర్ కీలక సూచనలు చేశారు. సిటీ పోలీసు కమిషనరేట్ రూపురేఖలు మారినందున, నూతన మార్పులకు అనుగుణంగా సిబ్బంది విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. నూతన భవ నాలలో అన్ని మౌలిక వసతులు వుండేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. కమిషనర్ వెంట సిటీ సాయుధ బలగం జాయింట్ సిపి ఎం. శ్రీనివాస్, దక్షి ణ మండల డిసిపి సాయి చైతన్య, దక్షిణ, తూర్పు మండల డిసిపి చెన్నూరి రూపేష్, ట్రాఫిక్ విభాగం అదనపు డిసిపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పాతబస్తీలో కొత్తగా ఏర్పాటైన పోలీసు స్టేషన్ భవనాన్ని పరిశీలిస్తున్న కొత్వాల్ ఆనంద్. ఫొటోలో దక్షిణ, తూర్పు మండల డిసిపి రూపేష్, ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రసాద్ తదితరులున్నారు



మేఘారెడ్డి వర్గీయులతో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

## మారుతున్న రాజకీయ పరిణామాలపై మాజీ మంత్రి జూపల్లి సమాలోచనలు

**వనపర్తి ప్రతినిధి, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోజురోజుకి మారుతున్న రాజకీయ పరిణామాలపై శుక్రవారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ మేఘారెడ్డి వర్గీయులతో సమాలోచనలు జరిపారు. శుక్రవారం ఆయన వనపర్తి పట్టణంలోని తిరుమల హిల్స్ లో గల మేఘారెడ్డి నివాసంలో సమావేశం అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించుకున్నారు. ముఖ్యంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలో మారుతున్న రాజకీయ పరిణామాలపై సుదీర్ఘ చర్చ చేశారు. బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో నమ్మకం పోయిందని, ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా మనం ప్రజల్లో మమేకమవ్వడం పై ప్రత్యేక దృష్టి సారించాలనుకున్నారు. నివురు కప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి ప్రజాప్రతి నిధుల నాయకుల ప్రజల నాడికి అనుగుణంగా మనం వ్యవహరించాలని ప్రతినిత్యం ప్రజల్లో ఉంటేనే అది సాధ్యమవుతుందని వారు నిశ్చయిం చుకున్నారు. మరో 10రోజుల్లో తమ కార్యాచరణ రూపొందిస్తామని అప్పటివరకు పార్టీల ప్రసక్తి పక్కన పెడదామని వారు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, పెద్దమందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ఐ.సత్యారెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సతీష్, తిరుపతిరెడ్డి, నరేష్, తిరుపతి యాదవ్, మన్నెంకోండ, శివయాదవ్ ఉన్నారు.

## అకాల వర్షాలకు 4 లక్షల ఎకరాల పంట నష్టం!

### వేగంగా జరుగుతున్న సర్వే

### వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడి

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇటీవల కురిసిన వర్షాలకు దాదాపు 4 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లింది. ఈ మేరకు దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ అంచనా వేసింది. రాష్ట్రంలో గత పది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులకు భారీగా పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో అత్యధికంగా వరి పంట దెబ్బతిన్నట్లు లెక్కకట్టింది. మరోపక్క అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో జరిగిగిన పంట నష్టాలను తేల్చేందుకు వ్యవసాశాఖ రంగంలోకి దిగింది. దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే సర్వే చేస్తున్నారు. ప్రతీ రైతు వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేస్తున్నారు. మరో నాలుగైదు రోజుల్లో ఈ సర్వే పూర్తవుతుందని అధికారవర్గాలు వెల్లడించాయి. ఇంత వరకూ పంటలు దెబ్బతిన్న జిల్లాల్లో సగం జిల్లాల్లో సర్వేను పూర్తి చేశారు. మిగిలిన జిల్లాల్లో ప్రస్తుతం సర్వే వేగంగా జరుగుతోంది. ఇవి కూడా పూర్తయిన వెంటనే పంటల నష్టాల వివరాల నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఆ తర్వాత పంట నష్టంపై సాయానికి సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

## బజరంగ్‌దళ్‌పై వ్యాఖ్యలు ఎంతవరకు సమంజసమో చెప్పాలి

### కాంగ్రెస్‌పై బిజెపి నాయకురాలు విజయశాంతి ధ్వజం

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికల మ్యానిఫెస్టోలో భజరంగ్‌దళ్‌ను నిషేదిస్తామని కాంగ్రెస్ ప్రకటించడంపై బిజెపి నేత విజయశాంతి మండిపడ్డారు. భజరంగ్‌దళ్‌ను నిషేదిస్తామని పేర్కొనడం ఎంత వరకు సమజం అన్నారు. ఈ మేరకు ఆ పార్టీ విశ్లేషించుకోవాలన్నారు. హిందువులు విశ్వసించే భావాలకు, నమ్మకాలకు, వ్యతిరేక నిర్ణయాలను ప్రకటిస్తున్న కాంగ్రెస్‌ను మెజారిటీ ప్రజలు అవమానించే పరిస్థితిని ఆ పార్టీయే స్వయంగా సృష్టించుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ ప్రకటనను యుపిఏ భాగస్వాములుగా ఉందామనుకుంటున్న ఎన్ని రాజకీయ పార్టీలు సమర్థిస్తాయో చెప్పాలని డిమాండ్ చేశారు. భజరంగ్‌దళ్‌పై నిషేది, ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ తీవ్ర విమర్శలు, ఇవన్ని ఎంఐఎం వంటి పార్టీల అనుకూలత కోసమే అనే విషయాన్ని ప్రజల్లో ఆలోచన రేపుతుందన్నారు. నిజానికి ప్రజలలో విభజన సృష్టించడమే బిజెపి విధానమైతే ఈ రోజు దేశమంతా అత్యధికంగా ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధుల రూపంలో పరిపాలన బాధ్యతలలో ఉండదన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 33

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 5:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 33 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,836పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5115 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,23,750మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు కరోనా నుంచి 8,39,451 మంది కోలుకోగా (99.48శాతం) శుక్రవారం 46 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 274కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 20 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## ఆర్మీ జవాన్ అనిల్ కుటుంబానికి సర్కారు అండదండలు



### మంత్రి కెటిఆర్ సంతాపం.. నేడు అంత్యక్రియలకు ఏర్పాట్లు

**సిరిసిల్ల బ్యూరో, మే 5, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లో హెలికాప్టర్ ప్రమాదంలో ఆర్మీ జవాన్ పబ్బాల అనిల్ మృతి చెందడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మ ల్కాపూర్ గ్రా మంలో వి షాదం నెల కొంది. అనిల్ చనిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్రంగా విలపించడం అందరిని కలచివేస్తోంది. హెలికాప్టర్ ప్రమాదంలో జవాన్ అనిల్ మృతి చెందడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామరావు సంతాపం వ్యక్తం చేశారు. జవాన్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనిల్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు అనిల్ మరణంపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కూడ అనిల్ చనిపోవడం పట్ల సంతాపం తెలిపారు. భారత సైన్యానికి చెందిన ధ్రువ్ హెలికాప్టర్ గురువారం ఉదయం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జమ్మూ కాశ్మీర్‌లోని కిశ్త్వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో దించేందుకు ప్రయత్నిస్తుండగా కుప్పకూలిపోయింది. మరువా నదీ తీరాన క్షతగాత్రులను హెలికాప్టర్ శకలాలను స్థానికులు గుర్తించారు. ఆర్మీ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. చుట్టుపక్కల గ్రామాల వారు కూడ వారికి సహకరించారు. ఈ ప్రమాదంలో సాంకేతిక నిపుణుడు పబ్బాల అనిల్ (29) మృతి చెందగా మరో ఇద్దరు గాయాలపాలయ్యారు. మృతి చెందిన అనిల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలానికి చెందినవాడు. సిఎఫ్ఎస్ ఏవిఎన్ టెక్నిషియన్ అనిల్ మృతితో జిల్లాలోని మల్కాపూర్ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన పబ్బాల మల్లయ్య, లక్ష్మీ దంపతుల కుమారుడు అనిల్ డిగ్రీ పూర్తి చేసి గత పదకొండు సంవత్సరాలుగా ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నాడు. అనిల్‌కు బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన సౌజన్యతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఆ దంపతులకు ఇద్దరు కుమారులు ఆయాన్, అరవ్‌లున్నారు. కాగా నెల రోజుల క్రితం జవాన్ అనిల్ స్వగ్రామానికి వచ్చాడు. చిన్న కుమారుడి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని అలాగే అత్తగారి గ్రామం కోరెంలో జరిగిన ఒక ఉత్సవంలో పాల్గొన్నారు. పది రోజుల క్రితం తిరిగి విధులకు వెళ్లారు. ఇంతలోనే అనిల్ చనిపోయాడన్న వార్త తెలిసి అతడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అనిల్ మృదేహం శనివారం ఉదయం స్వగ్రామానికి తీసుకురానున్నారు. ఈ మేరకు ఆర్మీ అధికారులు వచ్చి గ్రామంలో అంత్యక్రియల ఏర్పాట్లను పరిశీలించారు. అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతిమయాత్ర రూట్ మ్యాప్ ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆర్మీ అధికారి విక్రమ్ సింగ్ ఆద్వర్యంలోని బృందం మల్కాపూర్ గ్రామానికి వచ్చింది. అనిల్ కుటుంబ సభ్యులతో అంతిమ యాత్రపై చర్చించింది.

## కర్ణాటకలో మళ్లీ బిజెపి విజయ ఢంకా

### పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** కర్నాటకలో మరోసారి బిజెపి విజయడంకా మోగడం ఖాయమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ స్పష్టం చేశారు. కర్నాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా, శుక్రవారం రాయచూరు రూరల్ నియోజకవర్గం యాపల్ దీన్నే మండలంలో బిజెపి అభ్యర్థి నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయ, మైసూర్ పార్లమెంటు సభ్యుడు ప్రతాపసింహాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నాటకలో మరోసారి బిజెపి విజయం సాధిస్తుందన్నారు. దేశం, రాష్ట్రం, జిల్లా మండలాలు, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కేవలం బిజెపితో సాధ్యం అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం, హిందూ దేవుళ్లపై నోరు పారేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలంటే అది కేవలం బిజెపితోనే సాధ్యం అన్నారు.

## పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా సరిహద్దులో పటిష్ట పహారా

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ నుండి ధాన్యం ఇబ్బడి ముబ్బడిగా వస్తుండటంతో వాటిని అడ్డుకునేందుకు సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన బందోభస్తును ఏర్పాటు చేసి పహారా కాస్తున్నారు. ఆంధ్ర నుండి ట్రాక్టర్లు, ట్రక్కులు, లారీలు, టర్బో లారీల్లో తెలంగాణలోని రైస్ మిల్లులకు వస్తున్నాయి. వివిధ జిల్లాలతో పాటు, ప్రధానంగా సరిహదు ప్రాంతాల్లోని సూర్యాపేట, నల్లగొండ తదితర జిల్లాల్లో రెండు రోజుల నుండి ఒక్కో రైస్ మిల్లుకు 8 నుండి 10 లారీల వరకూ ధన్యం దిగుమతి అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇందువల్ల రాష్ట్రంలోని ధాన్యానికి మిల్లర్లు ధర తగ్గించినట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుండి ధాన్యం లారీలు వస్తుండటంతో క్వింటాలుకు 500 నుండి 800 రూపాయల వరకూ తగ్గించారని అంటున్నారు. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులు పెట్టి వాటిని రానీయకుండా అధికారులు నియంత్రిస్తున్నారు.

## మామిడి పండ్లకు కెమికల్స్

### ఒక్క రోజులోనే పండ్లుగా మారుతున్న కాయలు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** మామిడికాయలను మగ్గబెట్టేందుకు పలువురు యదేచ్ఛగా కెమికల్స్ వినియోగిస్తున్నారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతూ కొందరు స్వార్ధపరులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. మామిడి కాయలను మగ్గబెట్టేందుకు ఎథేపాన్ కెమికల్‌ను వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మామిడి కాయలను మగ్గబెట్టేందుకు సహజ పద్ధతులు ఉన్నా, త్వరితగతిన పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బేడ్, బిగ్ పాన్, ఎథేపాన్ పౌడర్ వాడుతున్నారు. దీంతో మామిడి కాయలు ఒక్క రోజులోనే మగ్గడం, పసుపుపచ్చని రంగులోకి మారి నిగనిగలాడుతూ కనిపిస్తుండటంతో వినియోగదారులు మక్కువ చూపుతున్నారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనల ప్రకారం 20 కేజీల బాకన్సలో 5 గ్రాముల ఇథిలిన్ మాత్రమే వాడాల్సి ఉంటుంది. అది కూడా మామిడి పండ్లపై నేరుగా కాకుండా చిన్న బాక్స్‌లో పెట్టి దాన్ని పండ్ల మధ్యలో ఉంచాలి. కానీ కొందరు వ్యాపారులు వీటిని ఎక్కడా అమలు చేయడం లేదు. ప్రధానంగా ఈ ఎథేపాన్ పౌడర్‌ను ఢిల్లీ నుండి హైదరాబాద్, అక్కడ నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా అవుతున్నట్లు సమాచారం. చిన్న చిన్న ప్యాకెట్లలో ఉన్న ఈ పౌడరును ముందుగా నీటిలో కలిపి మామిడి కాయల బాక్సుల్లో వేసి ప్యాక్ చేస్తున్నట్లు తెలిసింది.

## మానసిక ఆరోగ్యంపై సైకాలజిస్టులు అవగాహన కల్పించాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 5, ప్రభాతవార్త:** మానసిక సమస్యల నివారణలో సైకాలజిస్టుల పాత్ర కీలకమైనదని మానసిక ఆరోగ్యం పట్ల ప్రజలకు మరింతగా అవగాహన కల్పించడం అవసరమని తెలంగాణ సైకాలజిస్ట్ స అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ చెప్పారు. సమాజంలో మనస్తత్వ శాస్త్ర, కౌన్సిలింగ్ ప్రాధాన్యతను తెలియజేయడంలో సైకాలజిస్టులు సఫలీకృతం అయినందుకు ఆయన అసోసియేషన్ సభ్యులను అభినందించారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ తమ సంఘం ఆరు వసంతాలు పూర్తి చేసుకుని 7 ఏడాదిలోకి అడుగుపెడుతున్నందుకు సంఘ సభ్యులు గర్వపడాల్సిన విషయమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు సైకాలజి రంగ ప్రాధాన్యతను గుర్తించి వివిధ రంగాలలో సైకాలజిస్టులను నియమించడం సంఘం సాధించిన ఘనతని చెప్పారు. ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం అత్యంత ముఖ్యమని గమనించాలని, వ్యక్తి శారీరకంగా ఆనందంగా ఉండాలంటే మానసిక ఆరోగ్యం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నో వత్తిడీలకు గురవుతూ రకరకాల వ్యాధుల బారినపడుతున్నారని వారిలో మనోధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత సైకాలజిస్టులదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డార్టర్ షర్మిలా, శ్రీవూజ, క్రిష్ణసాహితి, డాక్టర్ శివరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మోతుకూరి రాంచందర్

## శాశ్వత అంగవైకల్యానికే ఉద్యోగాల్లో రిజర్వేషన్లు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** శాశ్వత అంగ వైకల్యం ఉంటేనే ఉద్యోగాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు వికలత్వ నిర్ధారణ విషయంలో కచ్చితమైన నిబంధనలు పాటిం చాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర దివ్యాం గుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ రూపొం దించిన మార్గదర్శకాలతో కూడిన ప్రతి పాదనలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు అనుగుణంగా జీవో నెంబరు 41ను జారీ చేసింది. ఇప్పటి వరకూ తాత్కాలిక వైకల్య ధృవపత్రం ఉంటే ప్రభుత్వ ఉద్యోగ నియామ కాలలోనూ, అలాగే పదోన్నతుల్లో రిజర్వేషన్లను అమలు చేసేది. అయితే ఇప్పుడు తాత్కాలిక వైకల్యం కాకుండా శాశ్వత అంగవైకల్యం ఉన్నట్లయితేనే రిజర్వేషన్లను వర్తింప చేయ నున్నట్లు తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు వికలాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వ ఉద్యోగ నియామక సంస్థలకు పంపించింది.

## 9న ఇంటర్మీడియట్ ఫలితాలు!

### ముగిసిన మూల్యాంకన అనంతర ప్రక్రియ

### రెండు విడతలుగా తనిఖీ చేశాకే విడుదల చేయనున్న ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలో మార్చి 15 నుంచి 23 వరకు జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను ఈ నెల 9న విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇప్పటికే మూల్యాంకనాన్ని పూర్తి చేసిన ఇంటర్ బోర్డు.. అనంతరం నిర్వహించాల్సిన కోడింగ్, డీకోడింగ్ పనులను సైతం పూర్తి చేసింది. వార్షిక ఫలితాలను విడుదల చేయడానికి ఇప్పటికే రెండు విడతలుగా డీకోడింగ్ చేసిన ఫలితాలను క్రాస్ చేసుకున్నట్టు సమాచారం. అయితే ఫలితాల వెల్లడికి సంబంధించి ప్రభుత్వ అనుమతి కోసం ఇంటర్ బోర్డు అధికారులు ఎదురుచూస్తున్నట్టు సమాచారం. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమయం మేరకు ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మంత్రి అనుమతిస్తే ఈ నెల 9న ఫలితాలను విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు అధికారులు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే మంత్రి 9వ తేది కంటే ముందుగానే అంటే 8వ తేదిన సమయం ఉంటే అదే రోజైన ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి 23 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరిగాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. పరీక్షలకు 9,47,699 మంది పరీక్ష ఫీజును చెల్లించారు. ఫీజు చెల్లించిన వారిలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇంటర్ సంస్కృతం జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనాన్ని మార్చి 24 నుంచే ప్రారంభించి.. సబ్జెక్టులు.. మిగిలిన లాంగ్వేజెస్‌కు సంబంధించి మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని నిర్వహిచారు.

### పదోన్నతులు పొందిన

## విక్రంసింగ్‌మాన్, విశ్వప్రసాద్‌లకు కొత్వాల్ అభినందన



పదోన్నతులు అందుకున్న అదనపు పోలీసు కమిషనర్ విక్రంసింగ్‌మాన్ (శాంతి భద్రతలు), అదనపు పోలీసు కమిషనర్ హోదా పొందిన విశ్వప్రసాద్ (స్పెషల్ బ్రాంచి)లను అభినందించిన కొత్వాల్ ఆనంద్.

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** నగర పోలీసు కమిషనరేట్‌లో కీలక విభాగాలకు బాస్‌లుగా వున్న సీనియర్ ఐపిఎస్ అధికారులు విక్రంసింగ్ మాన్ (శాంతి భద్రతలు ), పి. విశ్వప్రసాద్ (స్పెషల్ బ్రాంచి)లు పదోన్నతులు అందుకున్న సందర్భంగా సిటీ కొత్వాల్ ఆనంద్ వారిద్దనిని తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. 1998 బ్యాచ్‌కు చెందిన విక్రం సింగ్ మాన్ ఐజి నుంచి అదనపు డిజిగా పదోన్నతి పొందగా 2005 బ్యాచ్‌కు చెందిన పి. విశ్వప్రసాద్ డిఐజి నుంచి ఐజిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఇద్దరు అధికారులకు కొత్వాల్ నూతన హోదాలకు సంబంధించిన భుజ కీర్తులను తొడిగారు. ఇద్దరు పదోన్నతులు పొందినప్పటికీ ఇప్పుడున్న చోటే పనిచేస్తారు. విక్రం సింగ్ మాన్‌కు అదనపు డిజిగా పదోన్నతి రావడంతో ఆ హోదాలో సిటీ కమిషనరేట్‌లో ఉన్న అధికారుల సంఖ్య రెండుకు చేరింది. సిటీ కొత్వా ల్ ఆనంద్ కూడా ఇదే హోదాలో కొనసాగుతున్నారు. కాగా విశ్వప్రసాద్‌కు ఐజి హోదా రావడంతో ఆ హోదాతో సిటీ కమిషనరేట్‌లో ఉన్న అధికారుల మూడుకు చేరిం ది. ఇందులో ట్రాఫిక్ విభాగం అదనపు పోలీసు కమిషనర్‌గా సుధీర్ బాబు, క్రైం అండ్ సిట్ విభాగం అదనపు పోలీసు కమిషనర్‌గా ఏ.ఆర్ శ్రీనివాస్ పనిచేస్తుండగా ఈ జాబితాలో అదనపు పోలీసు కమిషనర్‌గా విశ్వప్రసాద్ కూడా చేరారు. కాగా ఈ ముగ్గురు అధికారులు కూడా గ్రూప్ వన్ అధికారులుగా డిఎస్‌పిలుగా పోలీసు శాఖలో చేరి అంచలంచలుగా పదోన్నతులు అందుకుని ఐజి హోదా వరకు ఎదిగిన వారు కావడం గమనార్హం కాగా సిటీ పోలీసు కమిషనరేట్‌లో ట్రాఫిక్, క్రైం అండ్ సిట్, స్పెషల్ బ్రాంచి విభాగాలకు తొలిసారిగా గ్రూప్ వన్ అధికారులుగా చేరి పదోన్నతుల ద్వారా ఉన్నత హోదా అందుకున్న ముగ్గురు అధికారులు పనిచేస్తుండం విశేషం.

## 765డి జాతీయ రహదారి రక్తసిక్తం



765డి జాతీయ రహదారి మహమ్మద్‌నగర్ గేట్ సమీపంలో ఢీకొన్నఆటో-బస్సు

- ఘటనాస్థలంలోనే భార్యభర్తల దుర్మరణం
- మరో నలుగురికి తీవ్రగాయాలు..ఒకరి పరిస్థితి విషమం

**కొడిపల్లి, మే 5, ప్రభాతవార్త:** 765 డి జాతీయ రహదారిపై బస్సు-ఆటో ఢీ కొన్న రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి చెందిగా, మరో నల్గురికి తీవ్ర గాయాలై ఒక్కరి పరిస్థితి విషమంగా మారిన విషాదకర సంఘటన మండల పరిధిలోని మహమ్మద్‌నగర్ గేట్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు చోటు చేసుకుందని తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి తెలిపారు. తూప్రాన్ డిఎస్పీ యాతగిరి రెడ్డి కథనం ప్రకారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం సాయిబాబా నగర్‌కు చెందిన శేర్ నాగరాజు తన కుటుంబ సభ్యులతో ఏడుపాయల వనదుర్గ దేవి దర్శనం చేసుకోని తిరిగి టాటా ఎసీ 15టిల 8609ు ఇంటికి తిరిగి ప్రయాణం ఆవుతున్న క్రమంలో మహమ్మద్ నగర్ గ్రామ గెట్ సమీపానికి రాగానే లారీని ఆటో ఓవర్ టెక్ చేస్తున్న క్రమంలో మెదక్ వైపు వెళ్లుతున్న బస్సు ఎదురుగా వచ్చి ఆర్‌టిసి బుస్స టిఎస్ 08 యూహెచ్ 3336 నంబర్ గల వాహనం ఢీ కొన్నంది.

ఈ ఘోరరోడ్డు ప్రమాదంలో ఒక్కరికి ఒక్కరు తోడునీడగా ఉంటామని పెద్ద సమక్షంలో ప్రమాణాలు చేసుకొని సు:ఖ జీవనం పొందాల్సిన భార్యభర్తలు సప్పిడి నాగ లింగ రాజు (36), అతని భార్య సప్పిడి రమ(33) ఇద్దరు ఘటన స్థలంలోనే మృతి చెందడం పలువురి హృదాయాలను కలిచి వేసింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న లక్ష్మి, అమృత, వైశాలి, అవంతిక నల్గురికి తీవ్ర గాయాలైనట్లు డిఎస్పీ తెలిపారు. మహమ్మద్‌నగర్ గేట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే తూప్రాన్ డిఎస్పీతోపాటు నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మదర్, కొడిపల్లి ఎస్సై శివ ప్రసాద్ రెడ్డిలు సంఘటన స్థలంకు చెరుకోని ప్రమాదానికి గల కారాణాలను వెలికి తీసుకున్నారు. కాగా బస్సు డ్రైవర్ చెల్మెటి శేఖులును ఆదుపులోకి తీసుకున్నారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరగడానికి ప్రదాన కారణం ఆటో డ్రైవర్ ముందుగా వెళ్లుతున్న లారీని ఓవర్ టెక్ చేయబోతుండగా ఎదురుగా వస్తున్న బస్సును గమనించలేక ఢీ కొట్టాడని ఆయన తెలిపారు. బస్సు డ్రైవర్ ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరగకుండా ఉండెందుకు గట్టి ప్రయత్నం చేసిన, మహమ్మద్ నగర్ గెట్ నుండి మెదక్ వెళ్లే రోడ్డు చాలా లోంపుగా (దిగుడు)గా ఉన్న డ్రైవర్ చాలా ప్రయత్నం చేసిన ఫలితం రాలేదని రోడ్డుపై పడ్డ బస్సు టైర్ల గీతలు బలంగాపడినట్లు డిఎస్పీ గమనించారు. కాగా రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలైన నల్గురిని 108 ఆంబులెన్స్ సహాయంతో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. కాగా లక్ష్మి అనే యువతి పరిస్థితి విషమమంగా ఉన్నట్లు వైదు ్యలు తెలిపారని ఆయన వివరించారు. ఘటన స్థలంలోనే మృతి చెందిన భార్య భర్తల మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.
ప్రమాద స్థలానికి వచ్చిన మహిళా కమీషన్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, బిఆర్ఎస్ శ్రేణులు
మహమ్మద్ నగర్ గేట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం అందిన వెంటనే రాష్ట్ర మహిళ కమీషన్ చైర్ పర్సన్ సునీతా రెడ్డి, నర్సాపూర్ మున్సిపాల్ చైర్మెన్ ఏర్రగోళ్ల మురళియాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సార రామాగౌడు, జేడ్పిటీసి కమితా అమర్ సింగ్ రాథోడు, పార్టీ అధ్యక్షులు సార రామాగౌడు, ఎంపిటీసిల ఫోరమ్ అధ్యక్షులు గుంజరి ప్రవీన్ కుమార్, నాగుసాన్‌పల్లి గ్రామ సర్పంచ్ యేల్లం, రాజీపేట గ్రామ మాజీ సర్పంచ్ పాషా, అమర్ సింగ్‌లతోపాటు పలువురు బిఆర్ఎస్ శ్రేణులు ఘటన స్థలంకు వచ్చి క్షత గాత్రులను, ఆటోలోనే కాళ్లు విరిగి మరణించిన నాగరాజు, అతని భార్య రమల మృత దేహాలను వెలికి తీసి, క్షత గాత్రులైన వారిని సైతం వెలికి తీసి, చికిత్స నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు కొడిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం మాజీ రాష్ట్రపతి జేల్‌సింగ్ జయంతి సందర్భంగా ఒడిశాలో ఆయన చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# జమ్మూకాశ్మీర్‌లో ఐఇడి పేల్చిన ఉగ్రవాదులు

## ఐదుగురు జవాన్లు హతం, నలుగురికి తీవ్ర గాయాలు

**శ్రీనగర్, మే 5:** జమ్మూకశ్మీర్ రాజౌరీ జిల్లాలో పోలీసులకు ఉగ్రవాదాలకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కండి ఫారెస్ట్‌లో ఉగ్రవాదులు తలదాచు కున్నారనే పక్కా సమాచారంతో జాయింట్ ఆపరేషన్ నిర్వహించేందుకు శుక్రవారం ఉదయం జవాన్లు వెళ్లారు. ఓ గుహలో ఉన్న ఉగ్రవాదులను చుట్టుముట్టారు. ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. అయితే జవాన్లు లక్ష్యంగా ఉగ్రవాదలు ఐఇడిని పేల్చారు. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. భారత సైన్యం ఈ విష యాన్ని అధికారిక ప్రకటనలో వెల్లడించింది. సైనికులను బలిగొన్న ఉగ్రవాదులను మట్టుబెట్టేం దుకు ఘటనా స్థలానికి అదనపు బలగాలను పంపి నట్లు తెలిపింది. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు, జవాన్లకు మధ్య కాల్పుల ఘటన జరగడం మూడు రోజుల్లో ఇది మూడోసారి కావడం విశేషం. ఆర్మీ అధికారుల వివరాలప్రకారం ఉగ్రవాదుల బృందం గతనెల 20వ తేదీ భాటా ధురియాన్ ప్రాంతంలో ఆర్మీ ట్రక్‌పై దాడిఘటనలో పాల్గొన్న బృందం ఇక్కడే ఉన్నట్లు సమాచారం అందింది. ఈ దాడిలో ఆనాడు ఉగ్రవాదులు సైనికులవద్ద ఉన్న ఆయు ధాలతో పరారయ్యారు. జమ్ముప్రాంతంలోని భాటా ధురియన్‌ప్రాంతంల్లోని టోటా గాలి ప్రాంతంలో ఈ ఆర్మీట్రక్కుపై దాడిజరిగిందని తేలింది. దాడిలో ఉగ్రమూకలను మట్టుపెట్టేందుకు అదనపు బలగా లనుసైతం పంపించినట్లు వెల్లడించారు. 2021 సంవత్సరం అక్టోబరులో కూడా పూంఛ్ సెక్టార్‌లోన ఇరాజౌరి ప్రాంతంలో జరిగిన ఉగ్రమూకలపై దాడి సంఘటనలో ఐదుగురు సైనికులు చనిపోయారు. ఆనాటి ఆపరేషన్‌లో మరో నలుగురు సైనికులు కూడా ఉగ్రవాదులు చుట్టుముట్టడంతో చనిపో యారు.

నెలరోజుల పాటు జరిగిన ఆపరేషన్‌లో ఉగ్రవా దులు మాత్రం తప్పించుకో గలిగారు. అయితే గతనెల భాటా దురియన్ దాడి తర్వాత సైనికులు, పోలీసులు, పారామిలిటరీ సిబ్బంది సంయుక్తగా గాలింపు చర్యలు చేపట్టడంతో ఉగ్రమూకలను మట్టు బెడుతున్నారు. ఇందులో భాగంగానే ఇపుడు రాజౌరిలో దాడి ఘటన జరిగింది. కాగా తాజా ఘటనలో ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలపాలయిన నలుగురిని సమీ పంలోని ఆర్మీ ఆసుపత్రికి తరలించారు. వారిలో చికిత్స పొందుతూ ముగ్గురుచనిపోయారు.

# దేశానికి దిక్సూచి

≫ అవకాశ రాజకీయాలను అడ్డంపెట్టుకుని తెలంగాణ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని అవకాశవాద మతతత్వ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ పార్టీలకు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని మంత్రి కెటిఆర్ ప్రజలకు పిలుపు నిచ్చారు.

తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదిన చారిత్రాత్మ కమైన ఓరుగల్లు ప్రజలు గతంలో ఉన్న ప్రభుత్వాలకు నేడు కెసిఆర్ నాయకత్వంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి తేడా ఏంటో గమనించాలని రాజకీయ చైతన్యవంతులైన మేధావులు, కవులు, కళాకారులు ఆలోచించాల్సిన అవసరం ఉందని కెటిఆర్ అన్నారు. నేడు తెలంగాణ వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక రంగంలో పరుగులు పెడుతుందని నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలం గాణ నేడు అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతుం దని ఇది ఓర్వలేని బిజెపి కాంగ్రెస్ ఇతర పార్టీలు ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని కెటిఆర్ అన్నారు. తెలంగాణలో రాజధాని హైదరాబాద్ తర్వాత రెండో స్థానంగా పిలువబడే ఓరుగల్లు నేడు కెసిఆర్ నాయక త్వంలో అభివృద్ధిలో ఓరుగల్లు నగరం ఉరుకులేస్తుం దని వందల కోట్ల రూపాయల వ్యయంతో ఓరుగల్లు నగరప్రజల సంక్షేమమే ధ్యేయంగాబిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. ఇది ఓర్వలేని కొందరు చిల్లరపార్టీలు మత విద్వేషాలను రెచ్చ గొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అందుకు కాకుండా తెలంగాణ ప్రజలు ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోనే హైటెక్ సిటీగా కెసిఆర్ నాయకత్వంలో ప్రజలు బిఆర్ఎస్ పట్టం గడుతారని అంతే కాకుండా దేశంలో మతత్వ మోడి పార్టీ అయిన మోడీ, బిజెపి పార్టీని, కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి కెసిఆర్ నాయకత్వంలో దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని కెటిఆర్ అన్నారు. అన్ని రంగాల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని రాబోయే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి వినయ్‌భాస్కర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓరుగల్లు ప్రజలకు మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు, రానున్న ఎన్నికల్లో సత్య ప్రచారాలు చేయడానికి బిజెపి కాంగ్రెస్ నాయకులు వస్తున్నారని, ఎస్ఎస్సీ పేపర్ లీకేజీ చేసిన ఘనుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నెత్తురు పారాలని ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నారన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరంగల్‌లో 2వేల పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరలో అందుబాటులో రానున్నదన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం 150 కోట్లు ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వమన్నారు. కోచ్ ఫ్యాక్టరీ కాజీపేట బదులు గుజరాత్‌కు తరలించావన్నారు. మంచినీళ్ల కోసం 645 కోట్లు కేటాయించామని కెటిఆర్ అన్నారు వరంగల్ అభివృద్ధి కోసం ఏమి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. జన్‌ధన్ ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం వెయ్యలేదన్నారు. రానున్న ఎన్నికల్లో వినయ్‌భాస్కర్‌కు టికెట్ ఖరారు.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.

తెలంగాణ రాష్ట్రం మతం కులం పేరిట మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. కరోన వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని అయినా రైతులకు, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకున్న ఘనత కేవలం తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 58, 59వ జీవో ద్వారా పేదల పట్టాలు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ అన్నారు.

# 8న రానున్న ప్రియాంక

≫న్నారు. తక్షణమే ఈ జిఓను రద్దు చేయాల న్నారు. తెలంగాణలోని 20లక్షల విద్యార్థులకు, 30 లక్షల నిరుద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. 8వ జరిగే యువ సంఘర్షణ సభకు తరలిరావాలన్నారు. రైతు డిక్లరేషన్‌లా సరూర్‌నగర్ సభలో యూత్‌డిక్లరేషన్‌ను ప్రియాంకగాంధీ ప్రకటి స్తారన్నారు. బిజెపి నేతలు లక్ష్మణ్, కిషన్‌రెడ్డి వస్తే హనుమాన్ చాలీసా చదువుకుందామన్నారు. బిజెపి నేతలు ఎంఐఎంతో కలిసిపోయారన్నారు. హనుమాన్ చాలీసా చదువుకోవాల్సింది కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ అన్నారు. 40శాతం కమిషన్ల దృష్టి మరల్చేందుకు బిజెపి ఇలాంటి నినాదాలు ఇస్తుందన్నారు. కెసిఆర్ సచివాలయాన్ని ప్రైవేటు ఎస్టేట్ అనుకుంటున్నార న్నారు. త్వరలోనే ఆయన భ్రమలు తొలగిపోతా యన్నారు. బంగళాలు మారినంత మాత్రన వంకరబుద్ధి మారదన్నారు.



శుక్రవారం మదురైలో చిత్తిరై వేడుకల్లో భాగంగా స్వర్ణ అశ్వం వైగైనదిలో జలప్రవేశం చేస్తున్న దృశ్యం

# ఉపసంహారణ

≫నామాను ఉపసంహ రించుకుంటున్నానన్నారు. పార్టీ కార్యకర్తల సెంటిమెంట్‌ను తాను కాదనలేనన్నారు. ఎన్నోయేళ్లుగా వాళ్లతనతో ఉంటున్నారంటూ పవార్ ఒకింత భావోద్వేగంతో మాట్లాడారు. తనరాజీనామా అనంతరం కొన్ని పుకార్లు ప్రచారమయ్యాయని, వాటిలో నిజం లేదని పవార్ అన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు కొందరు బిజెపిలో చేరుతున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదని పవార్ అన్నారు. మంగళవారం తన ఆత్మ కథ రెండోభాగం పుస్తకం విడుదల సందర్భంగా ఎన్‌సిపి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు శరద్‌పవార్ ప్రకటించారు. ఆయన ప్రకటన పట్ల ఆ పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.

రాజీనామాను ఉపసంహరించుకోవాలని వారంతా డిమాండ్ చేశారు. పవార్ రాజీనామా అంశంపై పరిశీలనకు ఆ పార్టీ ముఖ్య నేతలు 18మందితో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. శుక్రవారం సమావేశ మైన ఆకమిటీ పవార్ రాజీనామాను అంగీకరించ బోమని స్పష్టం చేసింది. ప్రఫుల్ పటేల్ కన్వీనర్‌గా ఉన్న ఆ కమిటీలో పవార్ కుమార్తె సుప్రియాసూలే, ఆయన సోదరుని కుమారుడు అజిత్‌పవార్, ఛగన్‌భుజ్‌బల్, తదితరులు సభ్యులుగా ఉన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో

# మరో ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచ లనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషనర్ (టిఎస్ పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరో ఇద్దరిని ఈ కేసును విచారిస్తున్న సి ట్ అరెస్టు చేసింది. ఈ కేసుకు సంబంధించి తాజాగా వెలుగు చూసిన వివరాల ఆధారంగా డాక్యా నాయక్ నుంచి ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని భగవంత్ కుమార్ అనే వ్యక్తి తన తమ్ముడు రవికుమార్ కోసం 1.75 లక్షల రూపాయలు చెల్లించి కొనుగోలు చేసినట్లు తేలింది. డాక్యా నాయక్ రెండు లక్షల రూపాయలు డిమాండ్ చేయగా భ గవంత్ కుమార్ మాత్రం 1.75 లక్షల రూపాయలు ఇచ్చినట్లు సిట్ విచారణలో తేలింది. ఈ డబ్బులను భగవంత్ కుమార్ డాక్యా నాయక్‌కు ఫోన్ ద్వారా బ్యాంకు ఖా తాలో వేసినట్లు తాజాగా తేలింది. దీంతో భగవంత్ కుమార్‌తో పాటు అతని తమ్ముడు రవికుమార్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. దీంతో ఈకేసులో అరెస్టయిన వారి సంఖ్య 21కు చేరింది. ఈ కేసులో ఇప్పటి వరకు 19 మందిని అరెస్టు చేయడం తెలిసిందే. అరెస్టయిన వారిలో ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రాలు కొనుగోలు చేసిన వారే అధికంగా వుండడం గ మనార్హం.

మరోవైపు ఈస్కాంలో 33.40 లక్షల రూపాయలు నిందితులకు అందినట్లు సిట్ తేల్చింది. ఇందులో కొందరు నేరుగా నగదును తీసుకోగా ఇంకొందరు తమ బ్యాంకు ఖాతాల్లోకి వేయించుకున్నారని తేలింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రవీణ్‌కు 16 లక్షల రూపాయలు అంద గా ప్రవీణ్ కుమార్ ద్వారా రేణుక భర్త డాక్యా నాయక్‌కు పది లక్షల అందాయి. ఇదే సమయంలో ప్రవీణ్ నుంచి ఏఈ పరీక్ష ప్రశ్నాపత్రం పొందిన డాక్యా నాయక్ రాజే శ్వర్ అనేవ్యక్తితో కలిసి మరో ఐదుగురికి విక్రయించి 27.40 లక్షల రూపాయలు సంపాదించినట్లు తేలింది. ఈ డబ్బుల నుంచి డాక్యా నాయక్, రాజే శ్వర్‌లు 17.40 లక్షలు, ప్రవీణ్ పది లక్షలుపంచుకు న్నారు. కాగా ప్రవీణ్ డివిజనల్ అకౌంట్స్ఆఫీసర్ ప్రశ్నాపత్రాన్ని ఖమ్మంకు చెందిన దంపతులకు అమ్మడం ద్వారా మరో ఆరు లక్షలుసంపాదించాడు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:05/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 987275
2nd Prize Rs.7000/- 81262
3rd Prize Rs.3500/-
04655 07299 23719 36848 37834
40406 42294 45670 46601 61507
4th Prize Rs.200/-
0324 1486 1514 4098 4509 4513 5302
6599 8241 8750
5th Prize Rs.100/-
1407 1897 2408 2930 2961 4965 5660
5934 7713 9003
6th Prize Rs.50/-
0149 1707 3456 5352 6638 8532 9526
0166 1729 3773 5383 6706 8655 9554
0660 1751 3925 5513 6738 8725 9555
0726 1894 3964 5643 6752 8758 9637
0804 2014 3983 5832 7099 9099 9653
0808 2031 4385 5884 7300 9116 9658
0899 2101 4408 6023 7341 9122 9778
1095 2359 4414 6033 7665 9155 9940
1186 2509 4439 6194 7939 9325 9967
1345 2584 4788 6258 7984 9359 9989
1470 2615 4887 6301 8107 9370
1512 2884 4983 6363 8228 9406
1518 2972 5255 6364 8256 9465
1566 3330 5274 6397 8328 9489
1650 3377 5306 6524 8510 9519

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 136523
2nd Prize Rs.7000/- 33993
3rd Prize Rs.3500/-
05948 07060 13464 25557 31959
47837 65203 87285 91550 97750
4th Prize Rs.200/-
1808 1835 1940 2058 3296 3576 6278
7052 7710 7796
5th Prize Rs.100/-
0750 0804 1512 1531 2304 3456 4048
4128 9135 9610
6th Prize Rs.50/-
0352 1669 2963 4201 5897 7107 8519
0397 2092 3253 4215 6104 7168 8690
0435 2144 3391 4218 6257 7272 9162
0447 2284 3475 4266 6299 7412 9283
0513 2285 3483 4343 6417 7458 9343
0661 2386 3495 4466 6451 7509 9535
0919 2400 3529 4851 6582 7604 9644
0951 2467 3637 4906 6658 7798 9748
1007 2511 3741 4910 6697 7807 9785
1288 2644 3746 4914 6805 7809 9890
1332 2678 3804 5018 6808 7839
1401 2794 3849 5134 6832 8155
1526 2851 4027 5803 6833 8268
1542 2881 4043 5839 6908 8277
1645 2882 4157 5889 7007 8359

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:05/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 665251
2nd Prize Rs.7000/- 58791
3rd Prize Rs.3500/-
19339 25199 39113 40558 44551
54386 54590 57164 59808 61441
4th Prize Rs.200/-
0402 0594 2167 2189 2502 2684 4398
7197 9044 9221
5th Prize Rs.100/-
0180 0295 0709 1078 1307 1567 2092
2324 6222 7961
6th Prize Rs.50/-
0201 1560 2729 4571 5998 7617 8541
0231 1720 3071 4582 6137 7668 8799
0442 1782 3388 4604 6342 7696 8882
0509 1788 3480 4684 6408 7777 9076
0516 1841 3639 4889 6466 7963 9100
0783 1890 3708 5013 6530 8006 9370
0791 1906 3723 5021 6819 8023 9515
1094 1997 3767 5179 6870 8031 9668
1193 2158 3851 5206 6892 8061 9680
1297 2163 4012 5478 7079 8214 9951
1324 2346 4143 5480 7150 8241
1342 2441 4160 5484 7191 8253
1351 2481 4184 5777 7287 8259
1418 2583 4268 5857 7428 8344
1473 2611 4492 5990 7455 8531

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 783949
2nd Prize Rs.7000/- 99545
3rd Prize Rs.3500/-
03437 09677 11564 14986 26066
44904 48186 51571 59829 87200
4th Prize Rs.200/-
1408 2267 3351 3477 3922 4897 6830
8485 8696 9265
5th Prize Rs.100/-
0212 1439 1466 2848 4003 5850 6032
7748 8540 9427
6th Prize Rs.50/-
0367 1596 2780 4358 6040 7958 9081
0415 1603 2788 4518 6254 8029 9392
0543 1748 2837 4567 6602 8162 9441
0761 1752 2916 4739 6685 8403 9589
0769 1827 2962 4772 6789 8481 9614
0916 1961 3045 5078 6861 8529 9680
0931 1990 3106 5104 6900 8539 9704
1044 2070 3180 5164 6913 8603 9847
1083 2138 3388 5292 7118 8678 9906
1102 2159 3640 5393 7223 8701 9940
1144 2168 3828 5403 7324 8770
1162 2384 3834 5634 7407 8784
1178 2557 3907 5839 7620 8840
1270 2655 4031 5984 7865 8888
1310 2773 4127 5986 7868 8964

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:05/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 542964
2nd Prize Rs.7000/- 74921
3rd Prize Rs.3500/-
19105 47067 52672 58656 62254
78125 82009 83667 89077 93410
4th Prize Rs.200/-
0719 2737 2887 3519 5426 6181 7044
7624 8023 9816
5th Prize Rs.100/-
1561 1720 2115 5097 6133 7272 7929
8434 8968 9364
6th Prize Rs.50/-
0148 1477 3634 5366 6314 7642 8879
0158 1594 3682 5406 6430 7660 9058
0262 1655 3829 5611 6551 7718 9098
0317 1965 4082 5612 6701 7840 9304
0597 2053 4213 5629 6742 7883 9362
0656 2082 4344 5802 6761 7971 9438
0744 2246 4407 5816 6812 8010 9525
0785 2593 4498 5820 6863 8028 9858
0887 2690 4512 5887 7095 8152 9910
0899 2879 5065 5913 7266 8420 9984
0906 3273 5073 6050 7317 8604
1281 3328 5153 6053 7330 8639
1338 3392 5167 6070 7483 8644
1344 3489 5183 6088 7555 8684
1457 3516 5313 6135 7568 8822

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 257486
2nd Prize Rs.7000/- 92056
3rd Prize Rs.3500/-
10132 18457 26775 30126 36930
42270 46364 76308 88069 89361
4th Prize Rs.200/-
0218 0565 1276 1403 2842 3162 6515
8316 8858 9817
5th Prize Rs.100/-
1015 3417 3530 5721 6205 6233 7023
9540 9628 9905
6th Prize Rs.50/-
0008 1622 2931 4303 6190 7590 8934
0016 1717 3071 4304 6417 7707 8990
0055 1787 3083 4341 6456 7931 9095
0131 1790 3121 4578 6762 7991 9124
0447 1804 3270 4698 6782 8041 9390
0619 2160 3271 4785 6845 8210 9481
0788 2177 3326 4822 6925 8393 9732
0867 2253 3562 4837 6951 8435 9789
0885 2295 3727 4875 7118 8444 9947
1050 2332 3784 5340 7256 8456 9994
1096 2514 3844 5373 7306 8502
1101 2561 3858 5406 7446 8643
1215 2567 3968 5614 7502 8663
1232 2744 4082 5898 7505 8835
1553 2748 4286 6063 7522 8856

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:05/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 815831
2nd Prize Rs.7000/- 60063
3rd Prize Rs.3500/-
08875 34699 39019 41259 42284
56071 71569 80544 85483 88429
4th Prize Rs.200/-
1009 1537 1806 3544 4217 6684 6864
8690 8820 9367
5th Prize Rs.100/-
0137 0190 1768 3597 5176 5182 5508
5551 6041 7633
6th Prize Rs.50/-
0083 1063 2838 4493 5961 7321 8683
0129 1156 3008 4558 5994 7347 8892
0296 1234 3175 4591 6018 7551 9123
0309 1256 3224 4931 6040 7639 9252
0339 1367 3301 5067 6073 7679 9517
0397 1407 3354 5165 6139 7724 9621
0455 1450 3407 5178 6174 7829 9639
0493 1469 3439 5304 6253 7952 9723
0530 1555 3540 5323 6470 7968 9892
0533 1698 3643 5615 6602 8005 9997
0620 1797 3713 5627 6737 8033
0668 1906 3995 5725 6865 8149
0698 2018 4006 5750 6959 8258
0706 2037 4134 5816 7001 8414
0772 2234 4354 5889 7302 8614

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 591985
2nd Prize Rs.7000/- 27283
3rd Prize Rs.3500/-
02808 05192 15715 18903 22242
22344 24994 62339 73973 92337
4th Prize Rs.200/-
2463 2873 5015 5549 7785 7895 8174
8293 8757 9556
5th Prize Rs.100/-
0351 1658 2624 3628 5808 6175 6909
7275 8510 9911
6th Prize Rs.50/-
0426 1257 2957 4626 5541 7081 9463
0495 1339 3105 4627 5610 7137 9491
0520 1568 3132 4635 5683 7217 9617
0910 1598 3166 4654 5730 7314 9673
0919 1609 3362 4845 5822 7400 9683
0981 1674 3671 4890 5907 7643 9694
1055 1859 3748 4936 5954 7872 9714
1093 1912 3832 5058 6268 8187 9718
1104 2020 4029 5068 6330 8247 9761
1123 2220 4082 5094 6404 8399 9893
1174 2286 4090 5141 6406 8732
1205 2376 4164 5325 6409 8847
1206 2442 4381 5337 6710 9345
1242 2450 4573 5379 6827 9425
1248 2815 4598 5499 6953 9426

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:05/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 934642
2nd Prize Rs.7000/- 55124
3rd Prize Rs.3500/-
18286 36537 51459 51626 69410
77046 79072 93057 96692 99455
4th Prize Rs.200/-
0973 1532 2656 5898 6042 6768 8585
8913 9242 9584
5th Prize Rs.100/-
0073 5138 5876 6200 7059 8462 8494
8509 9295 9703
6th Prize Rs.50/-
0035 1315 2673 4098 6143 7813 9183
0312 1406 2735 4154 6152 7916 9219
0420 1470 2838 4290 6384 8080 9389
0467 1488 2894 4336 6587 8093 9515
0480 1539 2977 4384 6807 8185 9539
0519 1679 3054 4590 6967 8210 9555
0666 1898 3076 5017 7074 8419 9562
0857 2013 3185 5125 7196 8586 9622
0870 2076 3368 5201 7198 8686 9799
0981 2459 3457 5204 7249 8769 9971
1079 2472 3462 5248 7575 8875
1092 2474 3632 5546 7698 8974
1150 2493 3795 5667 7748 9089
1226 2524 3845 5806 7764 9115
1259 2625 4082 6045 7769 9151

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 853692
2nd Prize Rs.7000/- 73332
3rd Prize Rs.3500/-
02085 12732 35804 37861 66079
86488 88662 90315 91904 99277
4th Prize Rs.200/-
1068 1460 1732 5080 5802 8205 8736
9063 9438 9641
5th Prize Rs.100/-
0041 0918 1402 1484 2503 3986 4029
7528 7607 9563
6th Prize Rs.50/-
0025 1370 2961 5003 5919 7948 9069
0101 1377 3118 5098 5941 8073 9107
0153 1534 3243 5124 6324 8083 9162
0223 1667 3265 5248 6447 8202 9319
0250 1712 3687 5276 6554 8286 9557
0269 1829 3731 5478 6583 8312 9691
0346 2007 3796 5531 6614 8531 9837
0355 2305 3797 5690 6801 8591 9922
0417 2338 3818 5703 7160 8614 9974
0503 2414 3965 5807 7530 8619 9991
0649 2523 4133 5817 7606 8678
0924 2656 4168 5848 7619 8739
1014 2711 4186 5859 7660 8794
1260 2780 4648 5861 7715 8802
1346 2853 4970 5891 7767 8853

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:05/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 625345
2nd Prize Rs.7000/- 58100
3rd Prize Rs.3500/-
14300 25824 36125 36741 47243
58539 69730 71971 82336 82906
4th Prize Rs.200/-
0846 1730 5611 6270 6347 6857 7139
8309 8419 9113
5th Prize Rs.100/-
0196 0528 0986 2244 2933 5059 5098
5134 6642 7816
6th Prize Rs.50/-
0111 1827 2842 3682 5385 6813 8952
0138 1862 2888 3918 5435 7181 9201
0260 1926 2930 3986 5934 7344 9214
0299 2094 3021 4013 6064 7347 9474
0521 2227 3057 4373 6082 7351 9513
0585 2248 3108 4387 6208 7361 9574
0885 2317 3143 4523 6261 7375 9585
0918 2330 3200 4548 6301 7602 9649
0954 2377 3291 4574 6326 7652 9904
0998 2418 3330 4623 6440 7775 9932
1161 2427 3358 4658 6495 7837
1220 2431 3388 4663 6537 8153
1398 2568 3460 4735 6570 8191
1616 2610 3489 4791 6704 8397
1741 2658 3670 5280 6786 8819

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 357252
2nd Prize Rs.7000/- 68135
3rd Prize Rs.3500/-
13122 13796 35840 46345 46841
57594 68468 79422 81316 92167
4th Prize Rs.200/-
2056 2762 2784 4009 4157 4199 6924
7493 9011 9968
5th Prize Rs.100/-
0276 0856 1180 2187 3545 6267 7515
7802 8786 9462
6th Prize Rs.50/-
0063 1179 2105 3296 5714 7301 9101
0118 1214 2264 3593 5777 7396 9268
0153 1257 2308 3678 6020 7405 9366
0168 1427 2413 3695 6036 7440 9387
0233 1537 2577 3837 6091 7665 9451
0268 1543 2666 4179 6337 7948 9468
0392 1591 2917 4307 6400 7995 9586
0481 1607 2923 4474 6574 8239 9740
0533 1609 2959 4602 6656 8249 9829
0833 1616 3056 4646 6916 8362 9838
0929 1629 3168 4879 6940 8367
0946 1729 3175 5103 7036 8375
1032 1882 3177 5316 7176 8686
1063 2069 3211 5467 7277 8746
1155 2073 3218 5525 7285 9073

# విత్తన దరువు

≫ ప్యాకెట్లు అవసరం అవుతాయి. మరోపక్క రాష్ట్ర సర్కారు వచ్చే వానాకాలం సీజనులోనూ విత్తనాలపై సబ్సిడీ ఇవ్వకుండా చేతులెత్తేసింది. గత మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలపై సబ్సిడీని ఎత్తేసింది. వరి, జొన్న తదితర ఆహార ధాన్యాలు, కంది, పెసర, మినుము తదితర పప్పు ధాన్యాలు, వేరుశెనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, సోయా వంటి నూనెగింజల విత్తనాలపై 2019 సంవత్సరం వరకూ రైతులకు 33 శాతం సబ్సిడీ ఇచ్చేది. అయితే తదుపరి 2020 నుండి విత్తనాలన్నింటిపైనా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని ఎత్తివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలోని అన్ని పంటల విత్తనాలకూ సబ్సిడీలు అమలు చేయకపోవడంతో రైతులపై పెట్టుబడి భారం భారీగా పెరిగింది. వచ్చే వానాకాలం సీజనులో పంట పొలాలను సారవంతం చేసేందుకు రైతులు వేసే పచ్చి రొట్టకు సంబంధించి జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలకు కేంద్ర ప్రభుత్వం 65 శాతం సబ్సిడీని అమలు చేస్తోంది. ఇదే పచ్చిరొట్ట విత్తనాలను వానాకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా చేసేందుకు 76.66 కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు ఇటీవలే తెలంగాణ వ్యవసాయ శాఖ ప్రకటించింది. మిగిలిన విత్తనాలకు సబ్సిడీ లేకపోవడంతో వివిధ పంటల విత్తనాల ధరలు ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తాయని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# మంటల్లో మణిపూర్

≫ చెందినవారు. ఎస్‌టి హోదా కోసం డిమాండ్ చేస్తున్న మైతై వర్గానికి వ్యతిరేకంగా మణిపూర్‌లోని గిరిజన సంఘాలు బుధవారం నుంచి ఆందోళనలు చేపట్టాయి. పర్వత ప్రాంతంలోని 10 జిల్లాల్లో గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి. దాంతో, మైతై వర్గానికీ, గిరిజనులకూ మధ్య పలు చోట్ల ఘర్షణలు తలెత్తాయి. ప్రార్థనాస్థలాలు, వాహనాలు, దుకాణాలు అగ్నికి ఆహూత య్యాయి. ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఘర్షణలను కట్టడి చేయడం కోసం సైనిక బలగాలను రంగంలోకి దించారు. పలుచోట్ల కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేశారు. ఆ రాష్ట్ర జనాభాలో మైతై వర్గానికి చెందినవారు 53 శాతం వరకూ ఉండగా, ఇప్పటికే ఎస్‌టి హోదా పొందిన వర్గాలు 40 శాతం వరకూ ఉన్నారు. దాంతో, మణిపూర్ సమాజం నిట్టనిలువునా చీలిపోయిన పరిస్థితి. ఈ హింసా త్మక ఘర్షణల్లో ఇప్పటికే పలువురు మరణించినట్లు తెలుస్తోంది. అయితే, మరణాల సంఖ్య ఎంత అనేది ఇంకా వెల్లడి కాలేదు.

**రాష్ట్రపతి పాలనకు కాంగ్రెస్, ఆర్‌జెడి డిమాండ్**

మణిపూర్‌లో శాంతి, భద్రతలను కాపాడటంలో అటు రాష్ట్రంలోనూ..ఇటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు విఫలమయ్యాయని కాంగ్రెస్ విమర్శించింది. ప్రధాని మోడీ కర్నాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనే బదులు మణిపూర్‌పై దృష్టి సారించాలని కాంగ్రెస్ సూచించింది. హింసను అదుపు చేయడంలో విఫలమైనందుకు హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా ష్రినాటే ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

మరోవైపు మణిపూర్ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆర్‌జెడి రాజ్యసభ సభ్యుడు మనోజ్‌ఝా..రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు లేఖ రాశారు. అక్కడ పరిస్థితి హింసాత్మకంగా మారినందున రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పలు జాతులతో కూడిన మణిపూర్‌లో నెలకొన్న సమస్యలు సంక్లిష్టమైనవని, వలస పాలనా కాలం నుంచే ఆ ప్రాంతంలో జాతుల మధ్య సమస్యలున్నాయని ఆయన లేఖలో గుర్తు చేశారు. తమకు ఎస్‌టి హోదా కల్పించాలన్న మైతై వర్గానికీ, ఇప్పటికే ఎస్‌టి హోదా పొందిన ఇతర వర్గాలకు మధ్య వివాదం ఇప్పటిది కాదని ఆయన లేఖలో పేర్కొన్నారు. మైతై వర్గానికి ఎస్‌టి హోదా కల్పించే అంశాన్ని.. ఎస్‌టి హోదా పొందిన వర్గాలు గతంలోనే గట్టిగా వ్యతిరేకించాయని ఆయన తెలిపారు.

# లొంగిపోయిన గంగిరెడ్డి

≫అయితే ఈ కేసు విచారణ సుప్రీం కోర్టు ఆదేశానుసారం హైదరాబాద్ సిబిఐకి బదలాయించిన తరువాత గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలని ఇక్కడి సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు గత నెల 27వ తేదీన గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయడంతో పాటు మే నెల ఐదవ తేదీలోగా గంగిరెడ్డి కోర్టులో లొంగిపోవాలని ఆదేశించింది. దీని తరువాత గంగిరెడ్డి ఒకటి రెండు రోజుల్లోనే లొంగిపోతాడని సిబిఐ అధికారులు భావించారు. అయితే గంగిరెడ్డి మాత్రం కోర్టు గడువు ఇచ్చిన తేదీన శుక్రవారం నాడు లొంగిపోయాడు. అనంతరం ఈ కేసును విచారించిన కోర్టు గంగిరెడ్డికి జూన్ రెండవ తేదీ వరకు రిమాండు విధించగా దీని తరువాత భద్రత మధ్య అతన్ని నేరుగా చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇంతకు ముందు సిబిఐ అధికారులు గంగిరెడ్డిని 72 సార్లు విచారించడం గమనార్హం.

**గంగిరెడ్డిని కస్టడీకి కోరిన సిబిఐ**

ఇదిలావుండగా వివేకా హత్య కేసును విచారిస్తున్న హైదరాబాద్ సిబిఐ ఈ కేసులో గంగిరెడ్డిని మరింతగా విచారించేందుకు అతన్ని కస్టడీలోకి ఇవ్వాలని సిబిఐ అధికారులు కోర్టును కోరారు. వివేకానంద రెడ్డిని హత్య చేస్తే నాలుగు కోట్ల రూపాయలు ఇస్తామని దస్తగిరికి గంగిరెడ్డి చెప్పినట్లుగా సిబిఐ విచారణలో తేలింది. ఈ నాలుగు కోట్ల రూపాయల వ్యవహారం వెనుక కడప ఎంపి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిల హస్తం వుందని సిబిఐ అధికారులు భావిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెలికితీసేందుకు గంగిరెడ్డిని వారం పది రోజుల పాటు కస్డడీలోకి తీసుకుని విచారించాలని సిబిఐ అధికారులు భావిస్తున్నారు. దీనిపై నాంపల్లి సిబిఐ కోర్టు ఇంకా ఎటువంటి నిర్ణయం వెలువరించలేదు.

## వారం - వర్జ్యం

**6-5-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి

పాడ్యమి రా.09-50; విశాఖ 09-31

వర్జ్యం రా.01-27 ల 03-01

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** శారీరక, మానసిక ఒత్తిడి ఉంటుంది. గృహ సౌఖ్యం.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుపుతారు.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకోని ధన లాభం.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**కన్య:** గృహ రుణాలు తీరుస్తారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**తుల:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** మొండి బకాయిలు వసూలు. చిరు వ్యాపారులకు ఆర్థిక లాభం.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. అనుకున్న పనులు పూర్తి కాకపోవచ్చు.

**కుంభం:** కొత్త విషయాలు తెలుసుకుం టారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** ఇష్టమైన పనులు పూర్తి. వివాదాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

బిసి గురుకులాల్లో 6, 7, 8 తరగతుల్లో

## మిగిలిన సీట్లకు 10న పరీక్ష

5175 సీట్లకు 69,147 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీసీ గురుకుల స్కూళ్లలోని 6, 7, 8 తరగతుల్లో మిగిలిన సీట్ల ఈ నెల 10న ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను ఈ నెల 10న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 295 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 6, 7, 8 తరగతుల్లో 5175 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 69,147 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. 6వ తరగతిలో 1976 సీట్లు ఉండగా.. వాటి కోసం 28,587 మంది.. 7వ తరగతిలో 1567 సీట్ల కోసం 21,278 మంది.. 8వ తరగతిలో 1632 సీట్లకు గాను 19,282 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు మల్లయ్య భట్టు తెలిపారు. పరీక్షా కేంద్రానికి అరగంట ముందుగానే చేరుకుని ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షను రాయాలని సూచించారు.

## జులై 3 నుంచి అంబేద్కర్ ఓపెన్‌వర్సిటీ పిజి పరీక్షలు

**జూన్ 2 వరకు పరీక్ష ఫీజు చెల్లింపునకు తుది గడువు**

**2 రోజుల ముందు హాల్ టికెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం**

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సంబంధించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్(పీజీ) పరీక్షలను జులై 3 నుంచి నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి(సీవోఈ) డాక్టర్ పి వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీతోపాటు డిప్లమా, సర్టిఫికెట్ కోర్సుల పరీక్షలను కూడా జులై 3 నుంచే ప్రారంభించనున్నట్లు తెలిపారు. పీజీ మొదటి సంవత్సరం పరీక్షలను జులై 10 నుంచి ప్రారంభమవుతాయని సీవోఈ ప్రకటనలో స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వర్సిటీ వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకోవాలి. అనంతరం ఫీజును టీఎస్, ఏపీ ఆన్‌లైన్ సంటర్ల ద్వారా లేదా డెబిట్, న్రకెడిట్ కార్డు ద్వారా మాత్రమే పరీక్ష ఫీజును చెల్లించాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు జూన్ 2 తుది గడువుగా పేర్కొన్నారు. పరీక్షల ప్రారంభానికి రెండు రోజుల ముందు నుంచి వర్సిటీ అధికారిక వెబ్‌సైట్ నుంచి విద్యార్థులు తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సీవోఈ తెలిపారు. ఇతర వివరాల కోసం యూనివర్సిటీ కాల్ సెంటర్ 18005990101 లేదా హెల్ప్ డెస్క్ 7382929570 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## సెర్ప్ క్లస్టర్ కార్యకర్తలను విధుల్లోకి తీసుకోవాలి

సిఎం కెసిఆర్‌కు సిపిఐ నేత కూనంనేని లేఖ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** సెర్ప్‌లో పల్లె ప్రగతి సుస్థిర వ్యవసాయ జీవనోపాధులు క్లస్టర్‌లో పనిచేసిన కార్యకర్తలను విధుల్లోకి తీసుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు శుక్రవారం లేఖ రాశారు. తెలంగాణ పల్లె ప్రగతి సుస్థిర వ్యవసాయ జీవనోపాధుల క్లస్టర్ సెర్ప్‌లో కార్యకర్తలుగా 656 మంది పనిచేశారని.. 2010లో ఒక సంవత్సరం పాటు వారికి రూ. 4000 వేతనం ఇచ్చి టెక్నికల్ అసిస్టెంట్ వర్క్ పనులు చేయించుకున్నారని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని గుర్తు చేశారు. 2013 నుంచి 2014 వరకు రూ. 6000 వేతనం వీరికి ఇచ్చారని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో 150 పైలెట్ మండలాలకు రెండున్నర లక్షల మంది చిన్న, సన్నకారు రైతులతో ప్రయోజనం చేకూరేవిధంగా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కార్యక్రమాల్లో 5649 మహిళా రైతు గ్రూపులను ఏర్పాటు చేయడంలో వీరి భాగస్వామ్యం కూడా ఉన్నదని కూనంనేని లేఖలో పేర్కొన్నారు. వారు చాలీ చాలనీ వేతనాలతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారని.. నిరుపేద వర్గాలకు చెందిన వారు, వారిని 2016 లో విధుల నుంచి తొలగించారని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని గుర్తు చేశారు. దీంతో ఆయా కుటుంబాలు వీధినపడ్డాయన్నారు. ఎంతో నైపుణ్యం సంపాదించిన జీవనోపాధుల క్లస్టర్ కార్యకర్తలను విధుల్లోకి తీసుకొని ఆయా కుటుంబాలను ఆదుకోవాలని సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

## లక్ష మందితో హిందూ ఏక్తాయాత్ర

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** లక్ష మందితో హిందూ ఏక్తా యాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ తెలిపారు. ఈనెల 14వ తేదిన కరీంనగర్‌లో హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తు న్నామని, ఈ కార్యక్రమానికి అసోమ్ సిఎం హిమంత బిశ్వశర్మ ముఖ్యఅతిథిగా హాజరు అవుతున్నా రన్నారు. హిమంతతో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ పాల్గొంటున్నారని తెలిపాలు, హిందూ ఏక్తా యాత్ర ద్వారా హిందూ సంఘటిత శక్తిని చాటుతామని బండి సంజయ్‌కుమార్ తెలిపారు. హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడే ప్రతి ఒక్కరూ ఈ యాత్రలో పాల్గొనాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.



# 'గౌరవెల్లి' మెట్ట ప్రాంతానికి 'కల్పవల్లి'

**హుస్నాబాద్‌కు మరో రూ. 25 కోట్ల హామీ ప్రకటించిన కెటిఆర్**

**మూడోసారి ముచ్చటగా సతీష్‌కు లక్ష మెజారిటీ తీసుకురావాలి: మంత్రి కెటిఆర్**



శుక్రవారం హుస్నాబాద్‌లో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి / హుస్నాబాద్, మే 5, పభాతవార్త :** రక్తపుటేరులు పారిన ఈ పోరుగడ్డపై నెత్రలు విడిచిన నేలలో జీవనం సాగించలేక దుర్భం మైన ఈ ధరణిలో జీవనం సాగించలేక కడుపు చేత పట్టుకుని ఇతర దేశాలకు వలసలు పోయిన ఇక్కడి ప్రజలు ఇపుడు తెలంగాణ సాధించి సాగు నీటి వనరులతోపాటు అభివృద్ధి పనులు చేపట్టిన నేప్యథంలో వలసలు వెళ్లిన యువత తిరిగి ఇక్కడికి గౌరవంగా గర్వంగా వాపస్ వస్తున్నారని మంత్రి కెటిఆర్ గర్వంగా చెబుతూ ఇక్కడ చేపట్టిన గౌరవెల్లి ప్రాజెక్టు లక్ష ఎకరాలను సాగునీటిని అందించేందుకు సిద్దమైందని గౌరవెల్లి ప్రాజెక్టును ఒక కల్పవల్లిగా అభవర్ణిస్తూ గర్వంగా ప్రసంగించారు. ఈ నేపథ్యంలో హుస్నాబాద్‌లో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి అంతా చేసింది తెలంగాణ సాధించాక ఒక్క కెసిఆర్ మాత్రమేనని మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఢంకా బజా యించి చెప్పారు. మొదటిసారి తెలంగాణతో పాటు దేశానికి జరిగిన ఎన్నికల్లో ఇటు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కెసిఆర్, దేశంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఒక్కసారే గద్దెనెక్కారని చెపుతూ ఇక్కడ తెలంగాణలో చేసిన అభవృద్ధి అటు దేశంలో జరిగిన అభివృద్ధిని దేశంలోని ప్రజలు గమనించాలని కెటిఆర్ అన్నారు. శుక్రవారం నాడు హుస్నాబాద్ పట్టణంలో చేసిన అభివృద్ధి పనులతో పాటు చేయాల్సిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనాడు అప్పటి కాంగ్రెస్ పార్టీ హయాంలోని ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను ఉద్దేశించి గ్యాస్ ధరలపై నిప్పులు చెరిగిన నరేంద్రమోదీ ఇపుడు తన ప్రభుత్వ హాయాంలో పెంచిన ధరలపై ఏం చెబుతారని కెటిఆర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో దేశంలో నల్లధనాన్ని తీసుకొచ్చి జన్ ధన్ ఖాతాలు తెరిచిన ప్రతీ ఒక్కరి ఖాతాలో రూ 15 లక్షలు వేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక తెల్లమొఖం వేసుకోవడంతోపాటు దేశాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించి పేద మధ్యతరగతి కుటుంబాలను రోడ్డునపడేస్తున్నారని, అలాగే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభ్రివృద్ధి పనుల విషయంలో ప్రగతి ఏపాటిదో ప్రజలు చూసారని గుర్తుచేశారు. దేశంలో పండిట్ నెహ్రు హాయాంలో చేసిన అభివృద్ధి శంఖుస్థాపన పనులను సైతం ఇక్కడి కాంగ్రెస్ పాలించినంతకాలం కేవలం కాలువల తవ్వుడానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. ఇలాంటి వారిని ఇక్కడి ప్రజలు అధికారం కట్టబెడితే వారు ఏం ఒరగబెడతారని ప్రశ్నించారు. ఇక తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మెట్టప్రాంతమైన హుస్నాబాద్ పరిధిలో గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మించి గోదావరి జలాలను తీసుకువచ్చి ఆడపడుచుల కాళ్ళుకడిగేందుకు భగీరథ ప్రయత్నం చేసిన కెసిఆర్‌కు రాబోయే రోజుల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టాలని విజ్ఞప్తి చేశారు. సముద్రమట్టానికి 80అడగుల ఎత్తులోని ప్రాంతమైన కాళేశ్వరం ప్రాజెక్టు నుండి లిఫ్టుద్వారా ఎంతో ఎత్తుకు నీటిని పంపింగ్ చేసి తీసుకురావడం పట్ల ప్రజలు నిజాలను తెలుసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ఇష్టారీతిన అవాకులు చెవాకులు పేలుతూ విమర్శలను గుప్పిస్తున్న ఇక్కడి బిజెపి, కాంగ్రెస్ పార్టీల తీరుపై నిప్పులు చెరిగారు. వారు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని సర్వనాషనం చేసి సిగ్గులేకుండా మల్లీ ఒక్క సారి అవకాశం ఇవ్వాలని అడుగుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. ఇక కరీంనగర్ ఎంపి బండి సంజయ్ విషయానికి వస్తే ఎప్పుడు ఏం మాట్లాడుతున్నాడో తెలియని పిచ్చోడని, అతను ఒక ఎంపీ అని చెప్పుకోవడానికి ఆ ప్రాంత ప్రజలు సిగ్గుపడుతున్నారన్నారు. రానున్నది ఎన్నికల సంవత్సరం అని బిజెపి, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు మరి కొంతమంది ప్రతిపక్షాలు ఎవరు తప్పుడు ఆరోపనలు చేసినా వారి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రల్లో ఉన్న పథకాలను వివరించాలని, ఒప్పుకోక వాదిస్తే నేరుగా వారిని ఆ రాష్ట్రలకు తీసుకెళ్లి చూపించాలన్నారు. అందుకు కావాల్సిన ఖర్చులు ఉంటే పెట్టుకోవవాలని లేకుంటే ఆ ఖర్చులు బరించేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేంద్రం కక్షసాధింపు చర్యలకు దిగుతోందన్నారు. దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయ పార్టీగా బిఆర్ఎస్ మాత్రమే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేతరెడ్డి, ఎమ్ఎల్‌సిలు ఎల్ రమణ, సుధాకర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహర్, జడ్పి వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి లకావత్ మానససుభాష్, కొక్కుల కీర్తి, జడ్పిటిసిలు భూక్య మంగశ్రీనివాస్‌తో హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్య, కౌన్సిలర్లు, ఆ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణలో పొత్తులపై బిఆర్ఎస్ చెక్!**

హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రజాఆశీర్వాదసభ ద్వార పొత్తులను ఆశిస్తున్న పార్టీలకు బిఆర్ఎస్ పార్టీ చెక్ పెట్టినట్లయింది. ఈ నేపథ్యంలో సమావేశంలో ప్రసంగించిన పార్టీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు వేదికపై శాసనసభ్యులు సతీష్‌కుమార్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మూడవసారి సతీష్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీ గెలిపించి దీవించాలని ప్రజలను అభ్యర్థించడం వెనక పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ మేరకు గత కొంతకాలంగా హుస్నాబాద్ స్థానంపై ప్రధానంగా వామపక్షపార్టీ అయిన సిపిఐ ఆశిస్తున్నట్లు సంకేతాలను ఇచ్చింది. ఈ దశలో శుక్రవారం నాడు బహిరంగసభలో వేదికపై నుండే సతీష్‌కుమారును అభ్యర్థిగా అనడంతో బిఆర్ఎస్ పార్టీ అంతర్గతంగా అతనినే శాసనసభ అభ్యర్థిగా ప్రకటించినట్లుగా భావించాల్సి వస్తోంది.

## రేపు నీట్-2023 యుజి పరీక్ష

రాష్ట్రం నుంచి 70వేల మంది వరకు దరఖాస్తు

24 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ -2023 కు సంబంధించిన పరీక్ష రేపు(ఆదివారం) దేశ వ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన అడ్మిట్ కార్డ్స్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఇప్పటికే అందుబాటులో ఉంచింది. దేశ వ్యాప్తంగా సుమారు 15 లక్షలకుపైగా విద్యార్థులు నీట్(యూజీ)-2023కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 7న(ఆదివారం) దేశ వ్యాప్తంగా నీట్ పరీక్ష జరగనుంది. పరీక్షను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎన్‌టీఏ పూర్తి చేసింది. దేశ వ్యాప్తంగా 499 నగరాలు, పట్టణాల్లో నీట్ పరీక్షను నిర్వహిస్తున్నారు. తెలుగుతోపాటు మొత్తం 13 ప్రాంతీయ భాషల్లో నీట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎంబీబీఎస్, బీడీఎస్‌తోపాటు వైద్య రంగానికి అనుబంధంగా ఉన్న మొత్తం 10 కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నీట్(యూజీ) పరీక్షను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

తెలంగాణ రాష్ట్రంలోనూ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్‌లో మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది 17 ప్రభుత్వ, 24 ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో అడ్మిషన్లకు అవకాశం ఉంది. నీట్ పరీక్ష ముగిసి ఫలితాలు వెలువడే సమయానికి మరికొన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతి వచ్చే అవకాశం ఉంటుందని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. గత ఏడాది రాష్ట్రంలో 61,207 మంది నీట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 59,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 35,148 మంది అర్హత సాధించారు.

## గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి

**జిఒ నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలి**

**పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లికి సిపిఎం తమ్మినేని లేఖ**

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వారికి జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకు తమ్మినేని శుక్రవారం లేఖ రాశారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 50వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు ఉన్నారని.. వారు పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, స్వీపర్లు, కారోబార్లు, బిల్‌కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేట్ తదితర కేటగిరీల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారిలో ఎక్కువ మంది దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు చెందిన పేదలే ఎక్కువ మంది ఉన్నారని మంత్రికి రాసిన లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 500 మందికి ఒక కార్మికుడిని నియమించి నెలకు ఒక్కో కార్మికుడికి నెలకు రూ. 8500 వేతనం చెల్లిస్తున్నారు. కానీ పెరిగిన జనాభా నేపథ్యంలో అదనంగా కార్మికులను నియమించుకున్నారని.. కానీ అద నంగా నియమించుకున్న కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో 500 మంది జనాభాతో నియమించిన కార్మికుల వేతనాలనే అందరూ పంచుకోవడంతో వారికి నెలకు రూ. 3500 నుంచి రూ. 4500 వరకు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 51 తీసుకొచ్చి వివిధ కేటగిరీలను రద్దుచేసి మల్టీపర్పస్ పనివిధానం తీసుకొచ్చి కార్మికులకు వేధింపులకు గురిచేస్తూ పనిలో నుంచి తొలగిస్తున్నారని ఆందళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిలో అర్హులను పర్మినెంట్ చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించి.. పీఆర్‌సీ నిర్ణయం ప్రకారం రూ. 19వేల వేతనం చెల్లించాలని లేఖలో కోరారు. పర్మినెంట్ చేసేలోపు జీవో నంబర్ 60 ప్రకారం రూ. 15600 పారిశుధ్య సిబ్బందికి,

అలాగే కారోబార్ మరియు బిల్‌కలెక్టర్లకు, ఇతర సిబ్బందికి రూ. 19,500, కంప్యూటర్ ఆపరేటర్స్, ఇతర టెక్నికల్ సిబ్బందికి రూ. 22,700 వేతనం చెల్లించేలా చూడాలని మంత్రికి రాసిన లేఖలో తమ్మినేని పేర్కొన్నారు.

## కెజిబివిల్లో పెరిగిన డైట్ ఛార్జీలు

గతం కంటే నెలకు రూ. 176 పెంపు

2023-24 విద్యాసంవత్సరం నుంచి అమలు

**ఉత్తర్వులు ఇచ్చిన పాఠశాల విద్య డైరక్టర్**

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీలను పెంచుతూ పాఠశాల విద్య నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్య డైరక్టర్ జారీ చేశారు. గతంలో ఉన్న వాటి కంటే నెలకు రూ. 176 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. పెరిగిన డైట్ ఛార్జీలను 2023-24 విద్యా సంవత్సరం నుంచే అమలు చేయనున్నట్టు ఉత్తర్వులో స్పష్టం చేశారు. మారిన మెనూను రాష్ట్రంలోని అన్ని కేజీబీవీల్లో అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారుల(డీఈవో)ను పాఠశాల విద్య డైరక్టర్ ఆదేశించారు. మారిన మెనూను అమలు చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటి వరకు ప్రతి విద్యార్థికి నెలకు రూ. 1049.546 గా ఉండగా.. దానిని కాస్త రూ. 1225కు పెంచుతున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. రోజు మార్చి రోజు గ్రుడ్డును ఇవ్వాలని.. వారంలో 4 సార్లు స్కిన్‌లెస్ చికెన్‌ను విద్యార్థులకు పెట్టాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి రోజూ మధ్యాహ్నం, రాత్రి భోజనంలో కందిపప్పును అందించాలని ఉత్తర్వులో స్పష్టం చేశారు.

## తగ్గిన వంట నూనెల ధరలు

వచ్చే వారం నుండి అమలు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** వంట నూనెల ధరలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు ఆయిల్ కంపెనీలు సైతం సుముఖత కనపరచడంతో వచ్చే వారం నుండి తగ్గించిన ధరలను అమలు చేయనున్నాయి. ధారా బ్రాండ్‌తో విక్రయిస్తున్న వంట నూనె ధరలను భారీగా తగ్గించినట్లు అదాని విల్మార్, మదర్ డెయిరీ తదితర కంపెనీలు ప్రకటించాయి. ఇదే విధంగా వివిధ వంట నూనెల కంపెనీలు వాటి ధరలను దగ్గిస్తూ నిర్ణయించాయి. తగ్గిన ధరల ప్రకారం సోయాబిన్ నూనె లీటరుకు 20 రూపాయలు, రైస్ బ్రాన్‌పై 20 రూపాయలు తగ్గించింది. అలాగే సన్ ఫ్లవర్ వంట నూనె లీటరుకు 5 రూపాయలు, వేరుశెనగ నూనెపై 15 రూపాయలు తగ్గించాయి. ఫార్చ్యూన్ బ్రాండ్ పేరతో వంట నూనెల అమ్మే అదానీ విల్మార్ కంపెనీ లీటరుకు 5 రూపాయలు, జెమిని ఎడిబుల్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లీటరుకు 10 రూపాయల చొప్పున ధరలు తగ్గించనున్నట్లు ప్రకటించాయి.

## గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత

భారీగా పోలీసుల మొహరింపు

దూసుకొచ్చిన భజరంగ్ దళ్ కార్యకర్తలు

రోడ్డుపైనే హనుమాన్ చాలీసా పారాయణం

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. భజరంగ్ దళ్ కార్యకర్తలు గాంధీభవన్ ముట్టడికి పిలుపునివ్వడం, గాంధీభవన్‌లో చొచ్చుకుని వచ్చేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్తత పరిస్థితలు నెలకొన్నాయి. దీంతో భారీగా పోలీసులు మోహరించారు. కర్నాటక ఎన్నికల మేనిఫెస్టోలో భజరంగ్‌దళ్‌ను నిషేదిస్తామని కాంగ్రెస్ ప్రకటించడంపై భజరంగ్‌దళ్ సభ్యులు భగ్గుమంటున్నారు. శుక్రవారం గాంధీభవన్ ముందు ఎదుట హనుమాన్ చాలీసా చదవాలని పిలుపునివ్వడంతో ఉత్కంఠ నెలకొంది. దీంతో ముందస్తుగా భారీ పోలీసులు మోహరించారు. గాంధీభవన్‌కు రెండువైపులా ఉన్న గేట్లను భారీకేడ్లను మూసివేశారు. మరోవైపు గాంధీభవన్‌లో శుక్రవారం వరుస సమావేశాలు నిర్వహించేందుకు రేవంత్‌రెడ్డి, మాణిక్‌రావ్ ఠాకూర్ కార్యాలయానికి వచ్చే సమయంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. బిజెపి రాష్ట్ర కార్యాలయం నుంచి గాంధీభవన్‌కు బయలుదేరిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి ఆఫీసు వద్ద ఉద్రిక్తత పరిస్థిత నెలకొంది. జై రాం రాం లక్ష్మణ్ జానకీ జై బోలో హనుమాన్‌కి అంటూ ఆందోళనకారులు నినదించారు. పోలీసులకు, బిజెపి కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు ఏర్పాటు చేసిన బారీ కేడ్లను తోసుకునే వెళ్లే క్రమంలో తోపులాట జరిగింది. ఇదే తరుణంలో పలువురు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మహిళా నేతలు కొందరు వచ్చి హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. ఈ క్రమంలోనే మరోసారి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు అరెస్టుచేసి వారిని అక్కడి నుంచి తరలించారు.

**జిల్లాల్లోనూ అదే పరిస్థితి**

కర్ణాటక ఎఫెక్ట్ రాష్ట్రంపై పడింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిసిసి కార్యాలయాల ముందు బిజెపి, బిజెవైఎం కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ పద్మానగర్‌లోని డిసిసి ఆఫీసు ఎదుట భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా సిరిసిల్లాలో కార్యాలయ ముట్టడిలో కాంగ్రెస్, బిజెపి కార్యాకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఇక జగిత్యాలలో జీవన్‌రెడ్డి ఇంటి ముందు బిజెపి నేతలు నిరసన తెలిపారు.

## హైదరాబాద్‌లో వేగంగా ఆపరేషన్ రోప్ అమలు

**● ఆక్రమణల తొలగింపు, అడ్డగోలుగా వాహనాలు నడిపేవారిపై కేసుల నమోదు**

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** జంట నగరాలలో ట్రాఫిక్ వ్యవస్థను చక్కదిద్దేందుకు అమలు చేస్తున్న ఆపరేషన్ రోప్‌ను మరింత వేగవంతం చేశారు. ఆపరేషన్ రోప్ అమలులో భాగంగా రోడ్లను ఆక్రమించిన వ్యాపారులపై కొరడా జుళిపిస్తున్న ట్రాఫిక్ పోలీసులు ఇదే సమయంలో అడ్డగోలుగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసు కోసాగారు. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ నెలాఖరు వరకు వేల సంఖ్యలో కేసులు నమోదు చేయడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన అనేక మంది వ్యాపారు లు, వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఈ ఏడాది సిగ్నళ్ల వద్ద స్టాప్‌లైన్ ఏరియాలో ఆగని వారిపై లక్షా 89 వేల 214 కేసులు నమోదు చేయగా ఏప్రిల్ ఒక్క నెలలోనే 45,710 కేసులు నమోదు చేశారు. ఫ్రీ లెఫ్ట్‌ను ఉల్లంఘించిన వాహనదారులపై ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 37,093 కేసులు నమోదు చేయగా ఏప్రిల్ ఒక్క నెలలోనే 9337 కేసులు నమోదు చేశారు. 39 (బి) సిపి చట్టం కింద ఈ ఏడాదిలో 22,153 కేసులు నమోదు చేయగా ఏప్రిల్ ఒక్క నెలలోనే 4774 కేసులు నమోదు చేశారు. 41 (1) సిపి చట్టం కింద ఈ ఏడాదిలో 60,556 కేసులు నమోదు చేయగా ఏప్రిల్ ఒక్క నెలలోనే 15,804 కేసులు న మోదు చేశారు. రోడ్లపై ఇష్టానుసారం వాహనాలు ఆపిన వారిపై చర్యలు తీసుకునేందుకు కొత్తగా అమల్లోకి తెచ్చిన వీల్ క్లాంప్ కేసులు ఈ ఏడాదిలో 21,228 నమోదు చేయగా ఏప్రిల్ ఒక్క నెలలోనే 5179 కేసులు నమోదు చేశారు. రోడ్ల ఆక్రమణలపై ఆయా ప్రాంతాలలోని వ్యాపారులపై ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 332 ఎఫ్ఐఆర్ లు నమోదు చేయగా ఏప్రిల్ నెల 42 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

**అడ్డగోలుగా వాహనాలు నడిపే వాహనదారులపై స్పెషల్ డ్రైవ్**

ఇక అడ్డగోలుగా వాహనాలు నడిపే వాహనదారుల భరతం పట్టేందుకు ఈ ఏడాదిలో ఇప్పటి వరకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తూ రెండు లక్షల 30 వేల 974 మంది వాహనదారులు దొరికిపోగా, ఏప్రిల్ ఒక్క నెలలోనే 63,508 మంది పట్టుబడ్డారు. వీరిపై కేసులు నమోదు చేశారు. ట్రిపుల్ రైడింగ్ కేసులు ఈ ఏడాదిలో 51,383 నమోదవగా ఏప్రిల్ నెలలో 13,431 కేసులు నమోదయ్యాయి. అడ్డగోలుగా వెళ్లినందుకు ఆర్టీసీ బస్సులపై ఈ ఏడాది 8587 కేసులు నమోదయ్యాయి. ఏప్రిల్ నెలలో 864 ఆర్టీసీ బస్సులపై కేసులు నమోదయ్యాయి. ఇదే సమయంలో అడ్డగోలుగా వాహనాలు నడిపిన భారీ వాహనాల పై ఈ ఏడాది 7841 కేసులు నమోదయ్యాయి. ఏప్రిల్ నెలలో 1908 కేసులు నమోదయ్యా యి. తప్పుడు నంబర్ ప్లేట్లు వాడిన వాహనదారులపై ఈ ఏడాది 42,273 కేసులు న మోద య్యాయి. ఏప్రిల్ నెలలో 12.125 కేసులు నమోదయ్యాయి. నంబర్ ప్లేట్లు లేకుండా వెళుతున్న వాహనాలపై ఈ ఏడాది 262 వాహనాలపై 112 కేసులు న మోదయ్యాయి. ఏప్రిల్ నెలలో 282 వాహనాలపై 18 కేసులు నమోదయ్యాయి. ఇక కార్లకు నిషిద్ధ బ్లాక్ ఫిలింలు వాడినందు కు ఈ ఏడాది 9199 కేసులు నమోద య్యాయి. ఏప్రిల్ నెలలో 1517 కేసులు నమోదయ్యాయి. ఇక ఇష్టానుసారం సైరన్‌లు మోగించిన వాహనాలపై ఈ ఏడాది 1600 కేసులు నమోదయ్యాయి. ఏప్రిల్ నెలలో 1019 కేసులు నమోదయ్యాయి.

**డ్రంకెన్ డ్రైవ్ దాడుల్లో దొరికిన 13,429 మంది వాహన దారులు.. మూడు కోట్ల రూపాయలకుపైగా జరిమానా**

ఇదిలావుండగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసుల డ్రంకన్ డ్రైవ్ దాడుల్లో ఈ ఏడాది 13,429 మంది పట్టుబడ్డారు. ఏప్రిల్ నెలలో 2687 మంది దొరికిపోయారు. ఇందులో ఇప్పటి వరకు 12,877 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేయగా 1317 మందికి శిక్షలు పడ్డాయి. ఈ సందర్భంగా మం దు బాబులకు ఆయా ప్రాంతాల కోర్టులు మూడు కోట్ల 21 లక్షల 39 వేల 060 రూపాయల జరిమానను విధించాయి. ఇదే సమయంలో 243 మంది వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్‌లను సస్పెండ్ చేశారు. మోటారు వాహనాల చట్టంలోని ఇతర సెక్షన్ల ఉల్లంఘన కింద 3195 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. కాగా ఆపరేషన్ రోప్ ప్రజల బాగుకోసమే నిర్వహిస్తున్నందున వాహనదారులతో పాటు ఆయా ప్రాంతాలకు చెందిన వారు సహకరించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బా బు కోరారు. వాహనదారులు నిబంధనలకు అనుగుణంగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు దూరంగా వుండాలని ఆయన సూచించారు.



జూన్‌లో సిఎం కెసిఆర్ చేతుల మీదుగా

# అమరవీరుల స్మారకం ప్రారంభం

నిర్మాణ పనులను పరిశీలించిన రోడ్డు,భవనాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 5:**ఈ ఏడాది జూన్ నెలలో సిఎం కెసిఆరన చేతుల మీదుగా తెలంగాణ అమరవీరుల స్మారక ప్రారంభోత్సవం కానుందని రాష్ట్ర రోడ్డు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వెల్లడించారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు హుస్సేన్‌సాగర్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం నిర్మాణ పనులను శుక్రవారం మంత్రి పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణమంతా కలియి తిరుగుతూ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రధాన ద్వారం, ల్యాండ్ స్కేప్ ఏరియా, పార్కింగ్ ఏరియా, తెలంగాణ తల్లి విగ్రహం, ఫౌంటేన్ ఏరియా,గ్రానైట్ ఫ్లోరింగ్,ఫోటో గ్యాలరీ, ఆడియో,విజువల్ రూ.లిఫ్టులు,ఎస్కలేటర్,కన్వెన్షన్ సెంటర్,పై అంతస్తులో రెస్టారెంట్, నిరంతరం జ్వలించే జ్యోతి ఆకృతి ఇలా అన్ని రకాల పనులను మంత్రి ప్రశాంత్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ ఆదేశానుసారం అధికారులకు,నిర్మాణ సంస్థకు పలు సూచనలు చేశారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలు ప్రతిబింబించేలా... ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా హైదరాబాద్ నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరాన ఈ నిర్మాణం చేపట్టాలని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఆరుదైన స్టెయిన్ స్టీల్‌తో అన్ని రకాల ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో,సకల హంగులతో స్మారకాన్ని నిర్మించామని తెలిపారు. ప్రపంచంలోనే అరుదైన స్టెయిన్‌లెస్ స్టీల్‌తో నిర్మించిన అతి పెద్ద కట్టడం ఇదేనని వివరించారు. ఈ నిర్మాణం పూర్తి అయి అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రపంచమే అబ్బురపడి చూస్తుందన్నారు. స్మారక ప్రాంగణానికి ఎవరు వచ్చినా అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకునే విధంగా ఈ నిర్మాణంలో ఏర్పాట్లు ఉండబోతున్నాయని తెలిపారు. ఇది పూర్తిగా యావత్ తెలంగాణ ప్రజల హృదయాలను హత్తుకునే కట్టడమని, ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పనిచేయాలని అధికారులకు, వర్క్ ఏజెన్సీని మంత్రి కోరారు. ల్యాండ్ స్కేప్ ఏరియాలో పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆహ్లాదకరమైన రంగు రంగుల పూల మొక్కలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మాణ ఫినిషింగ్ పనుల్లో వేగం పెంచాలని,పర్ట్ చార్ట్ ప్రకారం పనులు పూర్తి చేసి కెసిఆర్ విధించిన నిర్ణీత గడువులోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకు తగ్గట్టుగా మ్యాన్‌పవర్ పెంచాలని సూచించారు. మంత్రి వెంట ఆర్ అండ్ బి అధికారులు,కేపీసీ నిర్మాణ సంస్థమ ప్రతినిధులు, ఆర్కిటెక్ట్ తదితరులు ఉన్నారు.

## పాలిటెక్నిక్ లెక్చరర్ల నియామక పరీక్షల తేదీల్లో మార్పులు: టిఎస్‌పిఎస్సీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 5:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిఎస్‌పిఎస్సీ) మే నెలలో నిర్వహించనున్న పాలిటెక్నిక్ లెక్చరర్స్ నియామక పరీక్షల తేదీల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ నెల 13న జరగాల్సిన పాలిటెక్నిక్ లెక్చరర్స్ నియామక పరీక్షల తేదీల్లో మార్పులు చోటు చేసుకున్నాయి.మ ఈనెల 13న జరగాల్సిన పాలిటెక్నిక్ లెక్చరర్స్ నియామక పరీక్షలను సెప్టెంబర్ 4 నుంచి 8 వరకు రీషెడ్యూల్ చేసినట్లు కమిషన్ తెలిపింది.

సెప్టెంబర్ 9న ఇంటర్,సాంకేతిక విద్యాశాఖలో ఫిజికల్ డైరెక్టర్ల నియామకమ పరీక్ష జరుగుతుందని వివరించింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ 247 పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గతంలో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అలాగే ఈనెల 17న ఇంటర్ విద్య,సాంకేతిక విద్యా శాఖలో ఫిజికల్ డైరెక్టర్ల నియామక పరీక్ష జరగాల్సి ఉంది. ఈ పరీక్షను సెప్టెంబర్ 11వ తేదీకి రీషెడ్యూల్ చేసినట్లు టిఎస్‌పీఎస్సీ ప్రకటించింది.

## ఇరాక్‌లో తెలంగాణ వాసి మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 5:** ఇరాక్‌లో తెలంగాణ వాసి ఒకరు మృతి చెందాడు. మృతుడు సిరిసిల్ల జిల్లా తండళ్లపల్లి మండలం గోపాలరావు పల్లెకు చెందిన పర్స రాములు. అతను గుండెపోటు కారణంగా మృతి చెందారు. ఇరాక్ నుంచి అతన్ని మృతదేహాన్ని రప్పించేందుకుమ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రమారావు చొరవ తీసుకున్నారు. ఇరాక్‌లోని భారత రాయబార కార్యాలయానికి మంత్రి లేఖ రాశారు.



## ఆమ్రపాలి మాజీ సిఎండి బెయిల్ తిరస్కరణ

**న్యూఢిల్లీ, మే 5:** ఆమ్రపాలి గ్రూప్ నిధుల అవకతవకల కేసులో ఆ సంస్థ మాజీ సిఎండి అనిల్ కుమార్ శర్మ బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఇళ్ల కొనుగోలుదారులను మోసగించిన ఆయనపై తాము సానుభూతి చూపించలేమని జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఈ సందర్భంగా అనిల్ శర్మ బెయిల్ పిటిషన్‌పై కోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. మీరు వేల మందిని మోసగించారు. ఇది సాదాసీదా మోసం కాదు, మీరేం చేశారో ఈ కోర్టుకు బాగా తెలుసు. మీ నేరం చాలా తీవ్రమైనది. ఇళ్ల కొనుగోలుదారులు ఎంతోకాలం కష్టపడి సంపాదించుకున్న డబ్బును వారి జీవితకాల సేవింగ్స్‌ను దోచుకున్నారు. మీ వల్ల వేల మంది ఇబ్బందిపడుతున్నారు. వారి భవిష్యత్తును మీరు గందరగోళంలో పడేశారు. వారి సమస్యకు మేం పరిష్కారం కూడా కనుగొనలేకపోతున్నాం. సానుభూతి చూపించేందుకు మీరు ఏ విధంగానూ అర్హులు కాదు. మీరు జైల్లో ఉండడమే ఉత్తమం' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనిల్ బెయిల్ అభ్యర్థనపై దర్యాప్తు సంస్థలకు నోటీసులిచ్చేందుకు నిరాకరించిన కోర్టు అతడి పిటిషన్‌ను కొట్టేసింది. ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడా పరిధిలో ప్లాట్లు నిర్మించి ఇస్తామని ఆమ్రపాలి గ్రూప్ దాదాపు 42వేల మంది నుంచి డబ్బులు తీసుకుంది. ఎంతకీ ఇళ్లు కట్టించకపోవడంతో మోసపోయామని గ్రహించిన పలువురు కొనుగోలుదారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై గతంలో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కంపెనీ కార్యకలాపాలపై ఫోరెన్సిక్ తనిఖీ నిర్వమించాలని ఆదేశించింది. ఆ తనిఖీల్లో రూ.5,619 కోట్ల నిధులను కంపెనీ వివిధ అనుబంధ సంస్థల్లోకి దారి మళ్లించిందని ఫోరెన్సిక్ నివేదికలో తేలింది. ఈ నివేదిక ఆధారంగా అనిల్ శర్మతో పాటు కంపెనీకి చెందిన పలువురు డైరెక్టర్లను అరెస్టు చేశారు.

# పలు దేశాల్లో అరుదైన చంద్రగ్రహణం

● భారత్‌లో కనిపించని ఈ గ్రహణాన్ని 'పెనంబ్రల్ ఎక్లిప్స్'గా పేర్కొన్న శాస్త్రజ్ఞులు

**న్యూఢిల్లీ, మే 5:** భారతదేశంలో కనిపించకపోయినాశుక్రవారం సంభవించిన చంద్రగ్రహణానికి ప్రత్యేకత ఉంది. దీనికితోడు వైశాఖ పూర్ణిమ కూడా కావడంతో బుద్ధపూర్ణిమ రోజున ఏర్పడుతున్న ఈచంద్రగ్రహణం భారత్‌లో కనిపించదు కానీ ప్రపంచంలోని అనేక దేశాల్లో ఈగ్రహణం వీక్షించవచ్చని ఖగోళ శాస్త్రజ్ఞులు వెల్లడించారు.యూరోప్, ఆసియా, పసిఫిక్ మహాసుద్రం, అంటార్కిటికా, అట్లాండిక్, ఆస్ట్రేలియా, ఆఫ్రికాదేశాల్లోని చాలా ప్రాంతాల్లో వీక్షించవచ్చని ఖగోళ శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. హిందూ కేలండర్‌ప్రకారం భారత్‌లో మాత్రం ఈచంద్రగ్రహణం కనిపించదు. భారత కాలమానంప్రకారం రాత్రి 8ఉ.45 గంటలకు ప్రారంభం అయి ఆరవ తేదీ తెల్లవారురుఝాము 1.02 గంటలవరకూ కొనసాగుతుంది. అరుదైన చంద్రగ్రహనంగా భావిస్తున్నారు. మరో 19 ఏళ్లవరకూ ఇలాంటి చంద్రగ్రహణం మళ్లీ ఏర్పడదు. ఈ చంద్రగ్రహణాన్ని పెనంబ్రల్ చంద్రగ్రహణం అని చెపుతున్న ఖగోళ శాస్త్రజ్ఞులు మళ్లీ 2042లో మాత్రమే సంభవిస్తుందని వెల్లడించారు. భూమి, చంద్రుడు సూర్యడు ఒకే సరళ రేఖపై వచ్చిపుడు గ్రహణాలు సంభవిస్తాయి. చంద్రుడికి సూర్యుడికి మధ్య భూమి అడ్డుగా వచ్చి ఆ నీడ చంద్రుడిపై పడినపుడు చంద్రగ్రహణం ఏర్పడుతుంది. ఆసమయంలో చంద్రుడు కనిపించడు. ఇది పౌర్ణమిరోజున సంభవిస్తుంది. దీనితో వైశాఖ పౌర్ణమిరోజు పూర్ణచంద్రుడు గ్రహణ సమయంలో కనిపించడు. అంతేకాకుండాగ్రహణానిక ఇముందు ఎరుపురంగులో చంద్రుడు ప్రకాశిస్తాడు. సూర్యకాంతిపొందిన భూమి వాతావరణం చంద్రుడిపై ప్రతిబింబించడంతో ఎర్రగా మారుతుంది. అయితే అన్ని పౌర్ణమిల్లోను చంద్రగ్రహణం ఉండదు. పెనంబ్రల్ చంద్రగ్రహణ సమయంలో చంద్రుడు ఎరుపురంగులోకాకుండా మరింత చీకటిలోఉన్నట్లు కనిపిస్తాడు. ఎందుకంటే ఏర్పడబోయే చంద్రగ్రహణంలో భూమికోణం ఐదు డిగ్రీల ఎత్తులో ఉంటుంది. భూవాతావరణప్రభావం చంద్రుడిపై ఉండదు కాబట్టి గ్రహణం తేలికైనరంగులోకనిపిస్తుంది. పాక్షిక, సంపూర్ణగ్రహణాలకంటే గుర్తించాలంటే నిశితపరిశీలన అవసరం అవుతుంది. ఈ చంద్రగ్రహణం తరచు ఏర్పడే అంబ్రల్‌కాకుండా పెనంబ్రల్ చంద్రగ్రహణం అని ఖగోళ శాస్త్రవేత్తలు వెల్లడించారు.



# గౌతమ బుద్ధుని జ్ఞానమార్గం నేటి సమాజానికి ఎంతో అవసరం

ముఖ్యమంత్రి కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 5:** సమస్త జీవరాసుల పట్ల ప్రేమ,కరుణ,అహింసతో శాంతి,సహనంతో ప్రకృతితో మమేకమై జీవించాలనే మహాబోధి గౌతమ బుద్ధిని జ్ఞానమార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని,గౌతముని బోధనలను ఆచరించడం ద్వారా మానవ జీవితానికి పరిపూర్ణత సిద్ధిస్తుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. గౌతమ బుద్ధుని జయంతి,బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని ప్రజలందరికీ సిఎం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధిని బోధనలను, కార్యాచరణను సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. రెండువేల ఐదు వందల ఏండ్ల క్రితమే శాంతియుత సహజీవన సూత్రాలను కార్యాచరణను విశ్వమానవాళికి అందించిన బుద్ధుడు సంచరించిన నేల మీద జీవిస్తుండటం ప్రతి భారతీయుడు గర్వపడాల్సిన విషయమని సిఎం అన్నారు. వర్ణ,లింగ జాతి తదితర వివక్షతలకు,ద్వేషాలకు వ్యతిరేకంగా,మహోన్నతమైన దార్శనికతతో తాత్విక జ్ఞానంతో బుద్ధ భగవానుడు నాడు బోధించి ఆచరించిన సామాజిక,ఆర్థిక సాంస్కృతిక సూత్రాలు అజరామరమైనవని సిఎం అన్నారు.మానవ సమాజం కొనసాగినన్నాళ్లూ బుద్ధుని బోధనలకు ప్రాసంగికత ఉంటుందని సిఎం తెలిపారు. అదే సందర్భంలో తెలంగాణ గడ్డమీద బౌద్ధం పరిఢవిల్లడం మనందరికీ గర్వకారణమని సిఎం అన్నారు. తెలంగాణ సామాజిక జీవన సంస్కృతిలోని మూలాలు బౌద్ధంలో ఇమిడి ఉన్నాయని సిఎం అన్నారు. తెలంగాణలో బౌద్ధం గొప్పగా విస్తరించడానికి,కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతంలో వేల ఏండ్ల కింద వెలసిన బౌద్ధారామాలు నేటికి సజీవ సాక్ష్యాలుగా నిలిచాయని సిఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నాగార్జున సాగర్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసినో బుద్ధవనం' నేడు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వెలసిల్లిన నాటి బౌద్ధారామాలను పునరుజ్జీవింప చేస్తూ తెలంగాణ కేంద్రంగా బుద్ధుని బోధనలను ప్రపంచానికి అందించాలనే రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో అనుసరిస్తున్న కార్యాచరణ కొనసాగుతున్నదని సిఎం కెసిఆర్ తెలిపారు. సమస్త రంగాల్లో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా పాలన కొనసాగిస్తున్నామన్నారు. కులవర్ణ వర్గ మతాలకతీతంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ మహిళా పేదలు,మొత్తంగా సకల జనుల సంక్షేమ అభివృద్ధి దిశగా పథకాలను కార్యాచరణను అమలు చేస్తూ గౌతమ బుద్ధుని ఆశయాలకు కార్యరూపమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఘన నివాళులర్పిస్తున్నదని సిఎం కెసిఆర్ అన్నారు.

# అనుమానాస్పదస్థితిలో బాలుడి మృతదేహం లభ్యం

హత్యా?.. ప్రమాదమా? కేసు దర్యాప్తు ముమ్మరం

తల్లిపై పాత్రపై అనుమానం

**ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం చెరువు వద్ద అదృశ్యమైన బాలుడి మృతదేహం డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో లభ్యమైన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి, స్థానికుల కథనం ప్రకారం.. ఈనెల 3న ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన విద్యార్థి పల్లపు సంతోష్ (12) మంగళోనికుంట చెరువు వద్దకు వచ్చి నీటిలో గల ్లంతయ్యాడని సమాచారం రావడంతో ఘట్‌కేసర్ పోలీసులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. సంతోష్ తల్లి లక్ష్మి అలియాస్ ఎల్లమ్మ తోడికోడలు వరలక్ష్మిలతో బాలుడు బట్టలు ఉతకడానికి చెరువు వద్దకు వెళ్లారు. చెరువు వద్ద ఆడుకుంటూ నీటిలో మునిగిపోయి ఉండవచ్చని తల్లి అనుమానం వ్యక్తం చేయడంతో జిహెచ్‌ఎంసీ డిఆర్‌ఎఫ్ బృందం, పోలీసులు, రాచకొండ రెస్క్యూ సిబ్బంది, గజ ఈత గాళ్ల సహాయంతో బాలుడి కోసం మంగళోనికుంటలో గాలించారు. గత రెండు రోజులుగా వెతుకుతున్నా బాలుడి శవం నీటిలో తేలకపోవడంతో సిబ్బంది చెరువు పరిసరాలను పరిశీలించారు. చెరువు సమీపంలోని వాసవీ వెంచర్‌లోని వరదనీటి డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో పోలీసులు సంతోష్ శవాన్ని గుర్తించారు. ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి, ఎస్‌ఐ అశోక్‌లు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మొదట చెరువులో మునిగిపోయినట్లు సమాచారం రావడంతో గాలించినప్పటికి శవం లభ్యం కాకపోగా డ్రైనేజీ మ్యాన్‌హోల్ శవం ఉండటంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నారు. బుధవారం బాలుడి మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న పోలీసులు శుక్రవారం డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో శవం లభ్యం కావడంతో అనుమానాస ్పదమృతిగా కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుని తల్లి లక్ష్మి, తోడికోడలు వరలక్ష్మితలతో పాటు మరో ఇద్దరిపై అనుమానంతో పోలీసులు విచారించారు. సంతోష్‌కు మూర్ఛ రోగం కూడా ఉన్నట్లు తల్లి చెబుతుందని సీఐ తెలిపారు. సంతోష్ శరీరంపై ఏలాంటి గాయాలు లేకపోగా నీరు మింగి చనిపోయినట్లుగా పోస్టుమార్టమ్ ప్రాథమిక నివేదికలో వచ్చినట్లు తెలిపారు. మృతుని తండ్రి పల్లపు మహేశ్ గతంలో నగర శివారులో హత్యకు గురికాగా ఇప్పుడు కుమారుడు కూడా అనుమానాస్పదసి ్థతిలో మృతిచెందడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంతోష్ మృతిపై అతని తల్లి ఎల్లమ్మ పాత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఎనమిది నెలల క్రితమే ఎల్లమ్మ తల కుమారుడు సంతోష్‌తో పాటు కొండాపూర్‌కు వచ్చి ప్రభుత్వభూమి 257లోని పేదల కాలనీలో నివాసం ఉంటుందని, కొడుకు సంతోష్‌ను ఘట్‌కేసర్ జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో చేరి ్పించి చదువిస్తుందని స్థానికులు తెలిపారు. ఈమేరకు అనుమానాస్పదస్థితిలో బాలుడి మృతి కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి పేర్కొన్నారు.



కొండాపూర్‌లో వెంచర్ డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో లభ్యమైన సంతోష్ మృతదేహం

# రాష్ట్రంలో భారీగా తగ్గిన మద్యం ధరలు

**తక్షణమే అమలులోకి, రూ.1000 కోట్ల ఆదాయం కోత**

**మద్యం ప్రియులకు సర్కార్ గుడ్‌న్యూస్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 5:**మందుబాబులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్టంలో అన్ని రకాల మద్యం బ్రాండ్లపై భారీగా ధరలు తగ్గించినట్లు సర్కార్ వెల్లడించింది. తగ్గించన ధరలు తక్షణమే అమలులోకి తెస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విధించే ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడంతో అన్ని రకాల బ్రాందీ, విస్కీ, రమ్ ధరలు భారీగా తగ్గాయి. బీర్, రెడ్ టూ డ్రింక్ ధరలపై ఎలాంటి మార్పు లేదు. వివిధ రకాల బ్రాండ్లపై 5 శాతం నుంచి గరిష్టంగా 10శాతం వరకు ధరలు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఫుల్ బాటిల్‌పై రూ.40,హాఫ్ బాటిల్‌పై రూ.20,క్వార్టర్ బాటిల్‌పై రూ.10 చొప్పున ధరలు తగ్గాయి.కొన్ని రకాల బ్రాండ్స్ ఫుల్ బాటిల్స్‌పై రూ.60 వరకు తగ్గించినట్లు అబ్కారీ అధికారులు వెల్లడించారు. ఎమ్మార్పీ ధరల లేబుళ్లపైన తగ్గించిన ధరల లేబుళ్లను అంటించాలని అన్ని డిపోల అధికారులను ఆదేశించారు. తగ్గించిన బ్రాండ్ల ధలర వివరాలను ఆ ఉత్తర్వుల్లో అబ్కారీ శాఖ అధికారులు పేర్కొన్నారు. అధిక ధరల కారణంగా బయటి రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి లిక్కర్ అక్రమంగా వస్తున్నట్లు అధికారులు తేల్చారు. అక్రమ మద్యం రవాణాను నియంత్రించేందుకు ప్రభుత్వం ధరలు తగ్గించినట్లు అబ్కారీ అధికారులు వివరించారు. శుక్రవారం నుంచి తయారయ్యే మద్యం బాటిళ్లపై తగ్గిన ధరలు ప్రింట్ అవుతాయని అధికారులు తెలిపారు. ఈ మేరకు లిక్కర్ తయారీ కంపెనీలకు ఆదేశాలు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

### తగ్గింపు ఇదే తొలిసారి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వాలన్నీ మద్యం ధరలు పెంచడమే కానీ తగ్గించిన దాఖలాలు లేవని, తెలుగు రాష్ట్రాల చరిత్రలో మొదటిసారిగా మద్యం ధరలను తగ్గిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఎక్సైజ్ శాఖలోని ఒక సీనియర్ అధికారి పేర్కొన్నారు. గతంలో మద్యం ధరలను ఖరారు చేసే సమయంలో లిక్కర్ రేట్స్ రివ్యూ(మద్యం ధరల సమీక్ష) పేరుతో భారీగా ధరలు పెంచుకుంటూ పోయారే కానీ ఎన్నడూ తగ్గించలేదని ఆ అధికారులు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం మద్యంపై వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు అప్పటి ప్రభుత్వాలు ధరల సమీక్ష పేరుతో మందుబాబులు ఎక్కువగా ఇష్టపడే చిన్నచిన్న బ్రాండ్ల ధరలను స్థిరీకరించి మధ్య తరగతి, ధనవంతులు సేవించే బ్రాండ్లు, విదేశీ బ్రాండ్ల మద్యంపై 30శాతం నుంచి 215 శాతం(కొన్ని విదేశీ బ్రాండ్లపై) వరకు ధరలు పెంచిన సందర్భాలు ఉన్నాయి. కానీ ప్రస్తుతం ఏకవాక్యంగా అన్ని బ్రాండ్లకు ధరలు తగ్గించాలని నిర్ణయం తీసుకోవడం మొదటిసారి అని తెలుస్తోంది.

మద్యం ధరలు తగ్గించడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.1000 కోట్ల వరకు ఆదాయం తగ్గుతుందని అధికారులు వివరించారు. ప్రభుత్వ ఖజానాకు నిధులను సమకూర్చుకోవడానికి మద్యం అమ్మకాలపై ఆధారపడటం లేదని ప్రభుత్వ తాజా నిర్ణయం నిరూపించిందని అధికారులు పేర్కొంటున్నారు.

# బీహార్ ప్రభుత్వానికి రూ.4 వేలకోట్ల జరిమానా!

వ్యర్థాల నిర్వహణలో విఫలమైనందుకు ఎన్‌జిటి ఆగ్రహం

**న్యూఢిల్లీ, మే 5:** బీహార్ ప్రభుత్వానికి జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్‌జిటి) గట్టి షాకిచ్చింది. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణలో విఫలమైనందుకు రూ.4000 కోట్ల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని రెండు నెలల్లోపు జమ చేయాలని నితీశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వ్యర్థాల నిర్వహణలో బీహార్ ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నదని ఎన్‌జిటి అసహనం వ్యక్తం చేసింది. ఘన, ద్రవరూప వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టడంలో బీహార్ ప్రభుత్వం విఫలమైంది.

సుప్రీంకోర్టు, ట్రిబ్యునల్ తీర్పుల ప్రకారం ఇది చట్టాల ఉల్లంఘనే. అందువల్ల ప్రభుత్వానికి రూ.4 వేలకోట్ల పర్యావరణ పరిహారాన్ని విధిస్తున్నాం. ఈ మొత్తాన్ని రెండు నెలల్లోపు రింగ్ ఫెన్స్‌డ్ అకౌంట్‌కు(అత్యవసర పరిస్థితుల్లో నిధులను సంరక్షించేందుకు ఉపయోగించే ఖాతాలు) జమ చేయాలి. ఈ ఖాతా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధీనంలో ఉంటుంది. సిఎస్ ఆదేశాలమేరకు ఈ ఖాతాలోని నగదును వ్యర్థాల నిర్వహణకు మాత్రమే వినియోగించాల్లి అని ఎన్‌జిటి చైర్‌పర్సన్ జస్టిస్ ఎకె గోయల్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశం చింది. పరిహారం కింద ఇచ్చే డబ్బుతో ఘన వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగునీటి నిర్వహణ కేంద్రాలువంటివి ఏర్పాటు చేయాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. వ్యర్థాల నిర్వహణలో విఫలమైనందుకుగాను గతంలో పలు రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్‌జిటి ఇలా భారీ మొత్తాల్లో జరిమానాలు విధించింది. గతేడాది బెంగాల్ ప్రభుత్వాన్ని రూ.3500 కోట్ల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

# రాజస్థాన్‌కు చుక్కలు చూపించిన గుజరాత్ టైటాన్స్

తొమ్మిది వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఓటమి

బౌలింగ్, బ్యాటింగ్‌లో ప్రత్యర్థిని వణికించిన గుజరాత్ జట్టు

**జైపూర్, మే 5:** ఐపిఎల్ 2023సీజన్‌లో 48వ మ్యాచ్‌లో అత్యంత సులువుగా గుజరాత్ టైటాన్స్ గెలిచింది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఒకే ఒక్క వికెట్ నష్టంతో 119 పరుగులుచేసి లక్ష్యం ఛేదించింది. పైగా 37 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యంపూర్తిచేసి తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బౌలింగ్‌లో దుమ్మురేపిన గుజరాత్ తర్వాత బ్యాటింగ్‌లోకూడా అదేజోరుచూపించింది. గుజరాత్ దెబ్బతికి రాజస్థాన్ చిత్తుగా ఓడింది. సొంతగడ్డపై జరిగిన మ్యా చ్‌లో రాయల్స్ డిఫెండింగ్ ఛాంపియన్స్ గుజరాత్ టైటాన్స్ దెబ్బకి కుదేలయింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో చెలరేగిన గుజరాత్‌మరో విజయం సొంతంచేసుకోవడంవల్ల పాయింట్లపట్టికలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది.

119 పరుగుల సాధారణ టార్గెట్‌తో బరిలోకి దిగిన గుజరాత్ 13.5 ఓవర్లలోకేవలం ఒకే ఒక్క వికెట్‌నష్టంతో విజయం సాధించింది. గుజరాత్ బ్యాటర్లలో జట్టుకెప్టెన్ 15 బంతుల్లో 39 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. మూడుఫోర్లు మూడు సిక్సర్లు కూడా బాదాడు. వృద్ధిమాన్ సాహా 34 బంతుల్లో 49 పరుగులుచేసి నాటౌట్‌గా నిలతిచాడు. ఐదుఫోర్లు ఆయన ఖాతాలోకి వచ్చాయి.శుభమన్‌గిల్ 35 బంతుల్లో 36 పరుగులుచేసి ఆరుఫోర్లు కూడా కొట్టి రాణించాడు.రాజస్థాన్‌బౌలర్లలో చాహల్‌మాత్రమే ఒక వికెట్ తీసాడు. 119 పరుగుల సాధారణ టార్గెట్‌తో బరిలోకి దిగిన గుజరాత్ జట్టుకు ఓపెనర్లు అదిరిపోయే బోణీ ఇచ్చారు. గిల్, సాహా వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరుబోర్డును ముందుకు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో ఫస్ట్ వికెట్‌కు 50 పరుగులకుపైగాభాగస్వామ్యం తెచ్చారు. ఆ తర్వాతకూడా ఇద్దరూ బౌండరీలు బాదుతూ ఒత్తిడిలేకుండా స్కోరుబోర్డును నడిపించారు. ఈ జోడీని చాహల్ విడదీశాడు. 36 పరుగులుచేసిన గిల్ చాహల్ బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. దీనితో 71 పరుగులవద్ద తొలివికెట్ నష్టపోయింది. అయితే వన్‌డౌన్‌లో వచ్చిన హార్దిక్ రావడంతోమెరుపులు మెరిపించాడు. జంపావేసిన 11 ఓవర్‌లో తన విశ్వరూపంచూపించాడు. వరుసగా నాలుగు బంతుల్లో సిక్సర్లు, ఫోరు, సిక్సర్లు రెండు బాదాడు.ఓవరాల్‌గా ఆ ఓవర్‌లో 24 పరుగులు లాగాడు. తర్వాత కూడా తన జోరు కొనసాగించాడ9ఉ. హార్ధిక్ దూకుడుతో రాజస్థాన్ టార్గెట్‌కరిగిపోయింది.

అంతకుముందు రాజస్థాన్ బ్యాటర్లను ఆఫ్ఘన్ స్పిన్నర్లు రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్‌లు ఆటాడుకున్నారు. వారి స్పిన్ మాయాజాలానికి రాజస్థాన్ బ్యాటర్లు అల్లాడారు. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ 17.5 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌట్ అయింది. రాజస్థాన్ బ్యాటర్లలో సంజూశాంసన్ 20 బంతుల్లో 30 పరుగులు మూడు ఫోర్లుఒక సిక్స్‌తో రాణించాడు.మిగిలిన బ్యాటర్లు అనుకున్నంతగా రాణించలేదు.

గుజరాత్ బౌలర్లలో రషీద్‌ఖాన్ నాలుగు ఓవర్లలో కేవలం 14 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు. మరో ఆఫ్ఘన్ స్పిన్నర్ నూర్ అహ్మద్ రెండు వికెట్లతో సత్తా చాటి చూపించాడు. షమీ, లిటిల్, హార్దిక్ పాండ్యాలు ఒక్కొక్క వికెట్ చొప్పున పడగొట్టారు.





# బాబర్ ఆజమ్ అరుదైన వరల్డ్ రికార్డ్!

**కరాచి:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ప్రపంచ రికార్డు సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా ఐదువేల పరుగులు పూర్తిచేసిన బ్యాటర్‌గా రికార్డుసాధించాడు. బాబర్ 97 ఇన్నింగ్స్‌లో ఈఫీట్‌సాధించాడు. గతంలో వేగవంతమైన ఐదువేల పరుగులు రికార్డు దక్షిణాఫ్రికా దిగ్గజబ్యాటర్ హాషీమ్ ఆమ్లాపేరిట ఉంది. ఆమ్లాకు ఈ మైలురాయిని దాటేందుకు 101 ఇన్నింగ్స్ అవసరం అయ్యాయి. న్యూజిలాండ్‌తో శుక్రవారం జరిగిన నాలుగో వన్డేలో 19 పరుగుల వద్ద బాబర్ ఐదువేల పరుగుల మైలురాయిని దాటేసాడు. గత ఏడాది బాబర్ హాషీమ్ ఆమ్లా పేరిట ఉన్న వేగవంతమైన నాలుగువేలపరుగుల రికార్డును స్వల్పతేడాతో వదిలేసాడు. ఆమ్లా 81 ఇన్నింగ్స్‌లో ఈఫీట్ సాధిస్తే బాబర్ 82 ఇన్నింగ్స్‌లో ఆఫీట్‌సాధించాడు. రెండేళ్లుగా ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న బాబర్ ఐదువేల పరుగులు పూర్తిచేసిన 14వ పాకిస్థానీ క్రికెటర్‌గా రికార్డుల్లోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న నాలుగో వన్డేలో తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్ 28 ఓవర్లుముగిసేసరికి మూడు వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. భీకర ఫామ్‌లో ఉన్న ఫకర్‌జమాన్ 14 సత్వరమే ఔట్ కాగా షాన్‌మసూద్ 44, మహ్మద్ రిజ్వాన్ 24 పరుగులుచేసి పర్వాలేదనిపించారు. బాబర్ ఆమ్ 55, అఘాసల్మాన్ ఏడుపరుగులతో క్రీజులో ఉన్నారు. కాగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను పాక్ ఇదివరకే 3:0 సిరీస్‌తో కైవసంచేసుకుంది. ఈ మ్యాచ్‌కాకుండా సిరీస్‌లో మరో మ్యాచ్ మిగిలి ఉంది. అంతకుముందు ఈపర్యటనలో ఐదు జట్లమధ్యజరిగినైదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌డ్రాగాముగిసింది.



# ఆసీస్ ప్లేయర్లు ఐపిఎల్‌ను వదిలేలా లేరు!

## ఐపిఎల్ ప్లేయర్లపై మైకేల్ క్లార్క్ అసహనం

**సిడ్నీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్, యాషెస్ సిరీస్‌కోసం ఆస్ట్రేలియా ఆటగాళ్లు సిద్ధం అవుతుంటే, మరోపక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ సీజన్‌లో ఆసీస్ ఆటగాళ్లు ఆడుతుండటంపై ఆసీస్ మాజీ ప్లేయర్ మైకేల్ క్లార్క్ మండిపడ్డాడు. ఆసీస్ ప్లేయర్లు జోష్ హేజిల్‌వుడ్‌పై తీవ్రస్థాయిలో క్లార్క్ మండిపడ్డాడు. హేజిల్‌వుడ్ ఐపిఎల్ 16వ సీజన్‌లో ఎందుకు ఆడుతున్నాడో అర్థం కావడంలేదని ఓ పక్క ఆసీస్ ప్లేయర్లంతా యాషెస్ టెస్టుసిరీస్, డబ్ల్యుటిసి ఫైనల్‌కు సిద్ధం అవుతుంటే జోష్ హేజిల్‌వుడ్‌మాత్రం భారత్‌లోనే ఉన్నాడని విమర్శించారు. నెట్స్‌లో అందరికంటే ఎక్కువగా బౌలింగ్‌చేస్తూ కనిపించాడని, ఆతనికి ఏవిధంగా ఉపయోగమని వీరు ఐపిఎల్ ఆడకుండా ఉండలేక పోతున్నారని, భారత్‌కు మేం ఆడలేం అని చెప్పే ధైర్యంలేకనే ఐపిఎల్ ఆడుతున్నారని క్లార్క్ వెల్లడించాడు. ఆసీస్ ప్లేయర్ గ్రీస్‌తో మాట్లాడానని, కానీ ఆతడు మాత్రం ఐపిఎల్ ఆడతానని చెప్పాడు. ఆసీస్ క్రికెట్‌బోర్డు ఐపిఎల్‌కంటే డబ్బులు ఎక్కువ ఇస్తే తప్ప ఐపిఎల్‌ను వదిలేలా లేరని క్లార్క్ అసహనం వ్యక్తంచేసాడు. ఆసీస్ టెస్టు జట్టులోని హేజిల్‌వుడ్ ఆర్సీబీకి ఆడుతున్నాడు. గ్రీన్ ముంబయి ఇండియన్స్, డేవిడ్ వార్నర్ డిల్లీకేపిటల్‌న కెప్టెన్‌గాను ఉన్నారు. వీరు ఆసీస్ టెస్టుజట్టులో కీలక ఆటగాళ్లు. ఇటీవలే గాయంనుంచి కోలుకున్న హేజిల్‌వుడ్ ఆర్సీబీ తరపున లక్నోతో బరిలోకి దిగాడు. మూడు ఓవర్లు వేసి 15 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీసాడు.



# అంతర్జాతీయ క్రికెట్‌కు హెలెన్ స్కీవర్ గుడ్‌బై

**లండన్:** ఇంగ్లండ్ స్టార్ మహిళాక్రికెటర్ కేథరీన్ హెలెన్ స్కీవర్ బ్రంట్ 19 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలుపలికింది. అంతర్జాతీయ క్రికెట్ లోని అన్నిఫార్మాట్లనుంచి వైదొలుగుతున్నట్లు ఆమె ప్రకటించింది. ఇంగ్లండ్ జాతీయ జట్టు తరపున బ్రంట్ చివరిసారిగా ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికాలో జరిగిన టి20 వరల్డ్‌కప్‌లో పాల్గొన్నది. 2004లో అంతర్జాతీయ క్రికెట్‌కు వచ్చిన 37 ఏళ్లబ్రంట్ ఇంగ్లండ్ గెలిచిన రెండు ప్రపంచకప్‌ల్లో ఒక టి20 ప్రపంచకప్‌లోభాగంగా ఉంది.రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్, లోయర్ ఆర్డర్‌లో ఉపయోగకరమైన బ్యాటర్ అయిన బ్రంట్ 14 టెస్టుల్లో 51 వికెట్లు 184 పరుగులుతీసారు. 141 వన్డేల్లో 170 వికెట్లు 1090 పరుగులుచేసాడు. 112 టి20ల్లో 114 వికెట్లు 590 పరుగులుచేసింది.

బ్రంట్ టెస్ట్‌ల్లోమూడుసార్లు, వన్డేల్లో ఐదు సార్లు ఐదు వికెట్లను తీసిన రికార్డునమోదుచేసింది. ఈమె ఖాతాలో రెండు వన్డే హాఫ్‌సెంచరీలు, ఒక టెస్ట్ అర్ధశతకం కూడా ఉన్నాయి. కెరీర్ చివరివరకూ ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన బ్రంట్ ఇంగ్లండ్ మహిళా క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా నాలుగుసార్లు ఎంపికయింది. బ్రంట్ 2009 టీ20 ప్రపంచకప్‌ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఉత్తమప్రదర్శన చేసింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ గెలిచింది. బ్రంట్ 2022మేలో సహచర మహిళాక్రికెటర్ నాట్ స్కీవర్‌ను వివాహం చేసుకుంది.




# ఎంఎస్‌ధోనీ బయోపిక్ మళ్లీ విడుదల

ముంబయి: దివంగత బాలివుడ్‌నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ అభిమానులకు గుడ్‌న్యూస్‌వచ్చింది. ఆయన నటించిన ఎంఎస్‌ధోనీ ది అన్‌టోల్డ్ స్టోరీ ఇపుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో మళ్లీ విడుదల ట్రెండ్ నడుస్తోంది. ఇప్పటికే అలా ఎన్నో సినిమాలు బాక్సాఫీస్‌వద్ద దుమ్ము రేపాయి. టీమిండియా క్రికెటర్ మహేంద్రసింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా 2016లో విడుదలయి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలతిచింది. ఈ చిత్రంలో సుశాంత్‌సింగ్‌దోనీ పాత్రలో నటించగా దిశా పటాని, కియారాఅద్వానీలు హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు ముందు, ఆ తర్వాతకూడా పలుక్రీడాకారుల బయోపిక్‌తో సినిమాలు వచ్చినా ఎంఎస్‌ధోనీ చిత్రానికున్నంత ఎఫెక్ట్ రాలేదు. వసూళ్లు సాధించలేదు. ఇపుడుఐపిఎల్ సీజన్‌కూడా నడుస్తుండటంతో అటు క్రికెట్, ఇటు సినీ అభిమానులకోసం ఈసినిమాను ఈనెల 12వ తేదీ మరోసారి ప్రేక్షకులకోసం విడుదల చేస్తున్నారు. మహీ ఫిర్ ఆరహాహై అన్న ట్యాగ్‌లైన్‌తో ఇపుడు ప్రచారం కూడాప్రారంభించారు.

# సూర్యభాయ్‌కి డబ్ల్యుటిసికి ఛాన్స్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో మంచి ఫామ్ అందుకున్న స్టార్‌ప్లేయర్ సూర్యకుమార్‌యాదవ్‌ను ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ టీమ్‌కు పంపించేయోచనలో బిసిసిఐ ఉంది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డేసిరీస్‌లో వరుసగామూడు మ్యాచ్‌ల్లో గోల్డెన్ డకౌట్‌గా పెవిలియన్‌చేరిన ఆతడు ఐపిఎల్ 2023ను కూడా విఫల హీరోగానే ప్రారంభించాడు. ఇపుడు మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. చివరిగా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడు అర్ధశతకాలుసాధించాడు. ఈ క్రమంలోనే ఆతడిని డబ్ల్యుటిసి ఫైనల్ ఆడేందుకు పంపించాలని బిసిసిఐ భావిస్తోంది. అద్భుత ఫామ్ చూపించిన సూర్య భాయ్ రంజీట్రోఫీలో కూడా పర్వాలేదనిపించాడు.

దీనితో ఆతనికి టెస్టుల్లోకూడా ఛాన్స్ ఇవ్వాలని బిసిసిఐ భావించింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలిటెస్టులో అయ్యర్‌కు గాయం కావడంతో సూర్యకు ఛాన్స్‌వచ్చింది. గతంలోని వైఫల్యాలు పట్టించుకోకుండా సూర్యకుమార్‌కు డబ్ల్యుటిసి ఫైనల్ ఆడించేందుకు పంపించాలనే భావనలో బిసిసిఐ ఉంది.



# డగౌట్‌లో కోచ్‌లు గ్రౌండ్‌లోకి దేనికి?

## గంభీర్, కోహ్లీ వివాదంపై మైఖేల్ వాన్

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ఓపెనర్ లక్నో సూపర్‌జెయింట్స్ మెంటార్ గౌతమ్ గంభీర్‌పై ఇంగ్లండ్‌మాజీ క్రికెటర్‌మైఖేల్ వాన్‌అగ్రహం వ్యక్తంచేసాడు. కోచ్‌లు డగౌట్‌లోనే ఉండాలని మైదానంలోకి రావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించాడు. కోహ్లీతో గొడవపై స్పందించిన మైఖేల్ వాన్ గంభీర్ తీరును తప్పుపట్టాడు. ఆట గాళ్ల మధ్యవివాదంతలెత్తితే కోచ్‌లో మధ్యలో దూరిపోవాల్సిన అవసరం లేదంటూ గంభీర్ తీరును తప్పుపట్టాడు. కోచ్‌లు సంయమనం పాటించాలని సూచించాడు. మైదానంలో ఆట గాళ్లు గొడవలు పడటం సహజమని ఆటలో భావోద్వేగాలు కూడా మిళితమై ఉంటాయని, అలా అని ప్రతిరోజూ ఇలాంటి వివాదాలు జరగ వని అన్నాడు. ఏదేమైనా ఇలాంటివి జరిగినపుడు కోచ్‌లు సంయమనం పాటించాలని, క్రికెటర్లు కాకుండా ఇతర సహాయ సిబ్బంది ఆటలో ఎందుకు జోక్యంచేసుకుంటారో నాకు అర్థం కావడంలేదని అన్నాడు.

మైదా నంలోజరిగింది మైదానం వరకే పరిమితం చేయాలని, గొడవ పెద్దది చేయకూడదన్నాడు. ఇద్దరు ఆటగాళ్లమధ్య వాగ్వాదం జరిగితే వాళ్లే కాసేపటికి సర్దుకుంటారని, డగౌట్‌లో కూర్చోవాల్సిన కోచ్‌లు వెళ్లిమధ్యలో దూరిపోకూడదని సూచించాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో నుంచి గమనిస్తూ పరిస్థితిని గమనించి అందుకు తగ్గచర్యలు తీసుకోవాలని అన్నారు.

# తగ్గిన డీమ్యాట్ ఖాతాలు!

**ముంబై, మే 5:** డీమ్యాట్ ఖాతా ఓపెనింగ్‌లు డిసెంబర్ 2020 తర్వాత ఈ ఏప్రిల్‌లో కనిష్ఠస్థాయికి చేరాయి. ఏప్రిల్‌లో కేవలం 1.60 మిలియన్ ఖాతాలు మాత్రమే ఓపెన్ అయ్యాయి. 18నెలలుగా అస్థిరమైన మార్కెట్లు, ఆకర్షణీయమైన ధరలతో కూడిన భారీ ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు లేకపోవడం, ముఖ్యంగా స్మాల్, మిడ్ క్యాప్ సెగ్మెంట్లలో తగ్గుదల వంటి కారణాల వల్ల డీమ్యాట్ ఖాతా ఓపెనింగ్‌లు తగ్గుముఖం పట్టాయని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం దేశంలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య 116.04 మిలియన్లను దాటింది. ఇది ఒక నెల క్రితం కంటే కేవలం 1.6 శాతం ఎక్కువ. ఒక సంవత్సరం క్రితం కంటే 26శాతం పెరిగింది. సెప్టెంబరు 2021 నుంచి మార్చి 2023 మధ్య సెన్సెక్స్ 0.23 శాతం, నిఫ్టీ 1.5శాతం పడిపోయాయి. అయితే ఈ కాలంలో బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఒక్కొక్కటి 4శాతానికి పైగా పడిపోయాయి. మార్కెట్‌లో ఇటీవలి అధిక అస్థిరత ఫలితంగా కొత్త తరం క్రియాశీల వ్యాపారులకు నష్టాలు వచ్చాయి. దీంతో చాలా మంది మార్కెట్ నుంచి నిష్క్రమించారు. మ్యూచువల్ ఫండ్స్‌లో సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల (సిప్‌లు) స్థిరమైన వృద్ధి నెలకు రూ.14వేల కోట్లను అధిగమించడం, మార్కెట్‌కు సానుకూల పరిణామంగా చెబుతున్నారు. డీమ్యాట్ ఖాతాలపై ఆసక్తి కోల్పోవడానికి ఐటి రంగంలో కొనసాగుతున్న సంక్షోభం కూడా కారణమని కొందరు విశ్లేషకులు పేర్కొన్నారు. కొత్త ఖాతా తెరవడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఐటి, తీవ్రమైన అనిశ్చితిలో ఉందని చెబుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోం సౌకర్యాల లభ్యత తగ్గడం, ఎక్స్చేంజ్ మార్జిన్‌లను కఠినతరం చేయడం కూడా మార్కెట్ కార్యకలాపాల క్షీణతకు కారకాలు కావచ్చని మెహతా ఈక్విటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ రీసెర్చ్, ప్రశాంత్ తాప్సే అన్నారు. 2021 అక్టోబర్‌లో అత్యధికంగా 3.5 మిలియన్ల డీమ్యాట్ అకౌంట్లు ఓపెన్ చేశారు. ఆ తర్వాతి మూడు నెలలు కూడా డీమ్యాట్ ఖాతాలు భారీగా ఓపెన్ అయ్యాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ సూచీల సెంటిమెంటును దెబ్బతీశాయి. అమెరికా ప్యాక్‌వెస్ట్ బ్యాంక్‌కార్ప్ కూడా పతనం అంచుకు చేరుకుందన్న వార్తలు ఇన్వెస్టర్లపై ప్రభావం చూపాయి. మరోవైపు ఐరోపా కేంద్ర బ్యాంకు వడ్డీరేట్లను పెంచింది. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయంగా ఆర్థిక, బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలు జోరందుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 694.96 పాయింట్లు క్షీణించి 61,054.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 186.80 పాయింట్లు క్షీణించి 18,069 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, నెస్లే ఇండియా, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గుజరాత్‌లోని ప్లాంట్ నుంచి వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభమైనట్లు గ్రీన్‌ప్లై ఇండస్ట్రీస్ ప్రకటించింది. కంపెనీ షేరు శుక్రవారం 9.32 శాతం పెరిగి రూ.156 వద్ద నిలిచింది.




# ఆపిల్‌కు భారత్ మంచి మార్కెట్

**వాషింగ్టన్, మే 5:** భారత మార్కెట్‌పై ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పటితో పోలిస్తే, భారత్‌లో మధ్య తరగతి కుటుంబాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. వీరిలో కొంత మందైనా ఐఫోన్ కొనే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో భారత విపణి కీలక దశకు చేరుకుందని తెలిపారు. పరోక్షంగా ఐఫోన్ సహా ఆపిల్ ఉత్పత్తులకు ఆదరణ పెరిగే అవకాశం ఉందని ఉద్ఘాటించారు. మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ పనితీరుపై కాన్ఫరెన్స్ కాల్‌లో షేర్‌హోల్డర్లతో కుక్ మాట్లాడారు. ఆపిల్‌కు భారత్ "అద్భుతమైన మార్కెట్ " అని, కంపెనీ ప్రధానంగా ఇక్కడి విపణిపై దృష్టిసారించిందని అన్నారు. మార్చితో ముగిసిన మూడు నెలల వ్యవధిలో భారత్‌లో ఆపిల్ రికార్డుస్థాయి వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. వార్షికంగా చూస్తే రెండంకెల వృద్ధితో బలమైన ఫలితాలు నమోదయ్యాయని వెల్లడించారు. ఆపిల్ బ్రాండ్‌పై ఇక్కడి ప్రజలకు ఉన్న ఆసక్తిని తాను ఇటీవలి పర్య టనలో స్పష్టంగా గమనించినట్లు తెలిపారు. భారత విపణిపై ఎంతో ఆశావహంగా ఉన్న కుక్, సమావేశంలో దాదాపు 20సార్లు భారత్ గురించి నొక్కి చెప్పినట్లు తెలిసింది. కేవలం విక్రయాలపరంగానే కాకుండా ఆయిల్ తయారీ విషయంలోనూ భారత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. చైనా నుంచి ఇతర దేశాలకు విస్తరించే క్రమంలో ఇండియాపై ప్రధానంగా దృష్టిసారించింది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి ఆపిల్ దాదాపు 5.5 బిలియన్ డాలర్లు విలువ చేసే ఉత్పత్తులను ఎగుమతి చేసింది.



# వాణిజ్యం

# యుఎస్ అధ్యక్షుడితో సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల భేటీ

**వాషింగ్టన్, మే 5:** అల్ఫాబెట్, గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల సహా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంపెనీల సిఇఒలతో అమెరికా అధ్యక్షుడు గురువారం భేటీ అయ్యాడు. ఏఐ ఉత్పత్తులను వినియోగానికి తీసుకొచ్చే ముందు అవి సురక్షితమేనని నిర్ధారించుకోవాలని వారికి బైడెన్ సూచించారు. జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ యేడాది ప్రచారానికి నోచుకుంటున్న విషయం విదితమే. చాట్‌జిపిటి ఎన్నో సంచనాలకు కేంద్ర బిందువుగా మారింది. దీనికి వచ్చిన ఆదరణతో సెర్చింజిన్ దిగ్గజం గూగుల్ బార్డ్ పేరుతో అప్లికేషన్‌ను తెచ్చింది. ఇది కూడా చాట్‌జిపిటి మాదిరే పనిచేస్తుంది. ఈ తరహా టూల్స్‌ను లక్షలాది మంది పరీక్షిస్తున్నారు. స్క్రీన్‌ప్లే, రెజ్యూమ్, ఇలా కావాల్సిన ప్రతి అంశంపై స్పష్టమైన సమాచారం ఇవ్వడం చాట్‌జిపిటి ప్రత్యేకత. దీంతో టెక్నాలజీతో గోప్యతకు భంగం కలుగుతుందన్న ఆందోళన మొదలైంది. చాట్‌జిపిటిని అమెరికా అధ్యక్షుడు కూడా పరీక్షించి చూశారు. ఆర్టిఇఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యక్తులు, సమాజం, జాతీయ భద్రతకు ముప్పుగా మారకుండా రిస్క్‌లను అధిగమించాలని బైడెన్ సూచించినట్లు అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసింది. కంపెనీలు తమ ఏఐ సిస్టమ్స్ విషయంలో విధానకర్తలతో పారదర్శకంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సమావేశం ఎత్తి చూపించింది. "అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ టెక్నాలజీకంపెనీల అధిపతులతో మాటాడుతూ, టెక్నాలజీ జీవితాలను మెరుగుపరుస్తుంది. కానీ భద్రత, గోప్యత, పౌర హక్కుల విషయంలో ఆందోళనలకు కారణమవుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉత్పత్తులు భద్రమేనటూ చట్ట పరమైన బాధ్యత తీసుకోవాలి. అవసరమైతే ఈ విషయంలో నూతన చట్టాలను తీసుకురావడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని ప్రకటించారు.



# భారత్‌లో డిజిటలైజేషన్ జెట్ స్పీడ్..

**న్యూఢిల్లీ, మే 5:** పెద్దనోట్ల రద్దు, కరోనా వంటి సంక్షోభాల వల్ల పలు దేశాల పరిస్థితి హీన స్థితికి దిగజారిపోయింది. కానీ వీటి కారణంగా భారత్‌లో మాత్రం డిజిటల్ చెల్లింపుల్లో భారీ మార్పులు జరిగాయని చెప్పుకోవచ్చు. రిలయన్స్ జియో మార్కెట్లోకి అడుగుపెట్టడంతో మొదలైన డిజిటల్ విప్లవం, రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతూ విస్తరిస్తోంది. వ్యాపారలావాదేవీల్లో డిజిటల్ విధానంలో చెల్లింపుల వాటా 2026 నాటికి 1.5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని ఓ నివేదిక వెల్లడించింది. రానున్న మూడేళ్లలో 50శాతం నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుదని అంచనా వేస్తున్నట్లు బైన్ అండ్ కంపెనీ పేర్కొంది. అప్పటికి భారతదేశ గృహ వినియోగం మూడు లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది. ఎగువ-మధ్యతరగతి, అధిక ఆదాయ విభాగాల ప్రజలు డిజిటల్ చెల్లింపులు ఎక్కువగా చేస్తున్నట్లు బైన్ అండ్ కంపెనీ నివేదించింది. వ్యక్తి-వ్యాపారి విభాగంలోని యుపిఐ చెల్లింపులు కూడా దాదాపు ఒక లక్షకోట్ల డాలర్లు దాటినట్లు పేర్కొంది. ప్రస్తుతం సాంకేతికత, ఆర్థిక రంగం ఊపందుకోవడంతో భారత దేశం నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా మారనుంది. దాదాపు 350-400 మిలియన్ల డిజిటల్ వినియోగదారులతో వచ్చే మూడేళ్లలో సుమారు 50శాతం నగదు రహిత విధాన్ని ఇండియా అవలంభించనున్నట్లు తెలిసింది.

# 250 మందికి మీషో ఉద్వాసన

**న్యూఢిల్లీ, మే 5:** సాఫ్ట్ బ్యాంకు మద్దతు ఉన్న ఇ-కామర్స్ యూనికార్న్ మీషో మరోసారి ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. కంపెనీ మొత్తం సిబ్బందిలో 15శాతానికి సమానమైన 251 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ఉద్యోగులకుఅంతర్గత ఇ-మెయిల్ ద్వారా సమాచారం అందచేసింది. యేడాది వ్యవధిలో ఉద్యోగులను తొలగించడం ఇది రెండోసారి. గతంలోనూ 250 మందిని తీసివేసింది. స్థూల ఆర్థిక పరిస్థితులు సవాల్‌గా మారిన నేపథ్యంలోనే ఉద్యోగుల తొలగింపు తప్పనిసరైనట్లు మీషో సిఇఒ విదిత్ ఆత్రే లేఖలో పేర్కొన్నారు. ఉద్వాసనకు గురైన ఉద్యోగులు వారి మేనేజర్లతో వ్యక్తిగతంగా మాట్లాడే వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల నియామకాల్లో జాగ్రత్తగా వ్యవహరించాల్సిందని అన్నారు. అలాగే సిబ్బందిని సమర్థంగా వినియోగించుకోవడంలోనూ కొన్ని తప్పులు జరిగాయని వ్యాఖ్యానించారు. వీటిని నివారించడంలో ఇంకా మెరుగ్గా పని చేయాల్సిందని పేర్కొన్నారు. ఉద్యోగం కోల్పోయిన వారికి కంపెనీ తరపున సహకారం అందిస్తామని ఆత్రే తెలిపారు. ఏకకాలంలో 2.5 నుంచి 9 నెలల వేతనాన్ని పరిహారంగా అందచేస్తామని వెల్లడించారు. ఉద్యోగుల పదవి, పని చేసిన కాలం, వేతనం ఆధారంగా పరిహార ప్యాకేజీ ఉంటుందని పేర్కొన్నారు. బీమా ప్రయోజనాలను కొనసాగిస్తామని తెలిపారు.

# నష్టాల్లో హెచ్‌డిఎఫ్‌సి షేర్లు

**ముంబై, మే 5:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ షేర్లు శుక్రవారం 6శాతం క్షీణించాయి. విలీన హెచ్‌డిఎఫ్‌సి ఎంటిటి అవుట్‌ఫ్లోలలో 150-200 మిలియన్ డాలర్లను చూడవచ్చని ఇండెక్స్ అగ్రిగేటర్ ఎంఎస్‌సిఐ క్లయింట్‌లకు అప్‌డేట్‌లో తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు బిఎస్‌ఇలో 5.56 శాతం క్షీణించి రూ.1,631 కనిష్టస్థాయికి చేరుకున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి షేర్లు 4.97శాతం పడిపోయి రూ.2,720కి చేరాయి. రెండు కంపెనీల మార్కెట్ విలువ ట్రేడింగ్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే రూ.63,870కోట్లు పడిపోయింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 74శాతం విదేశీ యాజమాన్య పరిమితికి లోబడి ఉంటుంది. ప్రస్తుత విదేశీ పెట్టుబడులు పరిమితి కంటే 15శాతం తక్కువగా ఉంది. అందుబాటులో ఉన్న తాజా షేర్‌హోల్డింగ్ బహిర్గతం ఆధారంగా, కొనుగోలుతర్వాత సంస్థ విదేశీపెట్టుబడులు పరిమితికంటే 15శాతం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.